# జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

సంపుటి : 01 సంచిక : 134 ఎడిటర్ : మార్పు సాయికుమార్ పేజిలు : 8, వెల రూ. 5, బుధవారం - 28 - ఆగస్టు - 2024

Publisher from Srikakulam: circulated at vijayanagaram Visakhapatnam East Godavari West Godavari Krishna gunturu Prakasam Kurnool Nellore Chittoor Kadapa ananthapuram Hyderabad



విలేకరులు కావలెను

జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న జనం రిపోర్టర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను.

అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు

సంప్రదించండి: 9398 15 6948


## శ్రీశైలం రిజర్వాయర్‌కు కొనసాగుతున్న వరద



అమరావతి : నంద్యాల జిల్లా శ్రీశైలం రిజర్వాయర్ కు వరద ఉద్ధృతి కొనసాగుతుంది . కృష్ణా నదికి ఎగువ భాగంలో అధిక వర్షాలు కురుస్తుండడంతో సుంకేశుల, జూరాల ప్రాజెక్టుల నుంచి అధికారులు నీటిని గువకు విడుదల చేస్తున్నారు. దీంతో శ్రీశైలంకు భారీగా వరద ప్రవాహం వస్తుం. లక్షా 05, 721 క్యూసెక్కుల నీరు రిజర్వాయర్‌కు వస్తుండగా 1,03,026 క్యూసెక్కుల నీటిని నాగార్జునసాగర్‌కు విడుదల చేస్తున్నారు. రిజర్వాయర్‌లో పూర్తిస్థాయి నీటిమట్టం 269.748 మీటర్లకు గాను ప్రస్తుతం 269.26 మీటర్లకు నీరు నిల్వ ఉంది. నిలువ సామర్థ్యం 215.81 టీఎంసీలకు గాను 210.03 టీఎంసీల వరకు నీరు ఉందని అధికారులు వివరించారు

## అందుబాటులోకి.. రైతు భరోసా యాప్

ఆది, సోమవారాల్లో ట్రయల్? పూర్తి

రైతు వివరాల ఎంట్రీ సమయంలో మూడు రకాల ఇబ్బందులు

మాఫీ కాని రైతుల నుంచి 'ఫ్యామిలీ అఫిడవిట్?' తీసుకోనున్న ఆఫీసర్లు




నేడు యాప్?పై ప్రిన్సిపల్? సెక్రటరీ, అగ్రికల్చర్? డైరెక్టర్? వీడియో కాన్ఫరెన్స్? మిగతా..2లో

## రుషికొండ భవనాలపై సీఎం చంద్రబాబు దృష్టి : మంత్రి నారాయణ



- రుషికొండ భవనాలపై సీఎం చంద్రబాబు దృష్టి
- గతంలో ప్రభుత్వ స్థలాలు ఆక్రమించి నిర్మాణాలు
- సెప్టెంబర్ 13న మరో 75 క్యాంటీన్లు ప్రారంభిస్తాం.

# వైద్యాధికారుల పనితీరుపై సీఎం రేవంత్ రెడ్డి సీరియస్

- సీజనల్ వ్యాధుల విషయంలో అధికారుల పనితీరుపై ఆయన సీరియస్ అయ్యారు.
- హైదరాబాద్‌తో పాటు అన్ని పట్టణాలు, గ్రామాల్లో దోమల నిర్మూలనకు చర్యలు తీసుకోవాలని సీఎం
- హెల్త్ విషయంలో అజాగ్రత్తగా ఉంటే సస్పెండ్ చేస్తామని సీఎం
- వైరల్ జ్వరాలతో వివిధ ఆసుపత్రుల్లో కేసులు పెరుగుదలపై ఆందోళన వ్యక్తం చేశారు.
- కేసీఆర్ కుటుంబంపై జ్యుడీషియల్‌గా చర్యలు తీసుకోవాలి.




హైదరాబాద్: రాష్ట్రంలో డెంగ్యూ, ఇతర జ్వరాలకు సంబంధించిన మరణాల లెక్కలను దాస్తున్నారంటూ విపక్ష బీఆర్ఎస్ తీవ్ర విమర్శలు గుప్పిస్తున్న నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. సీజనల్ వ్యాధుల విషయంలో అధికారుల పనితీరుపై ఆయన సీరియస్ అయ్యారు.

## అన్న క్యాంటీన్లపై .. వైఎస్ జగన్‌పై నారా లోకేశ్ సీరియస్



అన్నం పెట్టి ఆకలి తీర్చే అన్న క్యాంటీన్లపై సైకో జగన్ విషం చిమ్ముతున్నారని మండిపడ్డారు.

జగన్ రెడ్డి నవ్వు, నీ సైకోలు ఎంత విష ప్రచారం చేసినా అన్న క్యాంటీన్లు ఆగవని స్పష్టం

అన్న క్యాంటీన్ల ప్లేట్ల క్లీనింగ్‌పై సోషల్‌మీడియాలో వీడియో వైరల్ కావడంతో ఏపీ మంత్రి నారా లోకేశ్ స్పందించారు. తణుకు అన్న క్యాంటీన్ల ప్లేట్ల అంశంపై వైసీపీ విష ప్రచారం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్నం పెట్టి ఆకలి తీర్చే అన్న క్యాంటీన్లపై సైకో జగన్ విషం చిమ్ముతున్నారని మండిపడ్డారు. రుచి, శుచి, శుభ్రతకు అన్న క్యాంటీన్లలో అత్యంత ప్రాధాన్యమిస్తున్నారని మంత్రి నారా లోకేశ్ తెలిపారు.

## తిరుపతి స్విమ్స్‌లో దారుణం..



- వైద్యురాలి జుట్టు పట్టుకుని దాడి చేసిన రోగి..
- బెడ్ ఇనుప ఫ్రేమ్‌కేసి ఆమె తలను బాదిన వైనం
- అతడి బారి నుంచి రక్షించిన సహచర వైద్యులు..దాడికి నిరసనగా వైద్యుల ఆందోళన

## పుతిన్‌కు తేల్చి చెప్పిన మోదీ




- రాజధాని కీవ్‌లో ఆ దేశాధ్యక్షుడు వొలొదిమిర్ జెలెన్‌స్కీతో భేటీ
- ఉక్రెయిన్ పర్యటన అనంతరం మోదీ..
- రష్యాతో యుద్ధాన్ని కొనసాగిస్తోన్న నేపథ్యంలో శాంతి చర్చలు
- 1991లో సోవియట్ యూనియన్ నుంచి విడిపోయి ప్రత్యేక దేశంగా ఆవిర్భవించింది ఉక్రెయిన్.

# తెలంగాణ సర్కార్ మరో కీలక నిర్ణయం..




ప్రభుత్వం ఏర్పాటైన కొత్తలో ప్రజాపాలన దరఖాస్తులు స్వీకరించిన సర్కార్..

రాష్ట్రంలో ప్రతి పౌరుడికి హెల్త్ కార్డు మంజూరు చేయాలని భావిస్తోంది.

భేటీలో అధికారులకు సీఎం కీలక సూచనలు, సలహాలు ఇచ్చారు.

వచ్చే 50 ఏళ్లను దృష్టిలో ఉంచుకుని ఆస్పత్రిని నిర్మించాలని అధికారులకు సీఎంమ

## ఏపీలో ప్రజారోగ్య రంగంపై వైఎస్ జగన్ కీలక వ్యాఖ్యలు

- ఆరోగ్యాన్ని కాపాడుకోవడం కోసం తిరిగి ఆస్తులు అమ్ముకునే పరిస్థితిని తీసుకు వస్తున్నారని తీవ్ర విమర్శలు
- మరోవంక బిల్లులు చెల్లించకుండా ఆరోగ్య శ్రీని నీరుగారుస్తున్నారని..
- వైసీపీ ప్రభుత్వం హయాంలో ప్రజారోగ్య రంగాన్ని పటిష్టం
- 750 ఎంబీబీఎస్ సీట్లు అందుబాటులోకి వచ్చాయని మాజీ ముఖ్యమంత్రి పేర్కొన్నారు.




అవరావతి ఏపీలో టీడీపీ ప్రభుత్వం ప్రజారోగ్య రంగానికి ఉరితాడు బిగిస్తోందని వైసీపీ అధినేత వైఎస్ జగన్ విమర్శించారు. సామాన్యులకు నాణ్యమైన వైద్యం అందకుండా చేస్తోందని ఆయన ఆరోపించారు.

## నేడు ఏపీ మంత్రి వర్గ సమావేశం..



అమరావతి : ఆంధ్రప్రదేశ్ మంత్రి వర్గ సమావేశం బుధవారం జరుగనుంది. సచివాలయంలోని సీఎం చాంబర్‌లో ఉదయం 11 గంటలకు సమావేశం ప్రారంభం కానున్నది. సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగే సమావేశంలో పలు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలుపనుంది . ఈసారి మంత్రి వర్గ సమావేశం పేపర్‌లెస్‌తో జరుగనుండడం విశేషం. గతంలో సమావేశానికి వచ్చే మంత్రులకు నోట్ అందజేసి నిర్వహించేవారు. దానికి భిన్నంగా రేపు జరుగనున్న సమావేశంలో అజెండా మొదలుకుని నోట్స్ వరకు ఈ-ట్యాబ్ లు మంత్రులకు అందజేయనున్నారు. ఇప్పటికే ట్యాబ్‌ల వాడకంపై సచివాలయ అధికారులు మంత్రులకు, వ్యక్తిగత కార్యదర్శులకు శిక్షణ ఇచ్చింది. 2014-19 వరకు టీడీపీ హయాంలోనూ ఈ కేబినెట్ ద్వారా సమావేశాలను నిర్వహించిన విషయం తెలిసిందే. వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత వాటిన మూలాన పడేసి సమావేశాలను నిర్వహించింది.

# తవ్వేకొద్దీ బయటపడుతున్న వైసీపీ అరాచకాలు..

అధికారంలో ఉన్న ఐదేళ్లూ చేసిన తప్పులన్నీ వెలుగులోకి వస్తున్నాయి.

కూటమి ప్రభుత్వం గత ప్రభుత్వ అరాచకాలపై పూర్తిగా ఫోకస్

ప్రభుత్వం దృష్టిసారిస్తే ఇంకెన్ని ఘటనలు బయట పడతాయోనన్న చర్చ

వైసీపీ అరాచకాలు తవ్వేకొద్దీ బయటపడుతున్నాయి.

**అడ్డంగా బుక్కవుతున్న అధికారులు..**




అధికారంలో ఉన్న ఐదేళ్లూ చేసిన తప్పులన్నీ వెలుగులోకి వస్తున్నాయి. మనవాడంటే చాలు.. ఎంతటి అరాచకానికైనా పాల్పడ్డారనే వాస్తవాలు బయటకు వస్తున్నాయి. తాడేపల్లి నుంచి ఆదేశాలు రావడమే ఆలస్యం.. కొందరు ఐపీఎస్ అధికారులు ప్రదర్శించిన అత్యుత్సాహం అంతా ఇంతా కాదు. ప్రస్తుత తెలుగుదేశం కూటమి ప్రభుత్వం మిగతా..2లో

# సీఐడీ దర్యాప్తులో కొత్త కోణాలు




మద్యం వ్యవహారంపై సీఐడీ దర్యాప్తులో కొత్త కోణాలు వెలుగుచూశాయి.

మద్యం సరఫరాలో అక్రమాలకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు

ఆస్తుల క్రయ విక్రయాలు, కంపెనీల ఏర్పాటుపై సీఐడీ అధికారులు ఆరా

అమరావతి: మద్యం వ్యవహారంపై సీఐడీ దర్యాప్తులో కొత్త కోణాలు వెలుగుచూశాయి. ఏపీ బేవరేజెస్ కార్పొరేషన్ మాజీ ఎండీ, వైసీపీ పెద్దలు, వారి బినామీల ఆస్తులపై సీఐడీ ఫోకస్ చేసింది. ఈ క్రమంలో కృష్ణాజిల్లా జగ్గయ్యపేట నియోజకవర్గంలో మిగతా..2లో

# రుషికొండ భవనాలపై సీఎం చంద్రబాబు దృష్టి : మంత్రి నారాయణ

మొదటి పేజి తరువాయి

విశాఖపట్నంలోని కాపులుప్పాడ డంపింగ్ యార్డును ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుతో కలిసి మంత్రి నారాయణ పరిశీలించారు. అక్కడ సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ప్లాంట్‌ను సందర్శించారు. అనంతరం నారాయణ మీడియాతో మాట్లాడారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో అన్ని వ్యవస్థలూ నిర్వీర్యమయ్యాయని విమర్శించారు. రుషికొండ భవనాలపై సీఎం చంద్రబాబు దృష్టి సారించారని.. అందరితో చర్చించి ఆయన నిర్ణయం తీసుకుంటారన్నారు. ఇతర దేశాల్లో సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ నిర్వహణలో దుర్వాసన లేదు. అదే విధానంపై అధ్యయనం చేసి ఇక్కడా అమలు చేస్తాం. వైసీపీ హయాంలో అన్ని వ్యవస్థలు నిర్వీర్యమయ్యాయి. గత ఐదేళ్లలో ఒక్క మంత్రి కూడా ఈ ప్లాంట్‌కు రాలేదు. 2023లో రూ.450 కోట్ల నిధులు వస్తే వాటినీ పక్కదారి పట్టించారు. సీఎం చంద్రబాబు చొరవ తీసుకుని ఆ డబ్బు మున్సిపల్ శాఖకు ఇచ్చారు. వచ్చే నెల నాటికి టీడీఆర్ కుంభకోణాలపై స్పష్టత వస్తుంది. సెప్టెంబర్ 13న మరో 75 క్యాంటీన్లు ప్రారంభిస్తాం. గతంలో ప్రభుత్వ స్థలాలు ఆక్రమించి నిర్మాణాలు చేశారు. అక్రమ నిర్మాణాలను వదులుకోవాలని పిలుపునిస్తున్నా. నిర్మాణాలు వదులుకోకపోతే మేమే స్వాధీనం చేసుకుంటాం. ఆక్రమించి నిర్మించిన భవనాల్లో కొన్నింటిని ఇప్పటికే కూలగొట్టాం అని నారాయణ తెలిపారు. విశాఖలో పార్కును ఆక్రమించి నిర్మాణాలు చేశారని గంటా శ్రీనివాసరావు అన్నారు. అక్రమ నిర్మాణాలు చేపడితే హైడ్రా తరహా చర్యలు మొదలు పెట్టాల్సి ఉంటుందన్నారు.

## అన్న క్యాంటీన్లపై .. వైఎస్ జగన్‌పై నారా లోకేశ్ సీరియస్

మొదటి పేజి తరువాయి

అసలు చేతులు కడుగు స్థలంలో వైసీపీ మూకలే అన్నం ప్లేట్లు వేసి వీడియో తీశారని.. దానితో ఫేక్ ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. ఈ ఘటనపై తెలుగు దేశం పార్టీ కూడా ట్విట్టర్‌లో తీవ్రంగా మండిపడింది. పేదోడి అన్నంపై మీపై ఏడుపులు చూస్తుంటే.. అసలు మీరు మనుషులేనా అని అనిపిస్తుందని తెలిపింది. స్పష్టంగా చేతులు కడుగు స్థలం అని రాసి ఉన్నప్పటికీ కావాలనే బురద జల్లడానికి చేతులు కడిగే సింకులో, అన్నం తిన్న ప్లేట్లు పడేసింది సైకో బ్యాచ్ అని టీడీపీ అని తెలిపింది. అదే సమయంలో చేతులు కడిగే సింకు బ్లాక్ అవ్వడంలో, సిబ్బంది వచ్చి ఆ ప్లేట్లు, చెత్త తీస్తున్న సమయంలో ఒక 40 సెకండ్ల వీడియో తీసి, సిగ్గులేని ప్రచారం చేస్తున్నారని జగన్‌రెడ్డిపై మండిపడింది. ప్రతి అన్న క్యాంటీన్‌లో ప్లేట్లు కడిగే స్థలం వేరే ఉంటుందని.. వేడి నీటిలో, సోప్ వాటర్‌లో పరిశుభ్రమైన ప్రాంతంలో శుభ్రం చేస్తారని తెలిపింది. జగన్ రెడ్డి నువ్వు, నీ సైకోలు ఎంత విష ప్రచారం చేసినా అన్న క్యాంటీన్లు ఆగవని స్పష్టం చేసింది. వచ్చే నెలలో మరో 70 క్యాంటీన్లను తమ ప్రభుత్వం ప్రారంభించబోతుందని తెలిపింది.

## తెలంగాణ సర్కార్ మరో కీలక నిర్ణయం..

మొదటి పేజి తరువాయి

హైదరాబాద్, ఆగస్టు 27: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వం ఏర్పాటైన కొత్తలో ప్రజాపాలన దరఖాస్తులు స్వీకరించిన సర్కార్.. ఇప్పుడు మరో దరఫా ప్రజా పాలన కార్యక్రమం నిర్వహించేందుకు సిద్ధమైంది. రేషన్ కార్డు, హెల్త్ కార్డుల కోసం వివరాలు సేకరించనుంది. పూర్తి హెల్త్ ప్రొఫైల్‌తో రాష్ట్రంలో ప్రతి పౌరుడికి హెల్త్ కార్డు మంజూరు చేయాలని భావిస్తోంది. ఇందుకు సంబంధించి క్షేత్రస్థాయిలో అధికారులను సన్నద్ధం చేయాలని సీఎం ఆదేశించారు. కాగా, మంగళవారం నాడు స్పీడ్(స్మార్ట్ ప్రోయాక్టీవ్ ఎఫిషియెంట్ అండ్ ఎఫెక్టివ్ డెలివరీ)పై అధికారులతో సీఎం సమావేశమయ్యారు. ఈ భేటీలో అధికారులకు సీఎం కీలక సూచనలు, సలహాలు ఇచ్చారు. సెప్టెంబర్ 17వ తేదీ నుంచి పది రోజుల పాటు మరోసారి ప్రజాపాలన కార్యక్రమం చేపట్టాలని ఆదేశించారు. ఇందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. అలాగే, హైదరాబాద్‌లోని ఉస్మానియా ఆస్పత్రిని గోషామహల్‌కు తరలించాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయించారు. ఇందుకు సంబంధించి భూ బదలాయింపు కార్యక్రమాన్ని ముమ్మరం చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. ఆస్పత్రి నిర్మాణానికి ఆర్కిటెక్ట్‌తో డిజైన్లు రూపొందించాలన్నారు. వచ్చే 50 ఏళ్లను దృష్టిలో ఉంచుకుని ఆస్పత్రిని నిర్మించాలని అధికారులకు సీఎం దిశానిర్దేశం చేశారు. ఎలాంటి సమస్యలు తలెత్తకుండా డిజైన్లు ఉండాలన్నారు. ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా రోడ్ కనెక్టివిటీ ఉండేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు ముఖ్యమంత్రి.

## తిరుపతి స్విమ్స్‌లో దారుణం..

మొదటి పేజి తరువాయి

కోల్‌కతాలో జూనియర్ వైద్యురాలిపై హత్యాచార ఘటన దేశవ్యాప్తంగా ప్రకంపనలు సృష్టిస్తున్న వేళ ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతిలో జరిగిన దారుణం ఒకటి వెలుగులోకి వచ్చింది. శ్రీ వెంకటేశ్వర ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (స్విమ్స్)లో ఓ రోగి వైద్యురాలి జుట్టు పట్టుకుని ఈడ్చుకెళ్లాడు. ఆసుపత్రి మంచానికి ఉండే స్టీల్ ఫ్రేమ్‌కేసి ఆమె తలను బాదాడు. ఈ ఘటన మొత్తం అక్కడి సీసీటీవీ కెమెరాలో రికార్డయింది. సహచర వైద్యులు వెంటనే స్పందించి అతడి బారి నుంచి ఆమెను కాపాడారు. శనివారం తాను ఎమర్జెన్సీ వార్డులో విధుల్లో ఉండగా రోగి బంగారాజు ఒక్కసారిగా వెనక నుంచి దాడిచేసి తన జుట్టును బలంగా పట్టుకుని ఆసుపత్రి బెడ్ స్టీల్ ఫ్రేమ్ కేసి బాదాడాని స్విమ్స్ డైరెక్టర్ కమ్ వైస్ చాన్సలర్ డాక్టర్ ఆర్వీ కుమార్‌కు బాధిత వైద్యురాలు ఫిర్యాదు చేసింది. పని ప్రదేశాల్లో మహిళల భద్రతను ఈ ఘటన మరోమారు ప్రశ్నార్థకంగా మార్చిందని, నిందితుడి చేతిలో కనుక ఆయుధం ఉంటే పరిస్థితి మరింత దారుణంగా ఉండేదని బాధిత వైద్యురాలు ఆందోళన వ్యక్తం చేసింది. ఈ ఘటన తర్వాత వైద్యులు, సిబ్బంది ఆందోళనకు దిగారు. కాగా, ఈ ఘటనపై కేసు నమోదైనదీ, లేనిదీ తెలియరాలేదు.

## మధ్యతరగతి ఇండ్ల కొనుగోలు దారులకు ఐదు శాతంపై రూ.25 లక్షల రుణ పరపతి కల్పించాలి.. నారెడ్కో..!

ప్రతి ఒక్కరికి సొంతింటి కల ఉంటుంది. దాని సాకారం కోసం సుదీర్ఘ కాలం ప్రణాళికతో ముందుకు సాగుతుంటారు. ప్రస్తుతం ఇండ్ల ధరలు ఆకాశాన్నంటే రీతిలో పెరిగిపోతున్న నేపథ్యంలో మధ్యతరగతి వర్గ ప్రజలకు వెసులుబాటు కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని నేషనల్ రియల్ ఎస్టేట్ డెవలప్ మెంట్ కౌన్సిల్ (నారెడ్కో) అధ్యక్షుడు జీ హరిబాబు కోరారు. ఐదు శాతం వడ్డీరేటుపై రూ.25 లక్షల వరకూ మధ్యతరగతి వర్గ ప్రజలకు ఇండ్ల కొనుగోలుకు రుణం ఇవ్వాలని కోరారు. మొత్తం దేశ జనాభాలో 30 శాతం మంది మధ్యతరగతి వర్గ ప్రజలు. వారంతా అద్దె ఇండ్లలోనే నివసిస్తుంటారు. ప్రస్తుతం ఇండ్ల రుణాలపై బ్యాంకులు 8.75 నుంచి 9 శాతం వడ్డీ వసూలు చేస్తున్నాయి. దీనివల్ల ఈఎంఐలు భారీగా ఉంటున్నాయి. ఈ పరిస్థితి నుంచి మధ్య తరగతి వర్గ ప్రజలను రక్షించడానికి రూ.25 లక్షల రుణ పరపతి కల్పించాలని హరిబాబు కేంద్రాన్ని కోరారు. 30 శాతం మంది మధ్యతరగతి వర్గ ప్రజల్లో మెజారిటీ రూ.50 వేల నుంచి రూ.70 వేల మధ్య వేతనం అందుకుంటున్నారు. వీరు ఈఎంఐల రూపంలో నెలకు రూ.15,000-20,000 చెల్లించగలరు. రూ.20 వేల ఈఎంఐ ప్రాతిపదికన ఇంటి కొనుగోలుకు రూ.20 లక్షల రుణం మాత్రమే లభిస్తుంది. ఢిల్లీ, ముంబై వంటి ప్రధాన నగరాల్లో ఇండ్ల నిర్మాణ ప్రాజెక్టులు చేపడుతున్న రియాల్టీ సంస్థలు రూ.20 లక్షల్లోపు ధరకు మధ్య తరగతి వర్గ ప్రజలకు ఇండ్లు సమకూర్చ గలవా?. రూ. లక్ష లోపు వేతనం తీసుకుంటున్న వారికి ఈ అవకాశమే లేదు' అని హరిబాబు పేర్కొన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు, ఇండ్ల అద్దెలు భారీగా పెరిగిపోయాయి. 2019 నుంచి దేశంలోని ఏడు ప్రధాన నగరాల్లో ఇండ్ల ధరలు 45 శాతం పెరిగితే, ఇండ్ల అద్దెలు 64 శాతం పెరిగాయి. 'ఐదు శాతం ఫిక్స్ వడ్డీరేటుపై తొలి ఐదేండ్లలో రూ.20 లక్షల ఇంటి రుణం కల్పిస్తే ఈఎంఐ రూ.16 వేల నుంచి రూ.17 వేలకు దిగి వస్తుంది. వన్ బెడ్ రూమ్, ఒక హాలు, కిచెన్ గల ఇల్లు కొనుగోలు చేయడానికి వారు మరో రూ.10-15 లక్షలు రెగ్యులర్ వడ్డీరేటుపై రుణం పొందే అవకాశం ఉంటుంది' అని హరిబాబు తెలిపారు. లగ్జరీ, ఆల్ట్రా లగ్జరీ ఇండ్ల కోసం మొత్తం పది శాతం జనాభా నుంచి మాత్రమే డిమాండ్ ఉంది. మిగతా 60 శాతం మంది జనాభా ఆర్థికంగా బలహీన వర్గాల ప్రజలే. వారికి ఉచిత ఇండ్ల పథకాల ద్వారా సొంతింటి కల సాకారం చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవచ్చునని హరిబాబు అన్నారు.

## వైద్యాధికారుల పనితీరుపై సీఎం రేవంత్ రెడ్డి సీరియస్

మొదటి పేజి తరువాయి

డెంగ్యూ, చికెన్ గున్యా, వైరల్ జ్వరాలతో వివిధ ఆసుపత్రుల్లో కేసులు పెరుగుదలపై ఆందోళన వ్యక్తం చేశారు. గ్రేటర్ హైదరాబాద్‌తో పాటు అన్ని పట్టణాలు, గ్రామాల్లో దోమల నిర్మూలనకు చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. జీహెచ్ఎంసీ పరిధిలోని వైద్య, ఆరోగ్యశాఖ అధికారులు, జిల్లా కలెక్టర్ సమన్వయంతో పని చేయాలని సూచించారు. హెల్త్ విషయంలో అజాగ్రత్తగా ఉంటే సస్పెండ్ చేస్తామని సీఎం వార్నింగ్ ఇచ్చారు.

### రేపు తెలంగాణ తల్లి విగ్రహ భూమి పూజ

రేపు (బుధవారం) సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహ భూమి పూజ జరగనుంది. ఉదయం 11 గంటలకు భూమి పూజ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరుకానున్నారు. ఇప్పటికే తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటు కోసం సెక్రటేరియట్‌లో సీఎం చూసిన ప్రదేశంలోనే ఈ విగ్రహావిష్కరణ జరగనుంది. ఈ సంవత్సరం డిసెంబర్ 9న తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరిస్తామని ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన విషయం తెలిసిందే.

### లిక్కర్ స్కామ్‌లో కవిత మెయిన్ విలన్: జగ్గారెడ్డి

లిక్కర్ స్కామ్‌లో కవిత మెయిన్ విలన్ అని కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. మోడీ, అమిత్ షా డైరెక్షన్‌లోనే కవితకు బెయిల్ వచ్చిందని, రాజకీయ చీకటి ఒప్పందంలో భాగమే కవితకు బెయిల్ లభించిందని ఆరోపించారు. ఈ మేరకు గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీ వాల్‌కు ఎందుకు బెయిల్ ఇవ్వలేదని ఆయన సందేహం వ్యక్తం చేశారు. 15 నెలలు వరకు సిసోడియాకు బెయిల్ ఇవ్వలేదని, 5 నెలలకే కవితకు ఎందుకు బెయిల్ ఇచ్చారో అని వ్యాఖ్యానించారు. "కేసీఆర్ రాజకీయంగా కాంగ్రెస్‌ను ఢీకొనలేక బీజేపీతో చీకటి ఒప్పందం కుదుర్చుకున్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్ కూటమిగా పోటీ చేస్తాయి. బీఆర్ఎస్, బీజేపీ కలిసిపోవడంలో భాగంగానే లిక్కర్ స్కామ్‌లో కవిత జైలు నాటకం. బెయిల్ రాక ముందే 3 రోజుల నుంచి బీఆర్ఎస్ నేతలు ప్రచారం చేస్తున్నారు. జడ్జి చెప్పక ముందే కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు బెయిల్ వస్తుందని లీక్‌లు ఇస్తున్నారు.

# పుతిన్‌కు తేల్చి చెప్పిన మోదీ

మొదటి పేజి తరువాయి

ఢిల్లీ: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ.. ఇటీవలే ఉక్రెయిన్‌లో పర్యటించారు. రాజధాని కీవ్‌లో ఆ దేశాధ్యక్షుడు వొలొదిమిర్ జెలెన్‌స్కీతో భేటీ అయ్యారు.ద్వైపాక్షిక- రక్షణ ఒప్పందాలపై చర్చించారు. సుదీర్ఘకాలంగా రష్యాతో యుద్ధాన్ని కొనసాగిస్తోన్న నేపథ్యంలో శాంతి చర్చలను ప్రతిపాదించారు. చర్చల వల్ల అన్ని సమస్యలను పరిష్కరించుకోవచ్చని సూచించారు. ఈ రెండు దేశాల మధ్య శాంతియుత వాతావరణం నెలకొనేలా, కాల్పుల విరమణ ఒప్పందాలు కుదిరేలా చర్చలు సాగించారు. రష్యా- ఉక్రెయిన్ యుద్ధంపై ఐక్యరాజ్య సమితి సర్వసభ్య సమావేశంలో, భద్రతమండలి భేటీలో నిర్వహించిన ఓటింగ్‌లో భారత్ అనుసరించిన విధానాల గురించీ గుర్తుచేశారు ప్రధాని మోదీ. ఒక భారత ప్రధాని ఉక్రెయిన్‌లో పర్యటిస్తోండటం దేశ చరిత్రలో ఇదే తొలిసారి కావడం ప్రాధాన్యతను సంతరించుకుంది. 1991లో సోవియట్ యూనియన్ నుంచి విడిపోయి ప్రత్యేక దేశంగా ఆవిర్భవించింది ఉక్రెయిన్. అప్పటి నుంచి ఇప్పటివరకు భారత్‌కు చెందిన ఏ ప్రధాని కూడా ఆ దేశానికి వెళ్లలేదు. ఇప్పుడు అక్కడికి వెళ్లిన తొలి ప్రధానిగా రికార్డు నెలకొల్పారు మోదీ. సుదీర్ఘకాలంగా రష్యాతో యుద్ధాన్ని కొనసాగిస్తోన్న ప్రస్తుత పరిస్థితుల్లో మోదీ.. ఉక్రెయిన్‌లో అడుగుపెట్టడం ఇప్పుడు చర్చనీయాంశమైంది. పలు దేశాలు సానుకూలంగా స్పందించాయి.

ఈ రెండు దేశాల మధ్య యుద్ధాన్ని నివారించడానికి మోదీ వేసిన ఓ గొప్ప అడుగుగా అభివర్ణించాయి. తన శత్రుదేశంలో ప్రధాని మోదీ పర్యటించడం పట్ల రష్యా ఇప్పటివరకు ఎక్కడా స్పందించలేదు. ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదు. ఈ పరిస్థితుల్లో- ప్రధాని మోదీ.. రష్యా అధినేత వ్లాదిమిర్ పుతిన్‌కు ఫోన్ చేశారు. ఉక్రెయిన్ పర్యటన అనంతరం మోదీ.. ఆయనతో సంభాషించడం ఇదే తొలిసారి. పుతిన్‌తో చర్చించిన అంశాల గురించి మోదీ క్లుప్తంగా వివరించారు. ఈ మేరకు తన అధికారిక ఎక్స్ అకౌంట్‌లో దీనికి సంబంధించిన సమాచారాన్ని పోస్ట్ చేశారు. రష్యా ఎప్పటికీ ఓ ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామిగా ఉంటుందని మోదీ వ్యాఖ్యానించారు. ఈ రెండు దేశాల మధ్య సన్నిహిత సంబంధాలను మరింత బలోపేతం చేయడానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించినట్లు వివరించారు. రష్యా-ఉక్రెయిన్ మధ్యసు దీర్ఘకాలంగా కొనసాగుతున్న యుద్ధం, ఇటీవలి ఉక్రెయిన్ పర్యటన వివరాలు కూడా ప్రస్తావనకు వచ్చినట్లు చెప్పారు. సుస్థిర, శాంతియుత వాతావరణం, సానుకూల పరిస్థితుల్లో అన్ని రకాల



సమస్యలను పరిష్కారించుకోవడానికి ప్రాధాన్యతను ఇవ్వాల్సిన అవసరం ఉందని పుతిన్ దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. రష్యాకు అండగా నిలుస్తామని, ఈ విషయంలో నిబద్ధతతో వ్యవహరిస్తామని మోదీ పునరుద్ఘాటించారు.

# అందుబాటులోకి.. రైతు భరోసా యాప్

మొదటి పేజి తరువాయి

మహబూబ్?నగర్?, వెలుగు: బ్యాంకర్లు, ఆఫీసర్ల పొరపాట్ల వల్ల రుణమాఫీలో ఎదురవుతున్న సాంకేతిక సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర సర్కారు సిద్ధమైంది. ఈ మేరకు 'రైతు భరోసా' యాప్?ను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఆది, సోమవారాల్లో ట్రయల్ పూర్తి కాగా, యాప్?లో చేయాల్సిన మార్పు, చేర్పులపై మంగళవారం అన్ని జిల్లాల వ్యవసాయాధికారులతో ప్రిన్సిపల్? సెక్రటరీ, అగ్రికల్చర్? డైరెక్టర్ వీడియో కాన్ఫరెన్స్? నిర్వహించనున్నారు. వీసీలో వచ్చిన సూచనలు, సలహాల మేరకు యాప్?లో మార్పులు, చేర్పులు చేయనున్నారు.

### కార్పొరేట్ సేవలో జీవన్‌దాన్

### మొదట ఫ్యామిలీ గ్రూపింగ్?

రాష్ట్ర సర్కారు రూ.2 లక్షలలోపు లోన్లు తీసుకున్న ప్రతి రైతు కుటుంబానికి రుణమాఫీ చేయాలని నిర్ణయించింది. ఈమేరకు పంద్రాగస్టులోపు రూ.2 లక్షలలోపు లోన్లు తీసుకున్న రైతుల రుణాలను మాఫీ చేసింది. కానీ కొన్ని టెక్నికల్?సమస్యల వల్ల చాలా మందికి రుణాలు మాఫీ కాలేదు. 31 రకాల ఇబ్బందుల వల్ల చాలా మందికి లోన్లు మాఫీ కాలేదని అగ్రికల్చర్? ఆఫీసర్లు గుర్తించి, ఆ రిపోర్టును ఇటీవల రాష్ట్ర సర్కారుకు అందించారు. ఇందులో ప్రధానంగా రేషన్? కార్డుల్లో కుటుంబ సభ్యుల వివరాలు తప్పుగా ఉండడం, అర్హుల పేర్లు రేషన్? కార్డుల్లో ఒకలా, ఆధార్? మరోలా ఉండడం.. ఆధార్? నంబర్లు తప్పుగా పడడం, అర్హుల పేర్లు ఆధార్?లో ఒకలాగా, బ్యాంక్? అకౌంట్?లో మరో లా పడడం లాంటి సమస్యలు ఉన్నాయి.

వీటిని పరిష్కరించేందుకు రాష్ట్ర సర్కారు తొమ్మిది రోజుల్లోనే 'రైతు భరోసా యాప్?'ను అందుబాటులోకి తెచ్చింది. మొదట యాప్?లో రుణమాఫీ కాని రైతు కుటుంబ సభ్యుల వివరాలను (ఫ్యామిలీ గ్రూపింగ్?) ఎంట్రీ చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు గత శనివారం రాష్ట్రంలోని అన్ని మండలాల వ్యవసాయాధికారులు యాప్?ను డౌన్?లోడ్? చేసుకోవాలని జిల్లా వ్యవసాయాధికారులకు ఆదేశాలు జారీ చేసింది. వారి ఆదేశానుసారం యాప్?ను డౌన్?లోడ్? చేసుకున్న మండల వ్యవసాయధికారులు.. సర్కారు సూచనలు మేరకు ఆది, సోమవారాల్లో ట్రయల్? నిర్వహించారు. ప్రతి మండలంలోని ఒక రైతు కుటుంబ వివరాలు ఎంట్రీ చేశారు.

### బ్యాంకర్ల నుంచి వివరాల సేకరణ

రుణమాఫీ కాని రైతుల వివరాలు మండల వ్యవసాయాధికారులకు అందజేయాలని రాష్ట్ర సర్కారు బ్యాంకర్లను ఆదేశించింది. దీంతో వారు రుణాలు మాఫీ కాని వివరాలను రెడీ చేసి మండల వ్యవసాయధికారులకు అప్పగించే పనిలో ఉన్నారు. ఒకటి రెండో రోజుల్లో ఈ ప్రక్రియను పూర్తి చేయనున్నారు. బ్యాంకర్లు ఇచ్చిన వివరాల ఆధారంగా యాప్? లాగిన్? ఉన్న మండల వ్యవసాయధికారులు ప్రతి గ్రామంలో పర్యటించనున్నారు. లిస్టులో ఉన్న పేర్ల ఆదారంగా ప్రతి రైతు ఇంటి వద్దకు వెళ్లి యాప్?లో వివరాలు నమోదు చేయనున్నారు.

### అఫిడవిట్ తప్పనిసరి

జనరల్? ట్రాన్స్?ఫర్స్?లో భాగంగా అగ్రికల్చర్? డిపార్ట్?మెంట్?లో ఇటీవల చాలా మంది ఆఫీసర్లు ఒక మండలం నుంచి మరో మండలానికి బదిలీ అయ్యారు. ఈ క్రమంలో కొత్తగా మండలానికి వచ్చిన ఆఫీసర్లకు ఎంక్వైరీ సమయంలో ఇబ్బందులు తలెత్తే అవకాశాలున్నాయి. ఈ సమస్యకు చెక్? పెట్టేందుకు రైతుల నుంచి ఫ్యామిలీ అఫిడవిట్లు తీసుకోవాలని సర్కారు నిర్ణయించింది. ఈ మేరకు రుణమాఫీ కాని రైతు తమ కుటుంబంలో ఎంత మంది ఉన్నారు? అనే వివరాలతో ఫ్యామిలీ అఫిడవిట్?ను పంచాయతీ సెక్రటరీ లేదా గెజిటెడ్ ఆఫీసర్? సిగ్నేచర్?తో తీసుకోవాల్సి ఉంటుంది. ఈ సర్టిఫికెట్?ను సర్వేకు వచ్చే ఆఫీసర్?కు అందించాల్సి ఉంటుంది. వారు ఈ సర్టిఫికెట్?ను ఫొటోలు తీసి, యాప్?లో అప్?లోడ్? చేస్తారు. ఇందుకు సంబంధించి రెండు రోజుల్లో ప్రభుత్వం నుంచి స్పష్టమైన ఆదేశాలు రానున్నాయి.

### ఎంట్రీ సమయంలో ఆఫీసర్లకు మూడు రకాల ఇబ్బందులు

ఒక మండలానికి చెందిన రైతు ఆ మండలంలోని బ్యాంకులో కాకుండా మరో మండలంలోని బ్యాంకులో క్రాప్? లోన్? తీసుకొని ఉంటే యాప్?లో ఆ రైతు వివరాలు ఎంట్రీ కావడం లేదు..యాప్?లో రిలేషన్స్ ఆప్షన్?లో కూతురు, కుమారుడు పేర్లు మాత్రమే డిస్?ప్లేలో ఉన్నాయి. దీని వల్ల కోడళ్లు, అల్లుళ్లు, మనువళ్లు, మనుమరాండ్లు, నాన్నమ్మ, తాతయ్య వంటి పేర్లు ఎంట్రీ చేయడానికి ఇబ్బందులు వస్తున్నాయి. భర్త పేరు మీద భూమి ఉండి ఆయన చనిపోతే ఆధార్ నంబర్? లేకపోవడం.. భార్య పేరు మీద భూమి ఉండి ఆమే చనిపోతే ఆధార్? నంబర్? లేకపోతే యాప్?లోవివరాలు ఎంట్రీ కావడం లేదు.

# సీఐడీ దర్యాప్తులో కొత్త కోణాలు

మొదటి పేజి తరువాయి

వాసుదేవరెడ్డి కుటుంబ సభ్యుల పేరిట ఆస్తులు ఉన్నట్టు సీఐడీ అధికారులు గుర్తించారు. విలువైన భూములు ఉన్నట్టుగా సమాచారం సేకరించారు. దీంతో కమీషన్లు అందుకున్న వైసీపీ పెద్దలు, బినామీల పేరిట ఉన్న ఆస్తుల గుర్తింపులో పురోగతి లభించినట్టయింది. మద్యం కమీషన్లు అందుకున్న వైసీపీ పెద్దలు, లేదా వారి బినామీలతో పాటు పెట్టుబడులు, ఆస్తుల క్రయ విక్రయాలు, కంపెనీల ఏర్పాటుపై సీఐడీ అధికారులు ఆరా తీస్తున్నారు. ఇందుకు సంబంధించిన కొన్ని వివరాలను సీఐడీ అధికారులు ఇప్పటికే సేకరించారు. పూర్తి వివరాలను సేకరించిన తర్వాత సాక్ష్యాలను పరిశీలించాలని నిర్ణయించింది. పూర్తి వివరాలు అందిన తర్వాత మాత్రమే కేసులో అరెస్టులు ప్రారంభించాలని సీఐడీ అధికారులు భావిస్తున్నట్టు సమాచారం.

### వాసుదేవ రెడ్డిపై ఫిర్యాదు

కాగా ఎన్నికల సమయంలో మద్యం సరఫరాలో అక్రమాలకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు రావడంతో ఏపీ బేవరేజెస్ ఎండీ వాసుదేవరెడ్డిని ఈసీ పక్కకు తప్పించింది. అయితే... వైసీపీ ఓటమి తర్వాత ఆయన తన వెంట కొన్ని కీలక ఫైళ్లు తీసుకెళ్లినట్టు ఆరోపణలు వచ్చాయి. ప్రభుత్వ కార్యాలయం నుంచి అనుమానాస్పద రీతిలో ఫైళ్లు తీసుకెళుతుండగా చూశానంటూ.. గద్దె శివకృష్ణ అనే వ్యక్తి విజయవాడలోని నున్న పోలీసులకు సమాచారం అందించారు. వారు స్పందించకపోవడంతో సీఐడీకి ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. కాగా గద్దె శివకృష్ణ ఫిర్యాదు మేరకు ప్రసాదంపాడు ప్రాంతంలో ఉన్న ఏపీ బేవరేజెస్ కార్పొరేషన్ ముందు నుంచి శివకృష్ణ స్నేహితుడితో కలిసి వాహనంలో వెళ్లారని, అక్కడ ఆగిఉన్న ఏపీ 39 ఎన్‌క్యూ 6666 నంబరు గల కారులో కొన్ని ఫైళ్లు, కంప్యూటర్ పరికరాలు, ఇతర పత్రాలను ఎక్కిస్తుండటం గమనించానని పేర్కొన్నారు. తన స్నేహితుడితో కలిసి కొంత దూరం వాహనాన్ని వెంబడించానని, ఫైళ్లు తీసుకెళ్లిన వ్యక్తి వాసుదేవ రెడ్డి అని తెలుసుకుని పోలీసులకు సమాచారం ఇచ్చానని పేర్కొన్నారు. శివకృష్ణ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా డీఎస్పీ శ్రీనివాసరావు ఎఫ్ఐఆర్(17/2024) నమోదు చేశారు. ఐపీసీ 427, 397, రెడ్ విత్ 120(బి) కింద కేసు పెట్టారు. దర్యాప్తునకు ముగ్గురు సీఐల నేతృత్వంలో బృందాలను ఏర్పాటు చేసి రంగంలోకి దించిన విషయం తెలిసిందే.

# ఏపీలో ప్రజారోగ్య రంగంపై వైఎస్ జగన్ కీలక వ్యాఖ్యలు

మొదటి పేజి తరువాయి

ఇప్పటికే స్పెషలిస్టు వైద్యుల సహా సిబ్బంది నియామకాల్ని ఆపడంతో జీరో వేకెన్సీ పాలసీకి గండి కొడుతున్నారని ఆయన పేర్కొన్నారు. మరోవంక బిల్లులు చెల్లించకుండా ఆరోగ్య శ్రీని నీరుగారుస్తున్నారని.. తద్వారా ప్రజలు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవడం కోసం తిరిగి ఆస్తులు అమ్ముకునే పరిస్థితిని తీసుకు వస్తున్నారని తీవ్ర విమర్శలు గుప్పించారు. ఈ ఏడాది కొత్తగా ప్రారంభం కావాల్సిన ఐదు మెడికల్ కాలేజీలను ఉద్దేశపూర్వకంగా మీరు నిర్లక్ష్యం చేయడం దీనికి ఇంకో సాక్ష్యంగా నిలుస్తోందన్నారు. ఈ ఏడాది ఆ కాలేజీల్లో తరగతులు ప్రారంభంకాకపోవడం మీ ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనమన్నారు. వైసీపీ ప్రభుత్వం హయాంలో ప్రజారోగ్య రంగాన్ని పటిష్టం చేయడం కోసం అనేక విప్లవాత్మక సంస్కరణలు తీసుకువచ్చామన్నారు. దీంట్లో భాగంగా విలేజ్-వార్డు క్లినిక్స్, ఫ్యామిలీ డాక్టర్, మండలానికి 2 పీహెచ్‌సీలు, 108,104 సర్వీసులు గణనీయంగా పెంపు, ఆరోగ్యశ్రీ పరిధిలోకి 3,257 చికిత్సలు, చికిత్స కాలంలో కోలుకునేందుకు దేశంలో ఎక్కడా లేనివిధంగా ఆరోగ్య ఆసరా, ప్రతి ఇంటిని జల్లెడపడుతూ ఆరోగ్య సురక్ష లాంటి కార్యక్రమాలు ఎప్పుడూ లేని విధంగా చేపట్టామని మాజీ సీఎం జగన్ తెలిపారు. ఆస్పత్రుల్లో నాడు-నేడు, కొత్త మెడికల్ కాలేజీలకోసం రూ.16,880 కోట్లతో పనులు చేపట్టామని, ఇవన్నీ చివరిదశకు వచ్చాయన్నారు. ప్రతి పార్లమెంటు నియోజకవర్గానికి ఒక మెడికల్ కాలేజీ చొప్పున 17 కొత్త మెడికల్ కాలేజీల నిర్మాణాన్ని రూ.8,480 కోట్ల వ్యయంతో నిర్మాణాలు చేపట్టామని వెల్లడించారు. పటిష్టమైన ప్రణాళిక వల్ల 2023-24 విద్యా సంవత్సరంలో విజయనగరం, రాజమండ్రి, ఏలూరు, మచిలీపట్నం, నంద్యాల మెడికల్ కాలేజీల్లో తరగతులు కూడా ప్రారంభం అయ్యాయన్నారు. తద్వారా 750 ఎంబీబీఎస్ సీట్లు అందుబాటులోకి వచ్చాయని మాజీ ముఖ్యమంత్రి పేర్కొన్నారు. పేద విద్యార్థులకు ఎంతో మేలు జరిగిందన్నారు. ఈ క్రమంలో 2024-25 విద్యా సంవత్సరంలో మరో ఐదు చోట్ల, పాడేరు, మార్కాపురం, మదనపల్లె, పులివెందుల, ఆదోని కాలేజీల్లో క్లాసులు ప్రారంభం కావాల్సి ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వాన్ని నడుపుతున్న బీజేపీతో పొత్తులో ఉన్నా మీరు అనుమతులు తెచ్చుకోలేకపోయారని.. ఇది మీ వైఫల్యంకాదా? అంటూ సీఎం చంద్రబాబును ప్రశ్నించారు. ఫలితంగా మరో 750 సీట్లు అందుబాటులోకి రాకుండాపోయాయన్నారు. దీంతో పాటు కొత్తకాలేజీల్లో మెడికల్ సీట్లన్నింటినీ కూడా కన్వీనర్‌కోటాలో భర్తీ చేస్తామంటూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని కూడా గాలికొదిలేశారని విమర్శించారు.

### వైసీపీకి మరో షాక్.. బీజేపీలో చేరిన కార్పొరేటర్

మెడికల్ కాలేజీలన్నింటినీ ప్రైవేటుపరం చేసి, సామాన్యుల నెత్తిన భారం మోపే విధానాల్లోకి వెళ్తున్నారని ఆరోపించారు.. అంటూ ప్రైవేటు కోసం, ప్రైవేటు కొరకు, ప్రైవేటు చేత, ప్రైవేటు వల్ల నడుపుతున్న వ్యవస్థలా ప్రజారోగ్యరంగాన్ని మార్చేసి సామాన్యుడికి నాణ్యమైన వైద్యం అందుబాటులోలేని పరిస్థితిని తీసుకు వస్తున్నారన్నారు. ఈ విధానాలను ఇప్పటికైనా మార్చుకోవాలన్నారు. ప్రైవేటు సంస్థలకు పోటీగా ప్రభుత్వరంగం ఉన్నప్పుడే, ఆ పోటీ కారణంగా రేట్లు అదుపులో ఉంటాయన్నారు. వెంటనే స్పందించి ఈ సంవత్సరం ఆ 5 కాలేజీల్లో తరగతులు ప్రారంభం అయ్యేలా తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. మేం శరవేగంగా నిర్మించిన కాలేజీలకు మిగిలిన ఆ సొమ్మును కూడా విడుదలచేస్తూ ఈ సంవత్సరం కొన్ని, వచ్చే సంవత్సరం మిగిలిన అన్నీ పూర్తిచేసేదిశగా అడుగులు వేయాలని పేర్కొన్నారు. కూటమి మద్దతుపైనే కేంద్ర ప్రభుత్వం ఆధారపడి ఉందని.. ఆ పలుకుబడిని వాడుకుని ఆ ఐదు కాలేజీలకు వెంటనే అనుమతులు తీసుకురావాలని కోరుతున్నామని సీఎం జగన్ స్పష్టం చేశారు.

# తవ్వేకొద్దీ బయటపడుతున్న వైసీపీ అరాచకాలు..

మొదటి పేజి తరువాయి

గత ప్రభుత్వ అరాచకాలపై పూర్తిగా ఫోకస్ పెట్టకముందే పదుల సంఖ్యలో ఘటనలు బయటపడుతున్నాయి. ప్రభుత్వం దృష్టిసారిస్తే ఇంకెన్ని ఘటనలు బయటపడతాయోనన్న చర్చ జరుగుతోంది. వైసీపీ అధికారంలో ఉన్న కాలంలో కొందరు పోలీసు అధికారులు నిబంధనలు పాటించడం లేదని అప్పటి ప్రతిపక్షం టీడీపీ నేతలు గొంతు చించుకున్నా.. అధికార వైసీపీ పట్టించుకోలేదు. ప్రభుత్వాన్ని విమర్శిస్తే అక్రమ కేసులు బనాయించారనే ఆరోపణలు ఉన్నాయి. వైసీపీ నేతల అరాచకాలు ఆంధ్రప్రదేశ్‌లోనే కాదు.. రాష్ట్ర సరిహద్దులు దాటిపోయాయి. పైకి ఎంతో నిబద్ధత, నిజాయితీ కలిగిన అధికారులుగా కనిపించే కొందరు ఐపీఎస్‌లు వైసీపీ నేతల అరాచకాలకు వంతపాడినట్లు తెలుస్తోంది.

### టీడీపీలో చేరిన మేయర్ దంపతులు

కృష్ణా జిల్లాకు చెందిన వైసీపీ నేత కోసం మాజీ ప్రభుత్వ సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డి ఆదేశాలతో పోలీసులు ముంబయికి చెందిన ఒక నటిపై అక్రమంగా కేసు బనాయించిన ఘటన వెలుగులోకి వచ్చింది. ప్రేమిస్తున్నానంటూ నటించి పెళ్లి చేసుకోవాలని ఒత్తిడి చేసే సరికి.. వైసీపీ పెద్దల సహాయం తీసుకుని.. నటితో పాటు వారి కుటుంబ సభ్యులను కొందరు ఐపీఎస్ అధికారులు తీవ్రంగా వేధించారనే విషయం వెలుగులోకి వచ్చింది. బెయిల్‌పై




విడుదలైన తర్వాత కూడా నటిని బెదిరించి ఖాళీ కాగితాలపై సంతకాలు పెట్టించుకుని.. పెళ్లి ప్రస్తావన తీసుకురాకూడదని హెచ్చరించినట్లు తెలుస్తోంది. తాజాగా ఈ ఘటన బయటకు రావడం వైసీపీ నేతల అరాచకాలకు అద్దంపడుతోంది. ఈ ఒక్క ఘటన కాకుండా ఇలాంటి ఎన్నో ఘటనలు గత ప్రభుత్వంలో జరిగాయనే ప్రచారం జరుగుతోంది. వైసీపీ అధినేత జగన్‌కు ఇవ్వన్నీ తెలిసినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని, దీంతో నాయకులంతా తమ ఇష్టారాజ్యంగా చెలరేగిపోయారనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

వైసీపీ నేతల అరాచకాలపై ఎన్ని ఫిర్యాదులు చేసినా అప్పట్లో పోలీసులు అసలు పట్టించుకోలేదనే ఆరోపణలు ఉన్నాయి.

### మాపై అకారణంగా పిన్నెల్లి బ్రదర్స్ దాడి

### భూకబ్జాలపై ఉక్కుపాదం..

ఓవైపు పోలీసులను అడ్డంపెట్టుకుని అక్రమ కేసులు బనాయింపు.. మరోవైపు అధికారులను అడ్డంపెట్టుకుని వైసీపీ నాయకులు భూములను కబ్జా చేశారనే ఆరోపణలు ఉన్నాయి. ప్రభుత్వం ఇంకా భూకబ్జాలపై ఫోకస్ చేయలేదు. మొదటి హెచ్చరికగా మంత్రి నారాయణ భూకబ్జాదారులకు కీలక సూచనలు చేశారు. గత ప్రభుత్వ హయాంలో భూములు కబ్జా చేసిన వాళ్లంతా వాటిని వదిలేయాలని.. లేదంటే ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని వ్యాఖ్యానించారు. విశాఖలో ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుతో కలిసి ఈ వ్యాఖ్యలు చేయడం ఆసక్తి రేపుతున్నాయి. అవసరమైతే హైడ్రా లాంటి సంస్థను తీసుకొస్తామని హెచ్చరించారు. దీంతో భూకబ్జాదారులపై ఏపీ ప్రభుత్వం దృష్టిసారించనున్నట్లు తెలుస్తోంది. అదే జరిగితే ఇంకెన్నీ అక్రమాలు, అరాచకాలు బయటకు వస్తాయో చూడాలి మరి.

## చలపాక ఎలిశెట్టి పల్లి ఆగుపై బ్రిడ్జి నిర్మాణం మరియు కొండాయి బ్రిడ్జి పునర్ నిర్మాణం ఎప్పుడో

### డా జాడి రామరాజు నేత



ఏటూరునాగారం **ఆగస్టు 27 జనం రిపోర్టర్ :** ఆగస్టు 27 మంగళవారం రోజున కన్నాయిగూడెం మండలం లక్ష్మీపురం గ్రామం ఇల్లు కూలిపోయిన కుటుంబ సభ్యులను పరమర్శించి లో సంభంధిత అధికారులు ఇండ్లు కూలిపోయినా వారికీ ఎంటేనే సహాయం చెయ్యాలని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆదిలాబాద్ ఇంచార్జి డా జాడి రామరాజునేత మాట్లాడుతూ అన్నారు అదేవిదంగాములుగు నియోజకవర్గం ఏర్పడిన నాటి నుండి నేటి వరకు మైదానప్రాంతనాయకుల పరిపాలన లో ఏజెన్సీ ప్రాంతాలు అభివృద్ధికి నోచుకోలేదని అన్నారు అదే విదంగా ఉమ్మడి ఏటూరునాగారంమంగపేట తడ్వాయి కన్నాయిగూడెం మండలల లో ఆదివాసీ ప్రాంత గ్రామాలు అభివృద్ధి కావాలనే ఉద్దేశ్యం తో ఏటూరునాగారం లో ఐ టి డి ఏ ఏర్పాటుచేస్తే ఈ ప్రాంత అభివృద్ధి నిధులను మైదాన ప్రాంత నాయకుల పరిపాలన లో ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఉన్న ప్రాంతాలు అభివృద్ధి అయినప్పటికీ ఏటూరునాగారం మంగపేట తడ్వాయి కన్నాయిగూడెం ప్రాంతాలు అభివృద్ధికి దూరం కావడం బాధాకరమణి అన్నారు ఇప్పటికైనా చలపాక ఎలిశెట్టి పల్లి బ్రిడ్జి కానీ ఐలపురం రోడ్ కాంతానపల్లి చెరువు రోడ్లు లేక ఏజెన్సీ ప్రాంత ప్రజలు అత్యాఅవసరం పనులకు కూడా రహనాసౌకర్యం లేక అనేక ఇబ్బందులుపడుతున్న మైదాన ప్రాంత నాయకులు పట్టించుకోకపోవడం బాధాకరమని అన్నారు ఇప్పటికైనా మైదానప్రాంత నాయకురాలు తెలంగాణ మంత్రి ఆలోచించకుండా ఆదివాసీ దళిత బహుజన వర్గాలకు రాజ్యాధికారం కోసం పోరాటంచేసినమని చెప్పిన నాయకురాలు గా ఒక్కసారి మైదాన ప్రాంత నాయకురాలుగా పక్షపాత ధోరణి వదిలిపెట్టి ఆదివాసీ బిడ్డగా అక్కగా ఏజెన్సీ ప్రాంతాలలో ఆదివాసీ దళిత బహుజన వర్గాల రాకపోకలకోసం చలపాక ఎలిశెట్టి పల్లి బిడ్జి కొండాయి కాంతానపల్లి రోడ్స్ పూర్తి చెయ్యాలని అదేవిదంగా ఏజెన్సీ ప్రాంత ఆదివాసీ దళిత బహుజన వర్గాల ప్రజలు ఒక్కసారిఆలోచించండి మైదానప్రాంతనాయకుల పరిపాలన లో మనప్రాంతలో వనరులు దొసుకు పోతున్నారు మనప్రాంత అభివృద్ధి కి మైదాన ప్రాంత నాయకులు సహకరించడం లేదని భారతీయజనతాపార్టీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జి డా జాడి రామరాజునేత అన్నారు ఈ కార్యక్రమం లో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి కుమ్మరి సత్యం రెడ్డి సుమన్ యువనాయకులు జనగాం ఆనంద్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## వాంకిడి మండలంలో సంపూర్ణ బంద్....



వాంకిడి, **ఆగస్టు 27 జనం రిపోర్టర్ :** కేరమేరి.. ఆదివాసి హక్కుల కోసం మా పోరాటం ఆగదు , త్వరలోనే ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం - తుడుం దెబ్బ జిల్లా కన్వీనర్ కోవ విజయ్ కుమార్ కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి, కేరమేరి మండల కేంద్రంలలో మంగళవారం రోజు తుడుం దెబ్బ పిలుపుమేరకు సంపూర్ణ మార్కెట్ బంద్ నిర్వహించారు వ్యాపార సముదాయాలు మరియు ఇతర సముదాయాలు అలాగే విద్యాసంస్థలు బందు ను శాంతియుతంగా నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తుడుం దెబ్బ జిల్లా కన్వీనర్ కోవ విజయ్ కుమార్ మరియు మండల నాయకులు మాట్లాడుతూ ఆదివాసి హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తామని హక్కులను సాధించేవరకు ఉద్యమాన్ని విరమించేది లేదని మరింత ఉద్యమాన్ని అతి త్వరలోనే ఉద్యమ కార్యచరణ రచించి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసి హక్కులైనా ఆదివాసి చట్టాలను ఏజెన్సీ ప్రాంతాలలో పకడ్బందీగా అమలు చేయకుంటే స్వయం పరిపాలన చేస్తామని అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఏజెన్సీ డిఎస్సి ప్రకటించాలని జీవో నెంబర్ 3 ను యధావిధిగా కొనసాగించాలని బ్యాక్ లాక్ పోస్టులను ఆదివాసీలచే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు ముఖ్యంగా ప్రధాన డిమాండ్ అయినా చట్టబద్ధతలేని లంబాడాలను ఎస్టీ జాబితా నుంచి తొలగించే వరకు ఆదివాసులకు న్యాయం జరగదని కాబట్టి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని ఎస్టీ జాబితా నుంచి లంబాడ లను తొలగించి ఆదివాసీలకు న్యాయం చేయకుంటే రానున్న రోజుల్లో ఉద్యమాల్ని ఉవ్వెత్తున ఎగిసి ఉధృతం చేస్తామని డిమాండ్ చేశారు...ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ మండల అధ్యక్షులు కుడుమేత సోము , తుడుందెబ్బ సీనియర్ నాయకులు కనక ప్రభాకర్, విద్యార్థి సంఘం మండల అధ్యక్షులు సెడ్మకి తుకారం , తుడుం దెబ్బ మండల ప్రధాన కార్యదర్శి పూసం భీమ్రావు ఆదివాసి మండల నాయకులు, కుంరం నానేశ్వర్ ,ఆత్రం సాగర్, కుర్సెంగా దందు మరియు తదితరులు పాల్గొన్నారు

## శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు తో కలిసి పాల్గొన్న ..బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్,,



శేరిలింగంపల్లి నియోజకవర్గం, **ఆగస్టు 27 జనం రిపోర్టర్ :** శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా బీ.హెచ్.ఈ. ఎల్ ఎం.ఐ.జి కాలనీ లోని వేణుగోపాల స్వామి ఆలయం నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాలు, అన్నదాన కార్యక్రమంలో మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు గారితో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా మాట్లాడుతూ శ్రీకృష్ణ పరమాత్ముని ఆశీస్సులు ఎల్లవేళలా ప్రజలందరిపై ఉండాలని కోరుకుంటూ అందరికీ శ్రీకృష్ణ జన్మాష్టమి శుభాకాంక్షలు తెలియజేశారు. నృత్య ప్రదర్శన చేసిన చిన్నారులను ,వారి తల్లిదండ్రులను అభినందించారు, కృష్ణాష్టమి పండుగను అత్యంత వైభవంగా మరియు ఘనంగా నిర్వహించిన ఆలయ కమిటీ పెద్దలకు , బి.హెచ్.ఈ. ఎల్ టౌన్ షిప్ వారికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు, స్థానిక కాలనీ నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

## జడ్పీ హైస్కూల్ పూర్వ విద్యార్థుల ఉదారత

### - విద్యార్థులకు సౌకర్యార్థం టెంట్, టార్పాలిన్స్ పాఠశాలకు విరాళం




వి. ఆర్. పురం, **ఆగస్టు 27 జనం రిపోర్టర్ :** తాము చదువుకున్న పాఠశాలకు ఏదో ఒక సహకారం అందించాలని పరితపించి వారంతా కలిసి ఎస్. ఎస్. సి 2000-2001 జడ్పీ ఎచ్. ఎస్. పూర్వ విద్యార్థులు గా కలికట్టుగా మండలంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ 2000-2001 పూర్వ విద్యార్థులు తాము చదుకున్న పాఠశాలకు విరాళంగా టెంట్, టార్పాలిన్స్ ఇచ్చారు. పూర్వ విద్యార్థుల లీడర్ బొర్రా. నరేష్ మాట్లాడుతు ప్రస్తుతం చదువుకుంటున్న టెన్త్ విద్యార్థులు సహకారంగా ఉంటుందని మా మిత్ర బృందం తో మాట్లాడి వారందరి సహకారంతో ఈ మంచి పని చేశామని తెలిపారు.గతంలోను మేము చదివిన పాఠశాలకు మా వంతు సహకారం అందించామని, భవిష్యత్తులోను ఉంటుందని చెప్పారు .ఎంత చేసిన మాకు చదువునిచ్చిన మా పాఠశాల ఋణం తీర్చుకోలేమని పూర్వ విద్యార్థులు తెలిపారు. పాఠశాల హెడ్ మాస్టర్ బాబురావు, విద్యా కమిటి చైర్మన్, వైస్ చైర్మన్ శెంకర్రావు, వినోద మాట్లాడతు పూర్వ విద్యార్థులు అందరూ వారు చదివిన పాఠశాల విషయంలో ఇలాంటి మంచి ఆలోచన చేస్తే స్కూల్ అభివృద్ధి చెందుతాయి, విద్యార్థులు ఉన్నత శిఖరాలకు వెళ్ళటానికి పూర్వ విద్యార్థులు ఆదర్శంగా నిలుస్తారని అన్నారు, గతంలోనూ టెన్త్ లో మెరిట్ చూపించిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహం అందించి గ్రామ ప్రజలు మన్ననలు పొందారు . ఈ కార్యక్రమం లో పాఠశాల ఎచ్. ఎం బాబురావ్, విద్యాకమిటీ చైర్మన్ ముత్యాల. శంకర్ రావు, వైస్ చైర్మన్ బేతం. వినోదలక్ష్మి, పూర్వ విద్యార్థులు బొర్రా. నరేష్, సూరి, కోట్ల. అప్పాజీ, ప్రసాద్, శ్రీను, సంతోష్, వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# చందనగర్ కృష్ణాష్టమి వేడుకలకు ముఖ్య అతిథులుగా పాల్గొన్న పలువురు ప్రజా ప్రతినిధులు వ్యాపారవేత్తలు..




శేరిలింగంపల్లి నియోజకవర్గ, **ఆగస్టు 27 జనం రిపోర్టర్ :** చందానగర్ లో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి సుప్రజా హెూటల్స్ మరియు నిర్మాణ సంస్థల యజమా ప్రవీణ్, ఎంబీసీ చైర్మన్ జర్రిపేట జైపాల్, శ్రీకాంత్ రెడ్డి, ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు శ్రీకృష్ణుడి వేషధారణలో వచ్చిన నికష్ ఆర్యన్,జై విఘ్నేష్ ఆర్యన్,లతో కలిసి కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రవీణ్, శ్రీకృష్ణ జన్మాష్టమి గురించి ప్రసంగిస్తూ, గోవింద అనగానే ఏడుకొండలవాడా వెంకటరమణ గోవిందా గోవిందా అనే మాట ప్రతీ తెలుగువాడికి వెంటనే మదిలో మెదులుతుంది. ఆ శ్రీవారి సన్నిధి కోసం ఎదురుచూసే సమయంలో భక్తుల గోవిందనామస్మరణతోనే ఆలయం ప్రతిధ్వనిస్తూ ఉంటుంది. అసలు గోవిందా అనే పేరు ఎలా వచ్చింది? ఎందుకు అలా అంటారో తెలుసుకోవాలంటే, గోకులంనాటి కథ తెలుసుకోవాలి. ఇంద్రుడు దేవతల అధిపతి, పరమ గర్విష్టి. ఇంద్రయాగం అని చేస్తుండేవారు గోకులంలో పెద్దలు. వానలు ఇచ్చేవాడు ఇంద్రుడని వారి విశ్వాసం. ఒకరోజు గోకులంలో పెద్దలంతా ఇంద్రయాగం చేయ తలపెట్టారు. గోకులంలోని ప్రజలంతా ఇంద్రుని పూజించుకునేందుకు సిద్ధపడుతుంటే అలాంటి అవసరం ఏదీ లేదంటూ కృష్ణుడు వారిస్తాడు. ప్రతి యేడూ వర్షఋతువుకోసం గోకులంలో గోపాలురు ఇంద్రుడికి యజ్ఞయాగాదులు చేసుకుంటూ పిండివంటలు చేసి ఇంద్రుడికి అర్పించే పద్ధతి ఉండేది. అయితే కృష్ణుడి ఇదేంటో తెలుసుకోవాలని కూతుహలపడి, పెద్దలని ఆడిగాడు. అయితే వారు వర్షాలు ఇచ్చే వరణుడు, ఇంద్రుడి ఆదీనంలోనే ఉంటాడుకదా, ఆ వర్షాలు వస్తేనేకదా మనకు పంటలు పండుతాయి, గోవులకు ఆహారం లభిస్తుంది. ఆ గోవుల పాడిపై మన జీవనం ఆధారపడి ఉంది అందుకే చేస్తున్నాం అని చెప్పారు. అయితే ఇంద్రుడు దేవతల అధిపతి, ఒక ఉద్యోగి, ఇలాంటివారెందరో తన ఆధీనంలో పని చేస్తున్నవారు ఉన్నారు ఈ విశ్వం యొక్క స్థితి కోసం. అలాంటిది తాను ఇక్కడే ఉంటుంటే తనను మరచిపోయి, ఆ ఇంద్రుడి కి చేయటం ఏంటీ, ఆ ఇంద్రుడు ఇవ్వాలన్నా తాను వెనకనుండి ఇస్తేనేకదా, ఇవ్వగలడు అని, ఆ ఇచ్చేవాన్ని నేనిక్కడే ఉండగా నన్ను కాదని చేస్తున్నారే అని శ్రీకృష్ణుడు అనుకున్నాడు. అయితే శ్రీకృష్ణుడు మాత్రం ఒప్పుకోక ప్రకృతికి నిలయమైన పర్వతములు దైవనిర్ణితములని, పర్వతములకు తాము చేయు ప్రార్ధనలతో పిండివంటలు అర్పించవలెనని చెప్పి వారితో ఆ పద్ధతే చేయించాడు. ఫలితంగా గోకులంలోని ప్రజలు ఇంద్రుని ఆగ్రహానికి గురి అయ్యారు... తన కోపాన్ని ప్రదర్శించేందుకు ఇంద్రుడు వారి మీద ఉరుములు, పిడుగులతో కూడిన భీకర వర్షాన్ని కురిపిస్తాడు.ఏడు రోజులు ఏకధాటిగా తెరిపిలేకుండా గోకులంలో వర్షము, గాలితో ప్రళయము సృష్టిస్తాడు. గోపాలురను, గోకులాన్ని భయకంపితులను చేశాడు. గోకులమంతా శ్రీకృష్ణుడికి మొరపెట్టుకున్నాయి, ఈ విపత్తునుంచి కాపాడమని, విన్నపాలు చేసుకున్నారు, చిన్నికృష్ణుడు ఏడేండ్ల ప్రాయముగలవాడు వారికి ధైర్యం చెప్పి గోవర్ధన పర్వతాన్ని ఎత్తి గోకులాన్నంతా కాపాడి ఇంద్రుడికి గర్వభంగం చేశాడు. అప్పుడు బ్రహ్మ, ఇంద్రాది దేవతలు శ్రీకృష్ణుడికి క్షమాపణ చెబుతూ పాదాలు కడిగినారు. అప్పటినుండి స్వామి పాదాలు బ్రహ్మకడిగిన పాదములని భక్తులచేత కీర్తించబడినాయి. ఈ ఏడు రోజులు గోవర్ధన పర్వతాన్ని తన చిటికెన వ్రేలుపై నిలబెట్టి గోపాలురని, గోవులను, గోకులాన్ని కాపాడినప్పుడు పిల్చిన నామం గోవిందా.. గోవిందా నామం. స్వయంగా శ్రీకృష్ణుని దర్శించుకుని, క్షమాపణలు వేడుకునేందుకు అదే సమయంలో కృష్ణుని వద్దకు గోమాత అయిన కామధేనువు కూడా వస్తుంది. తన బిడ్డలైన గోవులన్నింటినీ రక్షించిన కృష్ణుని పట్ల కృతజ్ఞతగా,ఆయనను తన పాలతో అభిషేకించేందుకు పూనుకుంటుంది. ఆ దృశ్యాన్ని చూసి పరవశించిపోయిన ఇంద్రుడు తన వాహనమైన ఐరావతాన్ని కూడా గంగాజలంతో కృష్ణుని అభిషేకించవలసిందిగా ఆజ్ఞాపిస్తాడు. అటుపై 'నేను కేవలం దేవతలకు మాత్రమే ఇంద్రుడిని (అధిపతిని). కానీ మీరు గోవులన్నింటికీ కూడా అధిపతి. అందుచేత మీరు గోవిందునిగా కూడా పిలవబడతారు,' అని పేర్కొటాడు. అప్పటి నుంచి అలా కృష్ణుడు 'గోవిందుడు' అన్న నామంతో వ్రాజలందుకుంటున్నాడు. జలములనుండి భూమిని పైకి తీసుకొని వచ్చి సృష్టికి కారణమైనవాడు కనుక గోవింద నామం ఇవ్వబడినది, పిలువబడినది. గోవులంటే ప్రీతి, ప్రేమ. వాటి కాపరిగా ఉండటం చేత గోవిందా గోవిందా అని పిలువబడ్డాడు. ఈ నామమెంతో మధురం, సర్వపాపహరం, మనం ప్రతి వస్తువు భూమి నుండే పొందుతాం కనుక భూమికి వసుంధర అని పేరు వచ్చింది. భూమిని కాపాడినవాడు, పోషించువాడు కనుక వసుంధరుడు గోవిందా.. గోవిందా అని పిలువబడ్డాడు. ఆవులలో సమస్త దేవతలు వచ్చి ఉంటారు. వాటిని కాచేవాడుగా, పాలించేవాడిగా ఉండటంవల్ల గోవింద నామం వచ్చింది. గోసేవ చేస్తే చిత్తశుద్ధి కలుగుతుందంటారు. గోదానంవల్ల పుణ్యం దక్కుతుంది. గోదానంవల్ల అక్రూరుడు పుట్టాడు. అక్రూరుడనగా క్రూరత్వం లేనివాడు. శుద్ధ బ్రాహ్మణుడు. శమంతకమణిని ఎవరూ తీసుకోలేనపుడు అక్రూరుడు ఆ మణిని ధరించి రాజ్యపాలన చేసిన ధర్మాత్ముడు. 'గో' అనే పదానికి ఒక్క అర్థం కాదు అనేక అర్థాలున్నాయి. ఏ ఒక్క నామం ద్వారానైనా మనం ఈశ్వరుణ్ణి చేరవచ్చు. గోపూజ గోవిందపూజతో సమానం. గోవిందనామం సర్వపాపహరం. ఏడు కొండల వాడా వెంకట రమణ గోవిందా గోవింద, వడ్డీ కాసుల వాడా వెంకట రమణ గోవిందా గోవిందా గోవిందా ఆపద మొక్కుల వాడా అనాధ రక్షక వెంకట రమణ గోవిందా గోవిందా గోవిందా గోవిందా. ప్రతి తల్లిదండ్రులు వారి పిల్లలకు శ్రీ కృష్ణుడు మరియూ గోవుల విశిష్టత గురించి పిల్లలకి అర్థం అయ్యే విధంగా చెప్పాలి అన్నారు, ఈ కార్యక్రమాన్ని ఇంత ఘనంగా నిర్వహించిన మధు కుమార్, ధరమ్ సింగ్, మరియు వారి సహకరించిన మిత్ర బృందాని అభినందించారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్థానికులకు చిన్నారులు నికష్ ఆర్యన్, జై విఘ్నేష్ ఆర్యన్,శివ ప్రసాద్,లోకేష్ లకు కృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలియజేశారు...

# చవితి పందిళ్ళ ఏర్పాటుకు అన్‌లైన్ అనుమతి తప్పనిసరి.

### -రసాయన రహిత వినాయక విగ్రహాలను ఏర్పాటు చేయండి..
### -చవితి పందిళ్ళ నిర్వహణలో భద్రత చర్యలను పాటించండి..
### -ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా.జి.సృజన



ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ, **ఆగస్టు 27 జనం రిపోర్టర్ :** వినాయక చవితి పండుగా సందర్భంగా జిల్లాలో వినాయక పందిళ్ళు ఏర్పాటు చేసే నిర్వహకులు తప్పనిసరిగా అన్‌లైన్ ద్వారా అనుమతి పొందాలని, సాద్యమైనంత మేరకు రసాయన రహిత విగ్రహాలను ఏర్పాటు చేసుకుని కట్టుదిట్టమైన ఏర్పాట్లతో చవితి పందిళ్ళను నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. జి. సృజన



సంబంధిత అధికారులకు సూచించారు.వినాయక చవితి పందిళ్ళ నిర్వహణ, విగ్రహాల నిమజ్జన ఏర్పాట్ల పై జిల్లా కలెక్టర్ డా. జి. సృజన మంగళవారం కలెక్టరేట్ లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి. రాజశేఖర్ బాబుతో కలిసి సంబంధిత అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వినాయక చవితి సందర్భంగా జిల్లాలో పందిళ్ళను ఏర్పాటు చేసి వినాయక చవితి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం అనవాయితీగా వస్తుందన్నారు. ప్రశాంతమైన వాతావరణంలో ఉత్సవాలను నిర్వహించుకునేందుకు చవితి పందిళ్ళను ఏర్పాటుచేసే నిర్వహకులు అన్‌లైన్ ద్వారా మాత్రమే పోలిస్ అనుమతి తీసుకోవాల్సి ఉంటుందన్నారు. పందిళ్ళ ఏర్పాట్లకు నిర్వహకులు అన్‌లైన్ ద్వారా చేసుకున్న ధరఖాస్తులను పోలీస్, అగ్నిమాపక, నగర పాలక సంస్థ, విద్యుత్ శాఖ అధికారులు పరిశీలించి నిబంధనల మేరకు అనుమతి మంజూరు చేయాలన్నారు. వినాయక మండపాలు ఏర్పాటు చేసుకునేందుకు కానీసం ఐదుగురు సభ్యులతో కమిటీని ఏర్పాటు చేసుకుని వారి వివరాలు గుర్తింపు కార్డులను అందజేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. పందిళ్ళు విగ్రహాల ఏర్పాటుకు ప్రైవేట్ స్థలమైతే స్థల యాజమాని నుండి, ప్రభుత్వ స్థలం అయితే సంబంధిత పంచాయతీ మున్సిపల్ అధికారుల అనుమతి పొంద వలసి ఉంటుందన్నారు. ఏర్పాటు చేసే విగ్రహం ఎత్తు బరువు ఉత్సవం నిర్వహించే రోజుల సంఖ్య నిమజ్జనం మార్గం ఉపయోగించే వాహన వివరాలను ముందుగానే పొందుపరచాలన్నారు. ఉదయం 6 గంటల నుండి రాత్రి 10 గంటల మాత్రమే సౌండ్ బాక్స్‌లను ఉపయోగించేలా చర్యలు తీసుకోవాలన్నారు. సాధ్యమైనంత మేరకు మట్టి విగ్రహాలు లేదా రసాయన రహిత విగ్రహాలను ఏర్పాటు చేసుకునేలా నిర్వహకులు ప్రోత్సహించాలన్నారు. పందిళ్లలో గణేష్ విగ్రహాలను ఏర్పాటు చేసుకుని ప్రశాంతమైన వాతావరణంలో ఉత్సవాలను నిర్వహించుకోనేలా చర్యలు తీసుకోవాలన్నారు. పందిళ్లు వద్ద ఎటువంటి ఘర్షణ వాతావరణం తలెత్తకుండా భద్రత ఏర్పాటు చేయాలని పోలీసులకు సూచించారు. పందిళ్లలో ఏర్పాటు చేసే విద్యుత్ అలంకరణ వలన షార్ట్ సర్క్యూట్‌లకు తావులేకుండా తనిఖీలు నిర్వహించాలని కలెక్టర్ విద్యుత్ అధికారులను ఆదేశించారు. నిమజ్జనం ప్రాంతాల వద్ద గజ ఈతగాళ్లను సిద్దంగా ఉంచాలని మత్స్య శాఖ అధికారులను, ప్రత్యేక వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలని వైద్యఆరోగ్య శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. నగర పోలీస్ కమీషనర్ రాజశేఖర్ మాట్లాడుతూ గత ఏడాది జిల్లాలో 2328 విగ్రహాలు, నిమజ్జనం చేయడం జరిగిందన్నారు. ఈ ఏడాది గణేష్ ఉత్సవాల సందర్భంగా పందిళ్లను ఏర్పాటు చేసుకునే నిర్వహకులు అన్‌లైన్ ద్వారా అనుమతి పొందాలని సూచించడం జరిగిందన్నారు. పందిళ్ల వద్ద పోలీస్ పహర ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. పందిళ్లలో అగ్నిమాపక పరికరాలను ఏర్పాటు చేసుకోవాలని నిర్వహకులకు సూచించాలని అధికారులను ఆదేశించారు. భద్రత కొరకు రాత్రి సమయంలో మండపాల వద్ద విధిగా ఆర్గనైజింగ్ కమిటీ ప్రతినిధులు కాపాల ఉండేలా చర్యలు తీసుకోవాలి. ట్రాఫిక్‌కు ఇబ్బంది కలగకుండా మండపాలను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. నిమజ్జనం కార్యక్రమాన్ని దృష్టిలో పెట్టుకుని అవసరమైన ప్రదేశాలలో క్రేయిన్‌లను ఏర్పాటు చేయాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. ప్రకాశం బ్యారేజ్ వద్ద నిమజ్జనం సమయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నిమజ్జనానికి ఏర్పాటు చేసిన ప్రదేశాలలోనే కాకుండా కాలువలు నదీ పరివాహక ప్రాంతాలలో విగ్రహాలను నిమజ్జనం చేసే అవకాశాలు ఉంటాయని అటువంటి ప్రదేశాలను ముందుగానే గుర్తించి పోలీసులు బందోబస్తును ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పోలీస్, రెవెన్యూ, ఇరిగేషన్, కార్పొరేషన్ తదితర శాఖల అధికారులు సమన్వయంతో వినాయక చవితి పందిళ్ళ ఏర్పాటు నిమజ్జనం కార్యక్రమాలలో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని పోలీస్ కమీషనర్ కోరారు. సమావేశంలో డిసిపిలు గౌతమి శాలి, కె.యం మహేశ్వరావు, కె. చక్రవర్తి, ఎసిపి కె. వెంకటేశ్వరరావు, జిల్లా రెవిన్యూ అధికారి వి. శ్రీనివాసరావు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఇఇ శ్రీనివాసరావు, అగ్నిమాపక అధికారి ఎ.వి. శంకర్‌రావు, విజయవాడ, తిరువూరు, నందిగామ ఆర్‌డివోలు బి.హెచ్ భవానిశంకర్, కె. మాధవి, ఎ. రవీంద్రరావు, నగర పాలక సంస్థ అడిషనల్ కమీషనర్ కె. మహేష్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చాంద్ పాషా మృతి

### -చాంద్ పాషా మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు
### -జిల్లా ప్రధాన కార్యదర్శి ఆయూబ్ ఖాన్



అమరచింత వనపర్తి జిల్లా **ఆగస్టు 27 జనం రిపోర్టర్ :** అమరచింతకు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆటో చాంద్ పాష మృతి అత్యంత బాధాకరమని పార్టీకి తీరనిలోటని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నారు. అమరచింత మున్సిపాలిటీ లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చాంద్ పాషా హన్మంతు మరణవార్త తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.వారి కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ అండగా ఉంటుందని చెప్పడం జరిగింది. కేశం నాగరాజు గౌడ్ కుటుంబాలకు ఆర్థికసాయం అందించినట్లు ఐకాన్ తెలిపారు. ఇద్దరు కాంగ్రెస్ పార్టీ నాయకులు మృతి చెందిన తమకు బాధ కలిగిస్తుందని ఆయన అన్నారు ఈ కుటుంబాలను కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలుగా ఆదుకుంటుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో అమరచింత పట్టణ అధ్యక్షుడు అరుణ్ కుమార్ అమరచింత మండల అధ్యక్షుడు మహేందర్ రెడ్డి,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్యామ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు ప్రకాశం,బీసీ సెల్ మండల అధ్యక్షుడు పోషిరిగారి విష్ణు ,ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు హన్మంతు నాయక్ ,పాషా, పోతు శ్రీధర్ మహిపాల్,సూరి ,గోపి ,వినోద్ ,చిరంజీవి , కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు హామీఇచ్చిన సూపర్ సిక్స్ "పథకాలు తక్షణమే అమలు చేయాలి"

### - సి.పి.యం రాష్ట్రకార్యదర్శివర్గ సభ్యులు కామ్రేడ్.మంతెన సీతారాం



వి.ఆర్.పురం, **ఆగస్టు 27 జనం రిపోర్టర్ :** రాష్ట్రప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం సూపర్ సిక్స్ పథకాలను తక్షణమే అమలు చేయాలని సి.పి.యం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మంతెన.సీతారాం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం నాడు రామవరం లో జరిగిన సి.పి.యం పార్టీ ఆగ్జలరి సభ్యుల రాజకీయ శిక్షణాతరగతులలో ముఖ్య అతిదులుగా పాల్గొని ప్రసంగించారు. ముందుగా సుత్తీకొడవలి నక్షత్రం గుర్తు కలిగిన సి.పి.యం పార్టీ జెండాను మండల యం.పి.పి కారం.లక్ష్మి ఆవిష్కరించారు. అమరవీరులకు నివాళులు అర్పించారు.అనంతరం వి.అర్ పురం... .చింతూరు మండలాల కు సంబంధించిన200 మంది నూతన పార్టీ సభ్యులను ఉద్దేశించి మంతెన.సీతారాం ఉపన్యసించారు.77 సంవత్సరాల స్వాతంత్ర్య భారతదేశంలో ప్రజల అభివృద్ధి జరగటం కన్నా భూస్వాములు,భుర్జువాలు,పెట్టుబడిదారులు...కార్పొరేట్లు అభివృద్ధి చెందారని,99% ప్రజలలో ఉండాల్సిన దేశ సంపద 1%ప్రజల దగ్గర పోగుబడిందని ఆయన అన్నారు.ప్రజలకు అవసరమైన భూ సంపదనంతా ప్రభుత్వాలు కార్పొరేట్లకు దోచిపెడుతున్నాయి అని భూ సంపద ప్రజల పరం అయినప్పుడే ఈ దేశం అభివృద్ధి చెందుతుందని అన్నారు.ప్రస్తుతం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అధికారం కొరకు ఎన్నికల్లో అనేక హామీలు ఇస్తున్నారు కానీ ఆ హామీలను అమలు చేయటంలో చిత్తశుద్ధి లేదని తక్షణమే రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చెప్పిన సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.లేదంటే ప్రజా ఉద్యమాల సెగ ప్రభుత్వానికి తప్పదని అన్నారు. ఈ దేశ స్వాతంత్ర్యం కొరకు అనేక మంది యువ కిశోరాలు భగత్ సింగ్ లాంటి వారు ప్రాణ త్యాగం చేశారని,ప్రస్తుతం దేశంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడి... ఈ దేశ అభివృద్ధి కొరకు యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు పూనేం.సత్యనారాయణ,మండల కార్యదర్శి సోయం.చినబాబు,చింతూరు మండల కార్యదర్శి సీసం.సురేష్ పార్టీ నాయకులు పులి.సంతోష్ కుమార్, కారం.సుందరయ్య, పొడియం.లక్ష్మణ్,పులి.బొజ్జి,బాలరాజు,వడ్లాధి.రమేష్, కంజ.నాగిరెడ్డి,కారం,నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాల సమస్యలు పరిష్కరించండి: ఎస్ఎఫ్ఐ



ఆత్మకూర్ వనపర్తి జిల్లా **ఆగస్టు 27 జనం రిపోర్టర్ :** ఆత్మకూరు జూనియర్ కళాశాలలోని సమస్యలు పరిష్కరించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మంగళవారం గాంధీ చౌరస్తాలో ధర్నా చేపట్టారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల సమస్యలు పరిష్కరించాలని జూనియర్ కళాశాల నుంచి ర్యాలీ నిర్వహించి రాస్తారోకో నిర్వహించారు . ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ వనపర్తి జిల్లా అధ్యక్షులు కె రాఘవ మాట్లాడుతూ ఆత్మకూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు మూత్రశాలు లేకపోవడం వల్ల చాలా మంది విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మూత్రశాలలు లేకపోవడం వల్ల చాలామంది విద్యార్థులు బాయ్స్ బయటికి వెళ్లి మూత్రం చేయాల్సిన పరిస్థితి ఉంది అని అన్నారు ప్రభుత్వ జూనియర్ కళాశాల లో సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తి ప్రభుత్వం విఫలమైనది స్పష్టంగా తెలుస్తుందని అన్నారు. అధికారులకు సమస్యల గురించి తెలిసిన ఎవ్వరు పట్టించుకోవడంలేదని అన్నారు గత కొన్ని సంవత్సరాల నుంచి ఇలాగే ఉంది. అని ఒక ఇంటర్మీడియట్ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు కనీస సౌకర్యాలు కూడా లేని పరిస్థితి ఉంది. తక్షణమే ఆత్మకూర్ ప్రభుత్వ జూనియర్స్ కళాశాలలో ఉన్నటువంటి సమస్యలను వెంటనే అధికారులు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేదంటే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పోరాటాలు ఉధృతంగా ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి రమేష్ మండల నాయకులు భాను ,ప్రణయ్, రోహిత్,బాను విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాల

## -ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు శ్రీహరి

## -డి ఎల్ పి ఓ కి వినతి పత్రం అందజేత



అమరచింత వనపర్తి జిల్లా **ఆగస్టు 27 జనం రిపోర్టర్ :** గ్రామపంచాయతీ కార్మికులకు ప్రతినెల మొదటి వారంలోని జీతాలు ఇవ్వాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు పి శ్రీహరి డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కారం చేయాలని మంగళవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టర్ కార్యాలయం లో డిపిఓ ఆఫీస్ లో డి ఎల్ పి ఓ కు వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు శ్రీహరి. జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి గోపాలకృష్ణ మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులకు ప్రతినెల మొదటి వారంలోని జీతాలు చెల్లించాలని కార్మికులకు కనీస వేతన 26,000 ఇవ్వాలని పిఎఫ్. ఈఎస్ఐ.సౌకర్యం కల్పించాలని. కార్మికులకు గుర్తింపు కార్డులు గ్రామపంచాయతి ద్వారా ప్రభుత్వమే ఇవ్వాలని. విధి నిర్వహణలో మరణించిన కార్మికులకు 40 లక్షలు చెల్లించాలని. కార్మికులకు ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని. గ్రామపంచాయతీ కార్మికులకు పెనుబారంగా శాపంగా మారిన మల్టీ పర్పస్ విధానాన్ని తక్షణమే రద్దు చేయాలని. వారాంతపు సెలవులు ఇవ్వాలని. చదువుకున్న గ్రామపంచాయతీ కార్మికులకు ప్రమోషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికులపై రాజకీయ వేధింపులు. అక్రమ తొలగింపులు అరికట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ అనుబంధ గ్రామపంచాయతీ కార్మిక సంఘం నాయకులు నారాయణ.శాంతన్న.శ్రీను.మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు..

# వాతావరణ మార్పులతో ప్రబలనున్న వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## -సీజనల్ వ్యాధులపై అధికారులు దృష్టిసారించాలి

## -ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



ఎన్టీఆర్ జిల్లా, నందిగామ,**ఆగస్టు 27 జనం రిపోర్టర్ :**( గామాల్లో వ్యాధులు ప్రబలకుండా అప్రమత్తంగా ఉండాలని ఎన్టీఆర్ జిల్లా, నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య సూచించారు. మంగళవారం కాకాని నగర్ కార్యాలయం నుండి ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రస్తుత కాలంలో మురుగు నీరు నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టాలన్నారు. వ్యర్థాలను రహదారులపై నిల్వ చేయకుండా వాహనాల్లో వేరే ప్రాంతాలకు తరలించాలన్నారు. కాలువల్లో దోమలు నివారణ మందు పిచికారీ చేయాలన్నారు. వ్యాధుల సీజన్‌గా పిలవబడే కాలంలో అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. రోజూ పారిశుధ్య పనులు నిర్వహించడంతోపాటు వ్యాధులు అధికంగా వ్యాప్తి చెందే ప్రాంతాలను గుర్తించి ఆ ప్రాంతంలో శుభ్రత, పరిశుభ్రతపై అవగాహన కల్పించాలన్నారు. ఇంటి వాతావరణం, పరిసరాల పరిశుభ్రత, వ్యాధులపై అవగాహన కల్పించాలి. దాంతోపాటుగా ప్రతి రోజు కాలువల్లో మురుగు తొలగింపు, తడి చెత్త నిల్వ లేకుండా చూడాలి. ఖాళీ ప్రదేశాలలో, కాలువల్లో మురుగునీటిపై వ్యాపించే దోమలను లార్వా దశలోనే అంతం చేసేందుకు తగు చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు. దోమలను అంతం చేసేందుకు ఎబెట్, పైరిథ్రిమ్, మలాథియన్‌తో స్ప్రే, ఫాగింగ్ చేయాలన్నారు. వాటితోపాటు ప్రతి వీధిలోనూ చెత్తను తొలగించిన పిదప బ్లీచింగ్ చల్లి, పట్టణాల్లో పరిశుభ్రమైన వాతావరణం కనిపించేలా చూడాలన్నారు.

# ప్రిన్సిపాల్ కళాహస్తికి ఆత్మీయ సత్కారం చాతల్ల సదానందం



హసన్ పర్తి మండలం **ఆగస్టు 27 జనం రిపోర్టర్ :** జనగాం జిల్లా స్టేషన్ ఘనపూర్-తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాల (బాలురు) నుండి బదిలీ పై సైనిక్ స్కూల్ రుక్మాపూర్-కరీంనగర్ జిల్లాకు వచ్చి నూతనంగా ఇటీవలే పదవి భాధ్యతలు స్వీకరించిన ప్రిన్సిపాల్ వి.కళాహస్తినిని ఈరోజు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసి, శాలువాతో ఘనంగా ఆత్మీయంగా సన్మానం చేయడం జరిగింది అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థుల మంచి భవిష్యత్తుకు, క్రమశిక్షణలో వారిని నడిపిస్తూ, ఉన్నత స్థాయిలో స్థిరపడడానికి మంచి గా చదువుకొని ఎన్ డి ఏ సాధించే విధంగా, జీవితంలో ఉన్నంత స్థాయిలో స్థిరపడడానికి కృషి చేస్తానని అన్నారు ఈకార్యక్రమంలో చాతల్ల సదానందం రాష్ట్ర కన్వీనర్ ప్రగతిశీల తల్లితండ్రుల సంఘం (పిపిఎల్)-స్వేరోస్ నెట్ వర్క్ ,జ్యోత్స్న ,మారుపాక స్వరూప, తదితరులు పాల్గొన్నారు

# జిల్లాలో మాదక ద్రవ్యాల పేరు వింటేనే ఉలిక్కి పడేలా చర్యలు.

## -గంజాయి, మత్తు పదార్థాల వినియోగం పై గట్టి నిఘా పెట్టండి..

## -మాదక ద్రవ్యాల రవాణా విక్రయాలపై ఉక్కు పాదం మోపండి.

## -అధికారుల సమష్టి కృషితో మాదక ద్రవ్యాలను నియంత్రించండి.

## -ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ జి. సృజన.



ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ, **ఆగస్టు 27 జనం రిపోర్టర్ :** సమాజ శ్రేయస్సును దృష్టిలో పెట్టుకుని మాదక ద్రవ్యాల వినియోగం పై గట్టి నిఘా పెట్టాలని, గంజాయి మత్తు పదార్థాల రవాణా, అమ్మకాలు



నిర్వహించే వారిపై ఉక్కుపాదం మోపి మాదక ద్రవ్యాల పేరు వింటేనే ఉలిక్కి పడేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. సృజన సంబంధిత అధికారులు స్వచ్ఛంద సంస్థలకు సూచించారు. "నషా ముక్త్ భారత్ అభియాన్" కార్యక్రమంలో బాగంగా మాదకద్రవ్యాల నియంత్రణ, దుష్ప్రభావాలపై మంగళవారం కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి. రాజశేఖర్ బాబు వివిధ శాఖల అధికారులు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ జి. సృజన జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యువత ఉజ్జ్వల భవిష్యత్తును నాశనం చేసే మాదకద్రవ్యాల వినియోగాన్ని జిల్లాలో పూర్తిగా అణచివేసేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాల్సిన అవసరం ఉందన్నారు. గంజాయి, డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాల వినియోగాన్ని జిల్లాలో నియంత్రించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. మాదక ద్రవ్యాల నియంత్రణకు 100 రోజుల కార్యచరణ ప్రణాళికను అమలు చేసేందుకు అధికారులు సమిష్టిగా కృషి చేయాలన్నారు. గంజాయి, మాదకద్రవ్యాలను సేవించే ప్రదేశాలపై ఆకస్మిక దాడులు, మాదకద్రవ్యాలను సేవించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఆయా ప్రాంతాలలో సిసి కెమెరాలను ఏర్పాటు చేసి నిరంతర నిఘా ఉంచాలన్నారు. గంజాయి, డ్రగ్స్, మాదక ద్రవ్యాలు వినియోగం వలన ఎదురయ్యే దుష్పలితాలు గురించి విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. ప్రతి పాఠశాల, కళాశాలలలో యాంటి నార్కోటిక్ క్లబ్‌లు ఏర్పాటు చేసేలా విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో డి%-%ఎడిక్షన్ సెంటర్ పనితీరును మరింత మెరుగు పరిచి సైకాలజిస్ట్‌ను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. గంజాయి, మత్తు పదార్థాల అమ్మకాలు, రవాణాపై ప్రత్యేక నిఘా పెట్టి కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. మాదకద్రవ్యాలను సరఫరా చేసే పెడ్లర్స్ ను గుర్తించి వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. మాదకద్రవ్యాలు సరఫరా చేసేవారు ఎంతటి వారైనా కేసులు నమోదు చేసేందుకు వెనకాడవద్దన్నారు. వ్యవసాయ క్షేత్రాలలో గంజాయి సాగు చేయకుండా వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించాలన్నారు. పోలీస్, రెవెన్యూ, విద్య, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, మండల స్థాయిలో బృందాలుగా ఏర్పడి గ్రామాలలోని పాఠశాలు కళాశాలల పరిసరాలలో బడ్డీ కొట్లు, దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేసి గంజాయి, మాదక ద్రవ్యాలను విక్రయించకుండా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా యంత్రాంగం ఎన్ని చర్యలు తీసుకుంటున్నప్పటికి జిల్లాను మాదకద్రవ్య రహితంగా తీర్చిదిద్దేందుకు ప్రజలు స్వచ్ఛంద సంస్థల సహకారం అవసరమన్నారు. ప్రతీ ఒక్కరూ మాదకద్రవ్యాల వినియోగాన్ని రూపుమాపేందుకు కంకణబద్దులు కావాలని కలెక్టర్ తెలిపారు.నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి. రాజశేఖర్ బాబు మాట్లాడుతూ జిల్లాలో గంజాయి మత్తు పద్దార్థలను సేవించే 136 హాట్‌స్పాట్‌లను గుర్తించడం జరిగిందన్నారు. ఆయా ప్రాంతాలలో సరైన విద్యుత్ సౌకర్యం లేక చీకటి ప్రదేశంగా ఉండడం కారణంగా అసాంఘీక కార్యకలాపాలు సాగించేందుకు అనువుగా ఉన్నాయన్నారు. అటువంటి ప్రదేశాలలో ముళ్ళపొందలు, గుబురు మొక్కలు, చెట్లను తొలగించి విద్యుత్ సౌకర్యం మెరుగు పరచడంతో పాటు సిసి కెమెరాలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. కమీషనరేట్ పరిధిలో 1900 సిసి కెమెరాలు ఏర్పాటు చేయగా వీటిలో 1300 కెమెరాలు మాత్రమే పనిచేస్తున్నాయన్నారు. సిసి కెమెరాలు పూర్తి స్థాయిలో పనిచేసేందుకు అవసరమైన విద్యుత్, ఇంటర్ నెట్ కనెక్షన్‌లను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. పాఠశాలలు కళాశాలతో పాటు సినిమా దియేటర్లు, బస్టాండ్, రైల్వే స్టేషన్‌లలో ప్రసార మాధ్యమాల ద్వారా అవగాహన కార్యక్రమాలను ప్రసారం చేసేందుకు చర్యలు తీసుకోవాలని, కళాజాతాల ద్వారా గ్రామాలలో సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించి ప్రజలను చైతన్యవంతులను చేయడం ద్వారా మాదక ద్రవ్యాల నియంత్రణలో మంచి ఫలితాలు సాధించే అవకాశం ఉంటుందని నగర పోలీస్ కమీషనర్ తెలిపారు. సమావేశంలో డిసిపిలు గౌతమి శాలి, కె.యం మహేశ్వరావు, కె. చక్రవర్తి, ఎసిపి కె. వెంకటేశ్వరరావు, జిల్లా రెవిన్యూ అధికారి వి. శ్రీనివాసరావు, విజయవాడ, తిరువూరు, నందిగామ ఆర్‌డివోలు బి.హెచ్ భవానిశంకర్, కె. మాధవి, ఎ. రవీంద్రరావు, నగర పాలక సంస్థ అడిషనల్ కమీషనర్ కె. మహేష్, విభిన్న ప్రతిభావంతులు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఎడి. వి. కామరాజు, డిఇవో యు వి. సుబ్బారావు, ఐసిడిఎస్ పిడి జి. ఉమాదేవి, జిల్లా క్షయ నివారణ అధికారి డా. జె. ఉషరాణి, ఎక్సైజ్ డిపిఇవో బి. శ్రీనాదుడు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి కె. నాగమణెమ్మ, ఉద్యాన శాఖ అధికారి బాలాజీ కుమార్, డిఎడిక్షన్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డా. స్వరాజ్యలక్ష్మి, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ఎస్ఎల్‌రాజు, ఆరవ రమేష్, డా. శంకర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# వీరభద్రవరం లో కృష్ణాష్టమి సందర్భంగా అన్నసంతర్పణ కార్యక్రమం యాదవ సంఘం ఆధ్వర్యంలో జరుపుకున్నారు



టి.నరసాపురం **ఆగస్టు 27 జనం రిపోర్టర్ :** ఏలూరు జిల్లా టి .నరసాపురం మండలం వీరభద్రవరం గ్రామంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు దాదాపు 2000 మందికి అన్నసంతర్పణ కార్యక్రమం జరుపుకున్నారు. యజ్ఞాలు హెూమాలు మహిళలచే భజన కార్యక్రమాలు చేశారు. గ్రామంలోని మూడు రోజులుగా ఈ కార్యక్రమాన్ని చేపడతారు. మూడవరోజు శ్రీ కృష్ణుడి ఊరేగింపు కార్యక్రమం జరుగుతుంది, గ్రామంలోని యాదవ సంఘం ఆధ్వర్యంలో ప్రతి ఏటా కూడా ఈ కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకుంటారు. శ్రీకృష్ణుడి వేషధారణ చిన్నపిల్లల ఆటపాటలు, యాదవ సంఘం గ్రామస్తులు కృష్ణుడికి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. శ్రీకృష్ణుడి అనుగ్రహంతో ప్రజల జీవితాలు సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటారు. ఉట్టు కొట్టే కార్యక్రమం మహిళలచే కోలాటం భజన కార్యక్రమాలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో, నర్ధాల నాగార్జున, శేషారావు, చిన్ని రాధాకృష్ణ, శీలం రాజు, గొట్టేటి అభి, రామరాజు, గురజాల అంజి, ఎర్ర గొర్రెల సుబ్బారావు, గ్రామ పెద్దలు గ్రామస్తులు యాదవ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# ప్రాణ సంకటంగా మారిన!! ఆర్ అండ్ బి రోడ్డు ను పట్టించుకోరా??

## - అడుగు లోతు గోతులు ఏర్పడ్డ పటించోకొని వైనం

## - అదమరిస్తే అనంత లోకాలకు



వి.ఆర్.పురం,**ఆగస్టు 27 జనం రిపోర్టర్ :** శబరి గోదారి వరదలు వచ్చి రెండు నెలలు గడిచిన వరద వలన ఏర్పడిన గోతులు మాత్రం పుడచ్చడం లేదు ఏర్పడిన గోతులకు వాహనాలు దారులకు ప్రాణ సంకటంగా ఏర్పడ్డాయి ఆదమరిస్తే గోతుల్లో వాహనాలు అదుపుతప్పి ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది అయిన సంభందిత శాఖ అధికారులు పట్టనట్లె వ్యవహరిస్తున్నారు. ఈ రహదారి ఆధారంగా నిత్యం పాపికొండల పర్యాటకులు, పంట పొలాల రైతులు, విద్యార్థులు స్కూల్ కి వెళ్ళే రహదారి. మండలం లోని రావాలంటే ఈ రహదారి గుండా మాత్రమే రావాలి, లేదంటే మరో దారి లేదు ఇటువంటి పరిస్థి నెలకొన్న తరుణంలో వేలకు వెలు జీతాలు తీసుకునే ఆర్ అండ్ బి శాఖ అధికారులకు మాత్రం ఎక్కడా కానరావడం లేదు. గతం ఇదే రోడ్డు పై అనేక ప్రమాదాలు యారిగాయి. ఇప్పటికైనా సంభందిత అధికారులు తక్షణమే చర్యలు తీసుకొని రోడ్లపై ఉన్న గోతులు, వరద కోతకు గుతైన పొడవాటి కాలవలు తలపించేలా గోతులు పుడ్చలని తఖానమే పూడ్చాలని మండల ప్రజలు ,వాహన చోదకులు, ముఖ్యంగా రైతులు కోరుతున్నారు.

# సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోగలరు..!!

## -ట్రైనీ కలెక్టర్ ఉమా హారతి ని కోరిన

## -వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్..!!



వికారాబాద్ జిల్లా **ఆగస్టు 27 జనం రిపోర్టర్ :** వికారాబాద్ పట్టణ మున్సిపల్ పరిధిలోని రైతు బజార్ వెనకాల ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పనులు నడుస్తున్న కారణంగా కూరగాయలు అమ్ముకునే రైతులకు రైతు బజార్ లోపల స్థలం లేకపోవడంతో రోడ్డు మీదకు వచ్చి కూరగాయలు అమ్ముకుంటున్నారు. దీనివల్ల కూరగాయలు అమ్మే వారికి, కొనుగోలు చేసే వారికి, అటుగా వెళ్లే వాహనదారులకు అనేక ఇబ్బందులు అవుతున్నాయని లివికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. స్పీకర్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ని ఆదేశించగా.. ఈరోజు ట్రైని కలెక్టర్ ఉమా హారతి స్థానిక మున్సిపల్ చైర్ పర్సన్ తో కలిసి వికారాబాద్ పట్టణంలోని రైతు బజార్ ను సందర్శించి అక్కడ ఉన్న సమస్యలను రైతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ట్రైనీ కలెక్టర్ ఉమా హారతి , చైర్ పర్సన్ పాత కూరగాయల మార్కెట్ ను కూడా సందర్శించారు. కూరగాయల మార్కెట్ మొత్తం బురద మయంగా మారిందని, ఈ సమస్యను కూడా వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని చైర్ పర్సన్ ట్రైనీ కలెక్టర్ ని కోరారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ జాకీర్ అహ్మద్, కౌన్సిలర్ శ్రీదేవి సదానంద్ రెడ్డి, నాయకులు సదానంద్ రెడ్డి, శానిటేషన్ ఇన్చార్జ్ ఎస్ఐ ఏసు, ఇంజనీర్ శ్రీనివాస్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# న్యాయ వ్యవస్థపై నమ్మకంతో పోరాడాం.. న్యాయం గెలిచింది

## -ప్రశ్నించినందుకే బీజేపీ కుట్రపూరితంగా కవితను అరెస్ట్ చేసింది

## -ఎమ్మెల్సీ కవితకు బెయిల్ రావడంపై రవీందర్ యాదవ్ హర్షం,,



శేరిలింగంపల్లి మండలం, **ఆగస్టు 277 జనం రిపోర్టర్ :** భారాస ఎమ్మెల్సీ కవితకు బెయిల్ రావడంతో ఆ పార్టీ సీనియర్ నేత రవీందర్ యాదవ్ హర్షం వ్యక్తం చేశారు. సుప్రీం కోర్టులో న్యాయం గెలిచిందన్నారు. బీజేపీ కుట్రలు చేసి కేంద్ర దర్యాప్తు సంస్థలను తమ ఆధీనంలో పెట్టుకున్నాయని ఆరోపించారు. ప్రశ్నించే ప్రతిపక్ష నేతలను ఈడీ, సీబీఐలతో బెదిరింపులకు పాల్పడుతున్నారన్నారు. తమకు న్యాయ వ్యవస్థపై నమ్మకం ఉందని, అత్యున్నత న్యాయ స్థానం దాన్ని మరోసారి నిరూపించిందని వెల్లడించారు. మంగళవారం సుప్రీం విచారణ అనంతరం ఢిల్లీలో మాట్లాడుతూ.. బెయిల్ లభించడంపై సంతోషం వ్యక్తం చేశారు. కడిగిన ముత్యంలా ఎమ్మెల్సీ కవిత అన్ని కేసుల నుంచి బయటకు వస్తారన్నారు. ఎమ్మెల్సీ కవిత మోదీని ఎదురొడ్డి నిలిచారని కొనియాడారు. అనారోగ్యం కారణంగా ఎన్నో ఇబ్బందులు ఉన్నా తట్టుకొని నిలబడ్డారన్నారు. లిక్కర్ స్కామ్ అని అన్యాయంగా ఇరికించే ప్రయత్నాలను చేశారన్నారు. ఇది రాజకీయ కక్ష సాధింపు చర్యగా అభివర్ణించారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు అనవసర రాద్ధాంతం చేస్తున్నాయన్నారు. కర్నాటక స్కాంలో ఉన్న తెలంగాణ కాంగ్రెస్ నేతల పై ఎందుకు బీజేపీ నేతలు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. వారిని ఎవరు కాపాడుతున్నారో ప్రజలందరికి తెలుసన్నారు. ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని సూచించారు. కేంద్ర మంత్రి బండి సంజయ్‌కు దమ్ము ఉంటే కాంగ్రెస్ నేతల స్కాంలపై సీబీఐ, ఈడీ విచారణను కోరాలని సవాల్ విసిరారు..

# హైడ్రా నీ కొనసాగించాలి.

## ఎన్ ఎచ్ అర్సి ఆధ్వర్యంలో కలెక్టర్ కు వినతి పత్రం.




హసన్ పర్తి మండలం **ఆగస్టు 277 జనం రిపోర్టర్ :** తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో కొనసాగుతున్న హైడ్రాను జిల్లాల్లో కూడా హైడ్రాను కొనసాగించాలని, జిల్లా కలెక్టర్ ను కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది,ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు చంద్రగిరి సునిల్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయానికి పూర్తి మద్దతు తెలుపుతూ, ఎన్ ఎచ్ ఆర్ సి కమిటీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ రోజు వరంగల్ జిల్లాలో కూడా హైడ్రాను తీసుక రావాలని హైడ్రాకు మద్దతుగా, జిల్లా కలెక్టర్ భవనంలో కలెక్టర్ ను కలిసి సంస్థ గురించి వివరించి,వరంగల్ జిల్లా లో జరిగే అవినీతి కబ్జా కోరుల మీద చర్యలు తీసుకోవాలని, అక్రమ



కట్టడాల నిర్మాణాలపై ఉక్కు పాదం తో చర్యలు తీసుకోవాలని,అలాగే ఇట్టి విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టి కి కూడా తీసుకుని వెళ్లి ,వరంగల్ జిల్లా సమస్యలను తీర్చాలని కోరారు.కార్యక్రమం లో ఎన్ ఎచ్ ఆర్సి వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు అశోక్ కుమార్,ఎన్ ఎచ్ సీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# జ్వరమొచ్చిందా? ఐతే జర భద్రం!!



నార్వల, **ఆగస్టు 277 జనం రిపోర్టర్ :** ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాల్లో డెంగ్యూ ఫీవర్ విజృంభిస్తోంది. ప్రతి 200 మందిలో 13 మందికి పాజిటివ్ వస్తోంది. దీంతో జ్వరం వస్తే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే డెంగ్యూ పరీక్షలు చేయించాలని వైద్యులు హెచ్చరిస్తున్నారు. లేదంటే 4-5 రోజుల్లోనే పరిస్థితి విషమించే ప్రమాదం ఉందంటున్నారు. డెంగ్యూకు కారణమైన టైగర్ దోమ నీటిలో పెరిగి, ఎక్కువగా పగటిపూట కుడుతుంది. చిన్నారులు వీటి బారినపడే అవకాశం ఎక్కువ కాబట్టి తల్లిదండ్రులు జాగ్రత్తలు వహించాలి.

## జాతీయ మానవ హక్కుల కమిషన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఇంజం సాంబశివరావు నియామకం...

### విదేశీ పర్యటనకు వెళ్లివచ్చిన పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు పూసల కృష్ణకు ఆత్మీయ సత్కారం...



రామగుండం **ఆగస్టు 277 జనం రిపోర్టర్ :** జాతీయ మానవ హక్కుల కమిటీ నేషనల్ చైర్మన్ స్వప్న ఎం ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీగా ఇంజం సాంబశివరావును నియమిస్తూ, జాతీయ మానవ హక్కుల కమిటీ నేషనల్ జనరల్ సెక్రెటరీ, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య నియామక ఉత్తర్వులను అందించారు. పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు పూసాల కృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి బూర్ల వంశీ ఆధ్వర్యంలో ముందుగా గోదావరిఖని పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో అనారోగ్యంతో బాధపడుతున్న ఆత్మీయులను పరామర్శించారు. "నల్ల వజ్ర కిరీట" బిరుదాంకితులు, జాతీయ మానవ హక్కుల కమిటీ ముఖ్య నాయకులు ఇంజం సాంబశివరావును పెద్దపల్లి జిల్లా నాయకులతో కలిసి సత్కరించారు, ఇటీవల విదేశీ పర్యటన ముగించుకుని విచ్చేసిన పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు పూసల కృష్ణకు ఆత్మీయ సత్కారం చేశారు. అనంతరం జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య మాట్లాడుతూ. జిల్లా ఉపాధ్యక్షులుగా, జోనల్ వైస్ చైర్మన్ గా జాతీయ మానవ హక్కుల కమిటీ సంస్థ బలోపేతం కోసం తీవ్రంగా కృషి చేస్తున్న సాంబశివరావు సేవలను గుర్తించి, రాష్ట్ర స్థాయిలో ఆర్గనైజింగ్ సెక్రెటరీ పదవిని ఇవ్వడం జరిగిందని తెలిపారు. బలమైన లీగల్ ప్రొసీజర్ తో, ప్రోటోకాల్ సిస్టంతో ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా ఉంటూ పేద ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తుందని అన్నారు. అవినీతి అక్రమాలకు తావు లేని సమాజం కోసం జాతీయ మానవ హక్కుల కమిటీ సంస్థ కృషి చేస్తుందని అన్నారు. భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరి మీద ఉందని అన్నారు. అన్నీ జిల్లా,మండల కమిటీల నియామకం తర్వాత కార్యాచరణ ప్రణాళికను ప్రకటిస్తామని తెలిపారు. రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా నియమితులైన ఇంజం సాంబశివరావు మాట్లాడుతూ జాతీయ మానవ హక్కుల కమిటీ జాతీయ, రాష్ట్ర నాయకుల ఆదేశాల మేరకు సంఘం బలోపేతం కోసం పనిచేస్తూ, పేద ప్రజల పక్షాన నిలబడుతామని అన్నారు. తనకు ఈ పదవి రావడానికి కృషి చేసిన రాష్ట్ర కమిటీ, జిల్లా కమిటీల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు కుమార్ యాదవ్, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు పూసాల కృష్ణ, ప్రధాన కార్యదర్శి బూర్ల వంశీ, రాష్ట్ర కమిటీ సభ్యులు చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి రమేష్, రామగుండం మండలం అధ్యక్షులు ఏల్పుల ప్రదీప్, రామగిరి మండల అధ్యక్షులు శ్రీనివాస్, సామాజిక ఉద్యమకారులు శీలం శ్రీనివాస్, డాక్టర్ నంబయ్య తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశంలో పాల్గొన్న దద్దాల



కనిగిరి **ఆగస్టు 277 జనం రిపోర్టర్ :** హనుమంతునిపాడు మండలం నారాయపల్లి గ్రామానికి చెందిన కేతనబోయిన కాశయ్య నూతన గృహప్రవేశం కార్యక్రమం మంగళవారం జరిగింది.సందర్భంగా ఏర్పాటు చేసిన సత్యనారాయణ వ్రతంలో కనిగిరినియోజకవర్గం వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ పాల్గొని వారి కుటుంబానికి శుభాకాంక్షలు తెలిపారు.కాశయ్య కుటుంబ సభ్యులతోపాటు ఆ గ్రామ వైసీపీ నాయకులు దద్దాలనారాయణ యాదవ్ కు ఘనస్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో మండలపార్టీ కన్వీనర్ మాజీ సింగల్ విండో ప్రెసిడెంట్ యక్కంటి శ్రీనివాస రెడ్డి, మండల బిసీ నాయకులు మద్ది తిరుపతయ్య,, గాయం వినయ్ కుమార్ రెడ్డి,హనుమంతాపురం సర్పంచ్ మధు, చింతం శ్రీను, సర్పంచ్ స్వర్ణ ఏడుకొండలు పాల్గొన్నారు

## తాండూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో అన్నదాన కార్యక్రమంను ప్రారంభించిన తాండూర్ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి..!!




వికారాబాద్ జిల్లా **ఆగస్టు 277 జనం రిపోర్టర్ :** తాండూరు ప్రభుత్వ హాస్పిటల్ కు వచ్చే రోగులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రతి రోజు అల్పాహారం అందిస్తూ 06 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా అన్నదాన కార్యక్రమం ప్రారంభించినా తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఏర్పాటుఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమం లో పాల్గొని ప్రతి రోజు రోగులకు అల్పాహారం అందిస్తున్న నజీర్ ని అభినందించిన ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి . అనంతరం నగరేశ్వర దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి భక్తులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## ఆర్జీవన్ పర్సనల్ జిఎం గారికి తెలంగాణ కాంట్రాక్ట్ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్



**ఆగస్టు 277 జనం రిపోర్టర్ :** సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల సమస్యల పైన వినతి పత్రం ఇవ్వడం జరిగింది సింగరేణి వ్యాప్తంగా సింగరేణి ఏరియా హాస్పిటల్ లో పనిచేస్తున్నటువంటి వార్డు బాయ్స్ ని తొలగించిన విషయం అందరికీ తెలిసిందే వారి స్థానములో పర్మినెంట్ కార్మికులు వార్డు బాయ్స్ గా పనిచేస్తున్న మా కార్మికులు కోవేట్ సమయంలో కష్టపడ్డ వార్డ్ బాయ్స్ ని తొలగించడం బాధాకరం ప్రాణాలకు తెగించి కరోనా సమయంలో చనిపోయినా వారిని కుటుంబాలు రాకున్నా వీరే దహన సంస్కారాలు చేయడం ఒక కుటుంబం సభ్యుల వాలే పర్మినెట్ కార్మికుల కుటుంబాలు రాకపోయినా అన్ని తానేయి చేసారు ఈరొజు ఉద్యోగం లేక ఉపాధి కోల్పోయి కుటుంబాలు రోడ్డుయినా ఉన్నాయి గత సంవత్సరం నుండి వీరి కోసం తెలంగాణ కాంట్రాక్టు కార్మిక సంఘం పోరాటం చేస్తూనే ఉంది జిఎంలకు రిప్రిటేషన్ చేసినా కానీ పట్టించుకోవడం లేదు పెద్దలు గౌరవనీయులు సింగరేణి సి అండ్ ఎండి బలరాం సార్ వీరి కోసం ఒక సారి ఆలోచించి వీరికి ఉపాధి చూయించాలని లో ఉన్న సెక్యూరిటీ సిబ్బంది కలిలను వారి స్థానంలో వీరికి అవకాశం కల్పించాలని..చెప్పిన బయటివారిని తీసుకుంటున్నారు సంఘం ప్రతిపాదించినప్పటి నుండి ఇప్పటివరకు బయటివారిని 25 నుండి 30 మందిని ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బందిని నియమించుకున్నారు అధికారులు పట్టించుకోవడం లేదు అవకాశం మీరు కల్పించాలని తెలంగాణ కాంట్రాక్టు కార్మిక సంఘం అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్ ఈ కార్యక్రమంలో దుబ్బ అనిల్ రామకృష్ణ తదిత తదితరులు పాల్గొన్నారు

## అర్జీ -1 పర్సనల్ జిఎం కి కాంట్రాక్టు కార్మికుల సమస్యల పైన వినతి పత్రం అందజేసిన కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్....

రామగుండం **ఆగస్టు 277 జనం రిపోర్టర్ :** అర్జీ -1 పర్సనల్ జిఎం కి తెలంగాణ కాంట్రాక్ట్ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్ సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల సమస్యల పైన వినతి పత్రం ఇవ్వడం జరిగింది. సింగరేణి వ్యాప్తంగా సింగరేణి ఏరియా హాస్పిటల్ లో పనిచేస్తున్నటువంటి వార్డు బాయ్స్ ని తొలగించిన విషయం అందరికీ తెలిసిందే, వారి స్థానములో పర్మినెంట్ కార్మికులు వార్డు బాయ్స్ గా పనిచేస్తున్న కార్మికులు కొవిడ్ సమయంలో కష్టపడ్డ వార్డ్ బాయ్స్ ని తొలగించడం బాధాకరం ప్రాణాలకు తెగించి ,కరోనా సమయంలో చనిపోయినా వారి కుటుంబాలు రాకున్నా వీరే దహన సంస్కారాలు చేయడం ఒక కుటుంబం సభ్యుల లాగ,పర్మెంట్ కార్మికుల కుటుంబాలు రాకపోయినా అన్ని తానే అయి దహన సంస్కారలు చేసారు. ఈరొజు ఉద్యోగం లేక ఉపాధి కోల్పోయి కుటుంబాలు రోడ్డునా పడ్డాయి గత సంవత్సరం నుండి వీరి కోసం తెలంగాణ కాంట్రాక్టు కార్మిక సంఘం పోరాటం చేస్తూనే ఉంది, జిఎంలకు రిప్రిటేషన్ చేసినా కానీ పట్టించుకోవడం లేదు ,పెద్దలు సింగరేణి సి అండ్ ఎండి బలరాం నాయక్ వీరి కోసం ఒక సారి ఆలోచించి, వీరికి ఉపాధి చూపించాలని అర్జీ -1 లో ఉన్న సెక్యూరిటీ సిబ్బంది కాళీ అయిన వారి స్థానంలో వీరికి అవకాశం కల్పించాలని, వారి స్థానంలో బయటికి అవకాశం కల్పిస్తూ, మేము చెప్పిన బయటివారిని తీసుకుంటున్నారు. సంఘం ప్రతిపాదించినప్పటి నుండి ఇప్పటివరకు బయటివారిని 25 నుండి 30 మందిని ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బందిని నియమించుకున్నారు. అధికారులు పట్టించుకోవడం లేదు. మీరైనా ఈ అవకాశం అవకాశం కల్పించాలని తెలంగాణ కాంట్రాక్టు కార్మిక సంఘం అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్ వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దుబ్బ అనిల్, రామకృష్ణ ,తదిత తదితరులు పాల్గొన్నారు.

## సారా బట్టిపై పోలీసులు దాడి..



కాకినాడ జిల్లా జగ్గంపేట **ఆగస్టు 277 జనం రిపోర్టర్ :** కాకినాడ జిల్లా జగ్గంపేట మండలం జె.కొత్తూరు గ్రామ శివారున నిర్వహిస్తున్న సారా బట్టిపై పోలీసులు దాడులు నిర్వహించారు... అక్రమంగా సారా బట్టి నిర్వహిస్తున్నట్లు జగ్గంపేట ఎస్సై టి. రఘునాధరావుకు వచ్చిన సమాచారం మేరకు మంగళవారం తెల్లవారుజామున ఎస్సై తన సిబ్బందితో దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 600 లీటర్ల బెల్లపు ఉటను ధ్వంసం చేయడం జరిగిందని ఎస్ఐ తెలిపారు. అదేవిధంగా అక్రమంగా సారా తయారీకి పాల్పడుతున్న కేసు బోయిన వీర్రాజు అనే వ్యక్తిని అదుపులోకి తీసుకొని అతని వద్ద నుంచి 20 లీటర్ల సారా స్వాధీనం చేసుకొని,కేసు నమోదు చేశామన్నారు. అతన్ని కోర్టుకు హాజరు పరుస్తామన్నారు.

## అక్రమ మద్యం అమ్ముతున్న వ్యక్తి అరెస్ట్...



కాకినాడ జిల్లా, జగ్గంపేట, **ఆగస్టు 277 జనం రిపోర్టర్ :** కాకినాడ జిల్లా జగ్గంపేట మండలం రామవరం గ్రామంలోని ఒక పాన్ షాప్ లో అక్రమంగా మద్యం అమ్ముతున్నట్లు జగ్గంపేట ఎస్సై టి. రఘునాధరావుకు వచ్చిన సమాచారం మేరకు ఎస్ఐ సిబ్బందితో దాడులు నిర్వహించారు. ఈ యొక్క దాడుల్లో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న షాపు యజమాని రామవరం గ్రామానికి చెందిన మాదాసు సత్యనారాయణ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకుని, అతని వద్ద నుంచి 11 క్వార్టర్ బాటిల్స్ స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై రఘునాధ రావు తెలిపారు. అతనిపై కేసు నమోదు చేయడం జరిగిందని, కోర్టుకు హాజరు పరచడం జరుగుతుందన్నారు.

## కాంట్రాక్టు కార్మికుల కడుపులు కొట్టి కానుకలు ఇస్తున్న కాంగ్రెస్....

### -వేతనాలు పెంచలేని ప్రభుత్వం దానధర్మాలకు మాత్రం జెట్ స్పీడ్ తో ముందుకు వెళుతున్నది...

### -ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఐఎఫ్టియు....



రామగుండం **ఆగస్టు 277 జనం రిపోర్టర్ :** కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల పొట్టలు కొట్టి ప్రతి చోటా కానుకలు బహుమతులు ఇస్తున్నది. మెడికల్ కాలేజీల పేరిట గెస్ట్ హౌస్ ల పేరిట, పోలీస్ స్టేషన్ల పేరిట, కమిషనరేట్ల పేరిట, సీసీ కెమెరాల పేరిట, హైదరాబాదు హుస్సేన్ సాగర్ లో పూడిక తీయడానికి కూడా సింగరేణి నిధులను వాడుకుంటూ, సింగరేణి ప్రాంతాన్ని మాత్రం బొందల గడ్డ గా మారుస్తూ వాతావరణ కాలుష్యాన్ని పెంచుతున్నది. చాలీచాలని వేతనాలతో అత్యంత దుర్భర జీవితాలు గడుపుతున్న సింగరేణి కాంట్రాక్టు కార్మికులు వేతనాల పెంపు లేక అల్లాడుతున్నారు. వేతనాలు పెంచలేని కాంగ్రెస్ ప్రభుత్వం కానుకల పేట మాత్రం విచ్చలవిడిగా సింగరేణి సొమ్మును దుబారా చేస్తున్నది. భూ గర్భంలో రాకాసి బొగ్గు గనులో తమ ప్రాణాలను పణంగా పెట్టి రక్తాన్ని చెమటగా మలచి, దేశానికి వెలుగులు పంచుతున్న గని కార్మికుల కష్టమే నేడు కాంగ్రెస్ ప్రభుత్వం తన గుత్తాసొమ్ముగా విద్యార్థులకు పంచిపెట్టిన కానుక, కాంగ్రెస్ ప్రభుత్వ ప్రతినిధులు మాట్లాడకపోవడం కోల్ బెల్ట్ ప్రాంతం పట్ల వివక్ష తప్ప మరొకటి కాదు. వచ్చే పెన్షన్ చిల్లర డబ్బుల సరిపోక కుటుంబ పోషణ కోసం అడ్డ మీద కూలీలుగా కొందరు మారితే, మరి కొందరు భిక్షాటన చేస్తూ నిలువ నీడ లేక బస్ స్టాండ్, రైల్వే స్టేషన్లో దర్శనం ఇస్తున్నారు. అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా అడుగులు వేసిన సింగరేణికి రావాల్సిన బకాయిలు రాక ప్రభుత్వాలు ఇవ్వక ఖజానా ఖాళీ అయి కార్మిక ప్రాంతాలు, కనీస అభివృద్ధికి నోచుకోక సంస్థ నేల చూపులు చూస్తుంది. గనిలో విధులు నిర్వహించే గని కార్మికుల తమ రక్తపు బొట్టు చూడని రోజులు లేవంటే అవునక తప్పదు.అసెంబ్లీలో ఎమ్మెల్యేలు మాట్లాడినప్పటికీ ప్రభుత్వం ఇంతవరకు వేతనాల పెంపు కోసం ఎలాంటి చర్యలు తీసుకోలేదు. గౌరవ మినిమం వేజ్ బోర్డు చైర్మన్ జనక్ ప్రసాద్ కి వేతనాల పెంపు విషయంలో మంత్రి శ్రీధర్ బాబు సూచించినప్పటికీ ఇలాంటి చర్యలు తీసుకోలేదు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు జీతాలు పెంచడానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం అని ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఐఎఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల రమేష్ తెలిపారు.

## బీఆర్ఎస్, బిజెపి పార్టీల కుమ్మక్కుతోనే కవితకు బెయిల్

### విసం సురేందర్ రెడ్డి



హసన్ పర్తి మండలం **ఆగస్టు 277 జనం రిపోర్టర్ :** బీఆర్ఎస్ కేంద్రంలోని బిజెపి పెద్దలతో కుమ్మక్కు కావడం వల్లే ఢిల్లీ లిక్కర్ కేసులో తిహార్ జైల్లో ఉన్న ఎమ్మెల్సీ కవితకు బెయిల్ లభించిందని మాజీ వరంగల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ %ఒ మాజీ జిల్లా అధ్యక్షులు వీసం సురేందర్ రెడ్డి ఆరోపించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావు కలిసి బిజెపి పెద్దలతో కుమ్మక్కయ్యారని, దీంతో 163 రోజులపాటు తీహార్ జైల్లో ఉన్న కవితకు బెయిల్ మంజూరు అయిందని మండిపడ్డారు. తరచూ కేటీఆర్, హరీష్ రావు ఢిల్లీ వెళ్తూ ప్రధానమంత్రి మోడీ హోం శాఖ మంత్రి అమిత్ షా, బిజెపి పెద్దలను కలుస్తూ కాళ్ళ వేళ్ళపై పడ్డారని ఆరోపించారు. బీఆర్ఎస్ ను బిజెపికి తాకట్టు పెట్టారని, ఈ విషయము ప్రజలందరికీ అర్థమైందని పేర్కొన్నారు. మొన్నటి వరకు బిజెపి బీఆర్ఎస్ చీకటి ఒప్పందాలతో కాంగ్రెస్ ను దెబ్బతీయాలని చూశారని ధ్వజమె త్తారు. ఈ వ్యూహరచన అమలు కాలేదని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో టిఆర్ఎస్, బీజేపీ కుమ్మక్కు అయ్యి బిజెపికి బిఆర్ఎస్ దాసోహం అయిందని, అందుకే వారి ఓట్లన్నీ బిజెపికి వేయించారని, కవితకు బెయిల్ కోసమే ఇలా చేశారని ఆరోపించారు. హరిశ్, కేటిఆర్ లు ఢిల్లీలో బీజేపీ నేతల చుట్టూ తిరుగుతూ ఆపద మొక్కులు మొక్కారనీ పేర్కొన్నారు. బిజెపి నేతల ఇండ్ల చుట్టూ తిరిగి కాళ్ళ మీద పడి కవితకు బెయిల్ తెచ్చుకు న్నారనీ, బీఆర్ఎస్ ను ఢిల్లీ పెద్దల వద్ద తాకట్టు పెట్టారని తెలిపారు.ఈ విషయాలన్నింటినీ తెలంగాణ ప్రజలు అర్థం చేసుకోవాలని, బీజేపీ, బిఆర్ఎస్ లు కుమ్మక్కు రాజకీయాలు బయట పడ్డాయని విమర్శించారు. ప్రజలు బీఆర్ఎస్, బిజెపి ట్రాప్ లో పడ కుండా ఉండాలని సూచించారు. బీజేపీ లో బిఆర్ఎస్ విలీన ప్రక్రియ మొదలు అవుతుందనీ, ఇంకా బిజెపిలో బిఆర్ఎస్ విలీనం ఒక్కటే మిగిలిందనీ పేర్కొన్నారు. ప్రజలు వీటన్నిటిని గమనిస్తూ అప్రమత్తంగా ఉండాలని ఆ రెండు పార్టీల వలలో చిక్కుకోవద్దని వీసం సురేందర్ రెడ్డి సూచించారు.

## విజ్ఞాన్స్‌లో వైభవంగా ఉట్టి ఉత్సవ వేడుకలు.



పొన్నూరు **ఆగస్టు 277 జనం రిపోర్టర్ :** చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో శ్రీకృష్ణాష్టమి వేడుకలను పురస్కరించుకుని ఉట్టి ఉత్సవాలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య మాట్లాడుతూ ఆనందం ఎక్కడ ఉంటుందో చిన్ని కృష్ణుడు అక్కడ ఉంటారని పేర్కొన్నారు. విద్యార్థులందరూ నిత్యం సంతోషంగా ఉంటూ చక్కగా చదువుకోవాలన్నారు. ఉట్టి ఉత్సవం ఐక్యతకు, సమష్టి తత్వానికి ప్రతీక అని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఉట్టి ఉత్సవంలో పాల్గొని ఉట్టిని పగలగొట్టారు. ఎంతో ఎత్తున ఉండే ఉట్టిని పగలగొట్టడం ద్వారా సమష్టి కృషితో ఏదైనా సాధించొచ్చనే విషయాన్ని తెలుపుతుందన్నారు. జీవితంలో ప్రతి విజయానికి సమష్టి కృషి ఎంతో అవసరమని వెల్లడించారు. ఇప్పటి నుంచే విద్యార్థులు నలుగురితో కలిసి మెలిసి పనిచేయడాన్ని అలవాటు చేసుకోవాలని సూచించారు. కృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా నిర్వహించిన ఉట్టి ఉత్సవం ఆద్యంతం ఉల్లాసాన్ని నింపింది. దాదాపు 50 జట్లు ఈ ఉట్టి ఉత్సవంలో పాల్గొన్నాయి. ఒక్కో జట్టులో 12 మంది చొప్పున ప్రాతినిధ్యం వహించి ఉట్టిని కొట్టే వేడుకల్లో పాలుపంచుకున్నారు. 12 మంది పిరమిడ్‌లా ఏర్పడి ఉట్టిని పగులగొట్టిన వైనం అబ్బురపరిచింది. యూనివర్సిటీ ప్రాంగణమంతా పండుగ వాతావరణం నెలకొంది. విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు ఆకట్టుకోవడంతో పాటు విదేశీ విద్యార్థులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అనంతరం తక్కువ సమయంలో ఉట్టిని పగులగొట్టిన మొదటి మూడు టీమ్‌లకు నగదు బహుమతులతో పాటు ప్రశంసా పత్రాలను అందజేసారు. కార్యక్రమంలో ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీ కవితబెయిలు మంజూరు, సంబరాల్లో బి ఆర్ ఎస్ నాయకులు..!!

### వికారాబాద్ జిల్లా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్..!!




వికారాబాద్ జిల్లా **ఆగస్టు 277 జనం రిపోర్టర్ :** అక్రమంగా పెట్టిన కేసులో బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితక్కకి సర్వోన్నత న్యాయస్థానం బెయిలు మంజూరు చేయడంతో ఈరోజు వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ నివాసానికి చేరుకున్న బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు ఆయనకి స్వీట్లు తినిపించి సంబరాలు చేసుకున్నారు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ కూడా అందరికి స్వీట్లు తినిపించి సంతోషాన్ని వ్యక్తం చేసారు.

## ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పురస్కారం కోసం ఆగస్టు 31 లోపు దరఖాస్తుల సమర్పణ....

### – జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్....



రామగుండం **ఆగస్టు 277 జనం రిపోర్టర్ :** ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ కొరకు ఆసక్తి గల బాల, బాలికలు తమ దరఖాస్తులను ఆగస్టు 31 లోగా సమర్పించాలని, జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ తరపున ఇవ్వనున్న ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పురస్కర జాతీయ అవార్డులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని, 2024-25 సంవత్సరానికి సంబంధించి అందించనున్న రాష్ట్రీయ బాల పురస్కార్ అవార్డులకు ఆగస్టు 31 లోగా ఆన్లైన్ లో దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు.18 సంవత్సరాల లోపు బాల, బాలికలు ఆవిష్కరణ, సృజనాత్మక, సామాజిక సేవ పర్యావరణం, క్రీడలు, కళలు, సంస్కృతి సైన్స్ టెక్నాలజీ, ఇతర రంగాల్లో ప్రతిభ చూపిన బాలల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని, ఆసక్తి, అర్హత గలవారు ఆగస్టు 31 లోపు ఆన్ లైన్ వెబ్ సైట్ లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా సంక్షేమ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## సేవకు ప్రతిరూపం మదర్ థెరీసా జీవితం - ఒమ్మి రఘురామ్

### వివేకానంద స్కూల్లో జయంతి వేడుకలు



కాకినాడ జిల్లా జగ్గంపేట **ఆగస్టు 277 జనం రిపోర్టర్ :** ఈ భూమి మీద జీవించిన అరుదైన, మహోన్నతమైన మరుపురాని వ్యక్తి మదర్ థెరీసా అని,తన జీవిత కాలమంతా ప్రజా సేవకే అంకితమైన వ్యక్తి అని ఆ మహాతల్లి గురించి ఎంత చెప్పినా తక్కువే అని వివేకానంద విద్యా సంస్థల ప్రిన్సిపాల్ అండ్ కరెస్పాండెంట్ ఒమ్మి రఘురామ్ అన్నారు. ఆగస్టు 26 మదర్ థెరీసా పుట్టిన రోజు పురస్కరించుకొని ఈరోజు జగ్గంపేట వివేకానంద విద్యా సంస్థల్లో వేడుకలు నిర్వహించారు. ముందుగా ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. 1910లో పుట్టిన ఆమె 1977 సెప్టెంబర్ 5న ఈ లోకాన్ని వీడారని ఒమ్మి రఘురామ్ అన్నారు. తన జీవిత కాలంలో ఎన్నో మైలురాళ్లు ఉన్నాయని.లెక్కలేనన్ని అవార్డులు, పురస్కారాలు మదర్ థెరీసా అందుకున్నారన్నారు. ఆమె పూర్తి పేరు ఆగ్నీస్ గోక్షా బొజాక్షువా అని,మదర్ థెరీసా స్వస్థలం ఆల్బేనియా దేశం అని, రోమన్ కాథలిక్ సన్యాసిని అని, భారతదేశ పౌరసత్వం పొంది మిషనరీస్ ఆఫ్ ఛారిటీని కోల్ కతాలో ఏర్పాటు చేసిందని.తన సేవల ద్వారా గుర్తింపు పొందిందని. ఈ చారిటీని 1950లో స్థాపించిందని అన్నారు. 45 సంవత్సరాల పాటు మిషనరీస్ ఆఫ్ ఛారిటీని భారత దేశంలో, ప్రపంచంలోని ఇతర దేశాలలో వ్యాపించేలా మార్గదర్శకత్వం వహిస్తూ, పేదలకు, రోగ గ్రస్తులకూ, అనాథలకూ, మరణశయ్యపై ఉన్నవారికీ పరి చర్యలు చేసి సేవకు ప్రతిరూపంగా మదర్ థెరీసా నిలిచారు అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రతి రోజు ఇండ్ల నుంచి చెత్త సేకరణ చేయాలి.....

-ఉపాధి హామీ పథకం ద్వారా రోడ్డు మరమ్మతుకు చర్యలు...

-విద్యా ప్రమాణాలు పెంపు దిశగా ప్రత్యేక కార్యాచరణ అమలు....

-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష....



రామగుండం **ఆగస్టు 277 జనం రిపోర్టర్ :** ప్రతి రోజు గ్రామాలలో ఇండ్ల నుంచి చెత్త సేకరణ చేయాలని , పారిశుధ్య నిర్వహణ పట్ల అధిక ప్రాధాన్యత కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు .మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగిరి మండలం కల్వ చర్ల గ్రామంలో విస్తృతంగా పర్యటించారు. కల్వ చర్ల గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పంచాయతీ రోడ్లు పరిశీలించిన కలెక్టర్ అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ. గ్రామాలలో పారిశుధ్య నిర్వహణ కట్టుదిట్టంగా చేపట్టాలని, ప్రతిరోజు ప్రతి వార్డు, గ్రామంలోని ఇండ్ల నుంచి తప్పనిసరిగా చెత్త సేకరించాలని, తడి చెత్త పొడి చెత్త వేరు చేసి సెగ్రిగేషన్ షెడ్ ద్వారా ఎరువుల తయారీకి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. గ్రామంలో త్రాగునీటి సరఫరా నాణ్యత పట్ల అప్రమత్తంగా ఉండాలని, రెగ్యులర్ గా నాణ్యత పరీక్షలు నిర్వహించాలని అన్నారు. గ్రామంలో రెగ్యులర్ గా దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని, ఫాగ్గింగ్ నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు .గ్రామంలోని ఆలయ సమీపంలో రోడ్డు పరిస్థితి గమనించిన కలెక్టర్ ఉపాధి హామీ పథకం కింద ఈ రోడ్డు పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రామంలోని పాఠశాలల్లోని విద్యార్థుల విద్యా ప్రమాణాలు పరీక్షించిన కలెక్టర్, ప్రతి విద్యార్థి యొక్క ప్రాథమిక ప్రమాణాలు పెంపొందించే దిశగా ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులకు సూచించారు.అనంతరం జిల్లా కలెక్టర్ రామగుండం లోని సోషల్ వెల్ఫేర్ గురుకుల బాలికల పాఠశాలను తనిఖీ చేసి గురుకులాల్లో వచ్చిన సమయం మార్పుల గురించి విద్యార్థినుల అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. గురుకుల పరిసరాల పరిశుభ్రత పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ప్రతి ఒక్క విద్యార్థి ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట రామగిరి మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి.శైలజ రాణి, మండల పంచాయతీ అధికారి రమేష్, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఈ.మాధవి, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## అజీజ్ నగర్ ఆటో కార్మికులు సిఐటియులో చేరిక...

సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్..!!



వికారాబాద్ జిల్లా **ఆగస్టు 277 జనం రిపోర్టర్ :** మొయినాబాద్ ( జగన్ న్యూస్ ) మొయినాబాద్ మండల పరిధిలోని అజీజ్ నగర్ ఆటో కార్మికులు సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ ఆధ్వర్యంలో చేరారు ఈ సందర్భంగా జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ మాట్లాడుతూ మొయినాబాద్ మండల కేంద్రంలోని అజీజ్ నగర్ ఆటో స్టాండ్ కార్మికులు సీఐటీయూలో చేరడం శుభ పరిణామమని ఆటో కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎన్నికల హామీలో భాగంగా ఆటో కార్మికులకు ప్రకటించిన డబ్బులను వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం వల్ల అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని వారి కుటుంబ పోషణ భారంగా మారిందని ప్రభుత్వం వెంటనే ఆటో కార్మికులను ఆదుకోవాలని ఎన్నికల హామీలను నిలబెట్టుకోవాలని అన్నారు యేసు.చెన్నయ్య. బాబు. విక్రమ్. రవి.రాజేందర్. మహేందర్. చిన్న రవీందర్. సాయి.ఉస్మాన్.కృష్ణ. మోబిన్. ఇస్మాయిల్. హైమద్.నరసింహ.సూరి. జగ్గు. వినోద్. పెంటయ్య. శ్రీరాములు. మోయిన్ హుస్సేన్. వెంకటేష్.. డి రవి.కే అనిల్ సిఐటియు లో చేరారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ప్రవీణ్ కుమార్ భవన నిర్మాణ కార్మిక సంఘం మొయినాబాద్ మండల అధ్యక్షులు ముంజ గళ్ళ ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.

## వీధి కుక్కలను నియంత్రించలేని అధికారులు.

-కుక్కల దాడిలో గాయపడుతున్న ప్రజలు.

-ప్రభుత్వ ఆదేశాలు భేఖాతార్.



పొన్నూరు **ఆగస్టు 277 జనం రిపోర్టర్ :** వీధి కుక్కలు బెడదను మరియు కుక్క కాటు నివారణ సంబంధించి పదమూడేళ్ల నుండి ఉన్న నియమాలు అనుసరించటంలో అధికారులు లోపభూయిష్టముగా ఉన్న కారణముగా మరియు అధికారుల అలసత్వముతో కూడిన నిర్లక్షంగా వ్యవహరించటం వలన, అన్యాయముగా పసిపిల్లలు, ముసలివారు గాయాలపాలై హాస్పిటల్స్ లో చికిత్సలు కొరకు, మరికొంతమంది ప్రాణాపాయస్థితిలో ఇబ్బంది పడుతున్నవారు రోజు వార్త పత్రికల్లో గమనిస్తున్నాము. మునిసిపల్ మరియు పంచాయత్ అధికారుల పబ్లిక్ నుండి వచ్చు కంప్లైంట్లు కారణముగా చూపుతూ వారి విధి నిర్వహణలో నిబంధనలకు అనుగుణముగా వ్యవహరించి పతనము మరియు గ్రామా ప్రజల ఆరోగ్యాలకు భరోసా కల్పించే విధముగా చేయవలసిన రోజు వారి కార్యక్రమాలను విస్మరించి, వీధి శునకాలకు కుటుంబనియంత్రణ ఆపరేషన్లు మరియు రేబిస్ వ్యాధి నిర్మూలన వాక్సిన్లు విధిగా నిర్వహించమని రాష్ట్ర ప్రభుత్వమూ సంబంధిత మునిసిపల్ మరియు పంచాయత్ రాజ్ డిపార్ట్మెంట్ వారు సమయానుగుణముగా గవర్నమెంట్ ఆర్డర్లుతో నియమనిబంధనలు ఆయా శాఖల అధికారులకు వారి లిమిట్స్ లేదా జ్యూరిస్డిక్షన్లో సక్రమముగా అమలు పర్చమని ఆదేశాలు నిరంతరమూ జారీచేస్తున్న కూడా వాటిని అమలు పర్చటంలో ఆసక్తి కనపర్చకపోవటం ప్రజలకు రక్షణకు విగాతము కలిగే విధముగా అధికారుల వ్యవహారాసరలి ఉన్నది. కుక్కకాట్లు బారినపడి ఇబ్బంది పడుతున్న ప్రజలకు కంటితుడుపు చర్యలో భాగముగా వీధి కుక్కలను ప్రైవేట్ వ్యక్తులతో క్రూరముగా పట్టించి విషపు ఇంజక్షన్లు ద్వారా చంపించటము మరియు దూర ప్రాంతాలకు తరలించటంతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేయుచు, ప్రభుత్వ అధికారులుగ వ్యవహరిస్తూ నిబంధనలకు మరియు చట్ట వ్యతిరేక కార్యక్రమలు ప్రోత్సహిస్తూ ప్రజలకు భద్రతా మరియు రక్షన కల్పించటంలో విఫలము చెంది ఉన్నారు. ఇకనైనా నిబంధనలకు అనుగుణముగా మరియు సుప్రీమ్ కోర్ట్ ఆదేశాలను బాధ్యతగా అమలుపరచవలసిందిగా అధికారులను కోరుచున్నాము.

## ప్రకృతి వ్యవసాయం పై శిక్షణ కార్యక్రమం



కాకినాడ జిల్లా జగ్గంపేట **ఆగస్టు 277 జనం రిపోర్టర్ :** కాకినాడ ప్రకృతి వ్యవసాయ డిస్ట్రిక్ట్ ప్రాజెక్ట్ మేనేజర్ . ఏలియాజర్ ఆధ్వర్యంలో జగ్గంపేట వెలుగు ఆఫీసు నందు ఏ డి ఏ లకు ఏవో లకు వి ఏ ఏ లకు విహెచ్ఎ లకు ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి ప్రకృతి వ్యవసాయంపై వర్క్ షాప్ నిర్వహించడం జరిగింది. 365రోజులు పచ్చదనం, జీవవైవిధ్యం, పంట వైవిధ్యం, వ్యవసాయంలో పశువుల అనుసంధానం, జీవ ఉత్ప్రేరకాలు వాడకం, దేశి విత్తనాల వాడకం , మల్చింగ్ గురించి వివరించడం జరిగింది. పి ఎం డి ఎస్, ఆర్డీఎస్ ఎటిఎం, ఏ గ్రేడ్, సూర్య మండలం, మోడల్స్ గురించి వివరించడం జరిగింది.ఘన జీవామృతం, ద్రవ జీవామృతం, బీజామృతం, పంచగవ్య, పుల్లటి మజ్జిగ, కోడిగుడ్లు నిమ్మరసం ద్రావణం గురించి వివరించడం జరిగింది. సాయిల్ మేనేజ్మెంట్ వాటర్ మేనేజ్మెంట్ గురించి వివరించడం జరిగింది. ఓన్ ఫీల్డ్, ఓన్ సీడ్, ఓన్ మార్కెటింగ్, ఓన్ లోన్ గురించి వివరించడం జరిగింది. శాశ్వత ద్రవ జీవామృతం ట్యాంకులను గురించి వివరించడం జరిగింది. వరిలో బ్లాక్ రైస్,రెడ్ రైస్, బ్రౌన్ రైస్ లను మిళితం చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట ఏ డి ఏ గంగాధర్, ఏవో రెడ్ల శ్రీరామ్, వి ఏ ఏ లు విహెచ్ఎ లు ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి హాజరు కావడం జరిగింది.

# శాంతియుత వాతావరణం లో పండుగలు జరుపుకోవాలి....బిసీపీ ఎం.శ్రీనివాస్

-మత సామరస్యానికి ప్రతీకగా నిలవాలి....

-సోషల్ మీడియాలో వచ్చే అసత్య ప్రచారాలపై స్పందించవద్దు...

-వినాయక విగ్రహాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి...

-రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్....






రామగుండం **ఆగస్టు 277 జనం రిపోర్టర్ :** మతసామరస్యం సోదర భావంతో పండుగల జరుపుకోవాలని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ అన్నారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ క్వార్టర్స్ లో రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపెల్లి మంచిర్యాల జోన్ పరిధిలోని అన్ని వర్గాల మత పెద్దలతో గణేష్ చతుర్థి, మిలాద్- ఉన్- నబీ ల పండుగ ల దృష్ట్యా శాంతి సంక్షేమ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ. ప్రతి పండుగ ప్రశాంత వాతావరణంలో శాంతియుతంగా జరుపుకోవాలని సదుద్దేశంతో అన్ని మతాల పెద్దలతో పీస్ కమిటీ సమావేశం ఏర్పాటు చేశామన్నారు.గత సంవత్సరం రామగుండం కమిషనరేట్ పరిధిలో 4253 లో మంచిర్యాల జోన్ పరిధిలో -1981, పెద్దపెల్లి జోన్ పరిధిలో 2272 వినాయక విగ్రహాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సంవత్సరం వినాయక విగ్రహాల ఏర్పాటు పెరిగే అవకాశం ఉందన్నారు. వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసుకునే వారు అన్ని వివరాలతో సంబంధిత పోలీస్ స్టేషన్లో సంప్రదించి తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలన్నారు. నమోదు చేసుకున్న వాటి వివరాల ఆధారంగా ఆన్లైన్ చేయడం విగ్రహాలకు జియో ట్యాగింగ్ చేయడం చేస్తామని, నిమజ్జన సమయంలో ఎలాంటి అవాంతరాలు జరగకుండా శోభయత్ర సాఫీగా సాగేలా రూట్ మ్యాప్ ఏర్పాట్లు పర్యవేక్షిస్తామన్నారు. గణేష్ మండపాల వద్ద నిర్మాణ కమిటీలు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి నిరంతర నిఘా ఉంటుంది, విద్యుత్ షార్ట్ సర్క్యూట్, అగ్ని ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ట్రాఫిక్ కు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలన్నారు. 24ల7 నిరంతరం ప్రతి విగ్రహం వద్ద ఇద్దరు తప్పనిసరిగా ఉండాలి. పాయింట్ బుక్ ఏర్పాటు చేస్తాం, బ్లూ క్లోట్స్, పెట్రో కార్ వారు చెక్ చేయడం జరుగుతుంది అన్నారు. తప్పనిసరిగా విద్యుత్ శాఖ వారి అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి, అనుమతి లేకుండా మండపాలకు విద్యుత్ కనెక్షన్ ఏర్పాటు చేయకూడదు. విగ్రహాలు ఏర్పాటు చేసే ప్రాంతాల చుట్టూ ప్రక్కల నిమజ్జనం వెళ్లే దారులలో ఎలాంటి ఇబ్బందులు కలగాకుండా ఉండేలాగా ముందుగానే చూసుకోవాలి. కొంతమంది సోషల్ మీడియా ద్వారా అసత్య ప్రచారాలు పుకార్లు ఇతరుల మనోభావాలు దెబ్బతినేలా పోస్టులు పెట్టే అవకాశం ఉందని ప్రజలు వాటి పోస్టులను చూసి సంయమనం పాటించాలని, నిజామా ,అబద్ధమా అని స్థానిక పోలీస్ వారిని అడిగి తెలుకోవాలని అన్నారు. ఏలాంటి ఇబ్బందులు తలెత్తిన వెంటనే డయాల్ 100, కమీషనరేట్ కంట్రోల్ రూం 8712656597 కానీ లేదా స్థానిక పోలీసులను సంప్రదించాలని సూచించారు. సోషల్ మీడియా లో అసత్య ప్రచారాలు చేసి మత ఘర్షణలు జరిగేలాగా లా అండ్ ఆర్డర్ సమస్య కు కారణం అయితే అట్టి వారి పై చట్టపరమైన



కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని సీపీ హెచ్చరించారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో అన్ని మతాలకు సంబంధించిన సమస్య ఆత్మక ప్రాంతాలను గుర్తించి నిరంతరం నిఘా ఉంచి ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉత్సవాలను సంతోషంగా జరుపుకునేలా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని సిపి అధికారులను ఆదేశించారు. గణేష్ నిమజ్జనంతో పాటు, మిలన్ -ఉన్ -నబి పండుగలు రావడంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటన చోటు చేసుకోకుండా పోలీసులు సూచించిన నిబంధనలు కచ్చితంగా పాటించాలని, శోభాయాత్ర సమయంలో పోలీస్ శాఖ రోడ్ మ్యాప్ ను అనుసరించాలని పోలీస్ వారికీ శాంతి కమిటీ సభ్యులు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో పెద్దపల్లి డీసీపీ చేతన ,మంచిర్యాల డీసీపీ ఏ భాస్కర్ , అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్ర రావు, గోదావరిఖని ఏసిపి ఎమ్ రమేష్ పెద్దపల్లి ఏసిపి జి కృష్ణ, మంచిర్యాల ఎసిపి ఆర్ ప్రకాష్ జైపూర్ ఏసిపి ఏ వెంకటేశ్వర్లు, బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్, టాస్క్ ఫోర్స్ ఏసిపి మల్లారెడ్డి, ట్రాఫిక్ ఏసిపి నరసింహులు, సి సి ఎస్ ఏ సి పి వెంకటస్వామి, ఏ ఆర్ ఏసి పి ప్రతాప్, రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని సిఐలు ఇన్స్పెక్టర్లు, పీస్ కమిటీ సభ్యులు, అన్ని మతల పెద్దలు పాల్గొన్నారు.

# ఏలేశ్వరం గురుకులం విద్యార్థుకు ఫుడ్ పాయిజన్

-పరామర్శించిన ఎస్ఎఫ్ఐ జిల్లా బృందం

-గురుకులం విద్యార్థుల ఫుడ్ పాయిజన్ ఘటన పై సమగ్రమైన విచారణ చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి.





ఏలేశ్వరం, **ఆగస్టు 277 జనం రిపోర్టర్ :** కాకినాడ జిల్లా ఏలేశ్వరం లో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం లో 62 మంది విద్యార్థులకు అవస్థకు గురై వాంతులు, విరోచనాలతో ఏలేశ్వరం ప్రభుత్వ ఆసుపత్రుల్లో జాయిన్ అవ్వడం జరిగింది. ఆసుపత్రిలో ఉన్న విద్యార్థులను ఎస్ఎఫ్ఐ కాకినాడ జిల్లా బృందం పరామర్శించి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకుని, ధైర్యంగా ఉండమని భరోసా ఇవ్వడం జరిగింది. అనంతరం ఏలేశ్వరం గురుకులం పాఠశాలను పర్యవేక్షించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం. గంగా సూరిబాబు మాట్లాడుతూ గురుకులం పాఠశాలలో ప్రతి ఏడాది ఏదో ఘటన వెలుగులోకి వస్తున్నాయని గురుకులం పాఠశాలలో పర్యవేక్షణ లోపం వల్ల గురుకులాల్లో ఏం జరుగుతుందో బయటకు తెలియకపోవడం వల్లే ఘటనలు తీవ్ర స్థాయింలో ఉంటున్నాయని ఆరోపించారు.నాణ్యత లేని ఆహారం పెట్టిన విద్యార్థుల ఆరోగ్యం బాగోకపోయినా కనీసం పట్టించుకునే నాథుడు లేకుండా పోయారని విమర్శించారు. విద్యార్థులకు పెట్టేటువంటి భోజనం నాణ్యతగా పెట్టకపోవడంతో విద్యార్థులకు అనారోగ్యాలు పాలవుతున్నారు అనీ విమర్శించారు. నిన్న రాత్రి తిన్నటువంటి భోజనం వల్ల ఫుడ్ పాయిజన్ జరిగిందని విద్యార్థులు తెలిపారు. నాణ్యత కలిగిన భోజనం గురుకులంలో పెడితే ఎందుకు విద్యార్థులు అనారోగ్యా నికి గురయ్యారని విమర్శించారు. భోజనాన్ని గురుకులంలో పెడుతున్న కనీసం పర్యవేక్షణ చేయకపోవడం వల్ల విద్యార్థులు అనారోగ్య పాలవుతున్నారని గతంలో అనేక చోట్ల జిల్లాలో, రాష్ట్రంలో జరిగిన ఘటనలు ఉన్నాయని కావున ఏలేశ్వరం గురుకులం పాఠశాలలో ఫుడ్ పాయిజన్ సమగ్రమైన విచారణ చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గురుకులాల్లో హాస్టల్లో ప్రభుత్వ విద్యాసంస్థల్లో 15 రోజులకు ఒకసారి మెడికల్ క్యాంపులు నిర్వహించాలని డిమాండ్ చేశారు. హాస్టల్లో ఉండే విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని, నాణ్యత కలిగిన కిరాణా సామాన్లు, కాయగూరలు అందించాలని డిమాండ్ చేశారు. ఏలేశ్వరం గురుకులం పాఠశాలలో పరిసరాలు పరిశుభ్రంగా లేవని భోజనశాలలో ఫ్యానులు పూర్తిస్థాయిలో తిరగడం లేదని విమర్శించారు. ఏలేశ్వరం గురుకులం పాఠశాల ఆవరణం పిచ్చి మొక్కలతో, వర్షపు నీటితో నిల్వ ఉండిపోతుంది అని తక్షణమే గురుకులం పాఠశాలలో ఆవరణ మొత్తం శుభ్రం చేయాలని, హాస్టల్లో ఉండే విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు అందించాలని డిమాండ్ చేశారు. హాస్టల్లో పూర్తిస్థాయిలో మెడికల్ చెకప్ లు మెడిసిన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అధికారులు ఘటనలు జరిగినప్పుడు వచ్చి హడావిడి చేయడం కాకుండా, ప్రతి హాస్టల్ పై పర్యవేక్షణ చేయాలని,జిల్లా కలెక్టర్ ప్రతి హాస్టల్ పర్యవేక్షణ చేసి, మౌళిక సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఏలేశ్వరం గురుకులం పాఠశాలలో అవస్థకు గురైన విద్యార్థినులకు మెరుగైన వైద్య అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు అరుణ్ కుమార్,చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరుగురు చిన్నారులకు ఫిజియోథెరపీ.



పొన్నూరు **ఆగస్టు 277 జనం రిపోర్టర్ :** గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణంలోని భవితా కేంద్రంలో మంగళవారం ఫిజియోథెరపీ క్యాంపు జరిగింది. ఈ క్యాంపులో డాక్టర్ జి ప్రియదర్శిని పాల్గొని ఆరుగురు చిన్నారులకు ఫిజియోథెరపీ చేశారు. అనంతరం అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు కలిగిన చిన్నారులను క్రమం తప్పకుండా భవితా కేంద్రానికి తీసుకువచ్చి ఫిజియోథెరపీ చేయించాలని ఆమె సూచించారు. ప్రభుత్వం ఉచిత ఫిజియోథెరపీ క్యాంపుల పై తల్లిదండ్రులు అవగాహన కలిగి ఉండాలని ఆమె సూచించారు. భవితా కేంద్రం ఉపాధ్యాయురాలు బి విజయకుమారి సిబ్బంది పాల్గొన్నారు.

## "కాకులతో పోటీ పడుతున్న పొన్నూరు ఖాకీలు" కథనంపై అర్బన్ సీఐ రవి కిరణ్ స్పందించారు.



పొన్నూరు**ఆగస్టు 277 జనం రిపోర్టర్ :** గుంటూరు జిల్లా,పొన్నూరు అర్బన్ పోలీసులపై సోషల్ మీడియాలో పొన్నూరు పట్టణానికి చెందిన ఓ ఛానల్ టీవీ రిపోర్టర్ కథనానికి అర్బన్ సీఐ రవి కిరణ్ ఆయన కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. సదరు ఛానల్ రిపోర్టర్ పోలీసులపై తప్పుడు కథనాలు సోషల్ మీడియాలో పెట్టటంపై సిఐ రవి కిరణ్ ఘాటుగా స్పందించారు. నిజానికి నిడుబ్రోలు మార్కెట్ యార్డు దగ్గర ఎప్పటినుంచో పోలీస్ ఔట్ పోస్టు ఉందని ఆయన వివరించారు. పోలీస్ అవుట్ పోస్టులో సిబ్బంది విధులు నిర్వహిస్తుండగా అటుగా వెళుతున్న ఛానల్ రిపోర్టర్ రియల్ ఎస్టేట్ కు కాపలా కాస్తున్నట్లు చిత్రీకరించి సోషల్ మీడియాలో ప్రచురించాడని ఆయన వివరించారు. బాధ్యతగల మీడియా ప్రతినిధులు నిజాలు తెలుసుకోకుండా ఇటువంటి తప్పుడు కథనాలను సోషల్ మీడియాలో పెట్టటం ఆరోగ్యకరం కాదని ఆయన తెలిపారు. నిజాలను నిర్భయంగా రాయలే కానీ అబద్ధాలు వల్లించి పోలీసు వ్యవస్థ పై బురద చల్లటం మంచి పద్ధతి కాదని హితవు పలికారు. పోలీసులపై తప్పుడు కథనాలను ప్రచురించిన సదరు మీడియా ప్రతినిధి పై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తున్నట్లు సిఐ రవికిరణ్ తెలిపారు.

## వెంకట్ రెడ్డి పట్వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



హసన్ పర్తి మండలం **ఆగస్టు 27 జనం రిపోర్టర్ :** నిజామాబాద్ బోధన్ లోని సరయు గార్డెన్స్ నందు హనుమకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకటరాం నరసింహ రెడ్డి మామ చిటికెల వెంకట్ రెడ్డి (పట్వారీ) దశదిన కార్యక్రమంలో పాల్గొని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ఈ కార్యక్రమంలో టిపిసిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు తో పాటు వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## నేత్రదానం చేయండి చిరంజీవులు కండి ,



బాపట్ల **ఆగస్టు 27 జనం రిపోర్టర్ :** 39వ , జాతీయ నేత్రధాన పక్షోత్సవాలు సందర్భంగా బాపట్ల జిల్లా కలెక్టర్ వారి ద్వారా బ్యానర్ ను మరియు , నేత్రధాన ప్రతిజ్ఞ పత్రము , నేత్రధాన అవగాహన పత్రము ను అవిష్కరియించడమైనది నేత్రదానం చేయండి చిరంజీవులు కండి , కంటికి కన్ను మీ సంకల్పం , కావాలి నేత్రదానం మన అందరికి ఆదర్శం , ఒకరి నేత్రదానం వల్ల ఇద్దరి జీవితాలలో వెలుగు నింపవచ్చు ప్రతి ఒక్కరు వారి కళ్ళను సరక్షించుకుంటు ఎప్పటికప్పుడు కంటి పరీక్షలు చేయించుకోవాలని సుచించారు , ప్రతిఒక్కరు మరణానంతరం నేత్రదానానికి ముందుకు రావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం నందు బాపట్ల జిల్లా ఆరోగ్య అధికారిని డా. విజయమ్మ , జిల్లా లెప్రసి అధికారిని డా . రమాదేవి , మరియు జిల్లా ఇతర అధికారులు పాల్గొన్నారు

# స్పష్టమైన ఆలోచనలతో కార్యాచరణ ప్రణాళికలుండాలి.

## 100 రోజులు, వార్షిక కార్యాచరణ ప్రణాళికలపై ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.సృజన



ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ,**ఆగస్టు 27 జనం రిపోర్టర్ :**విస్తృత ప్రజా సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యతలు,ముఖ్యమంత్రి మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రతి శాఖ 100 రోజులు, వార్షిక కార్యాచరణ ప్రణాళికలను ఖరారు చేసి, లక్ష్యాలను చేరుకునేందుకు నిబద్ధతతో కృషిచేయాలని జిల్లా కలెక్టర్ డా. జి.సృజన ఆదేశించారు.



మంగళవారం నగరంలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ సృజన.. అసిస్టెంట్ కలెక్టర్ శుభం నోఖ్వాల్, డీఆర్వో వి.శ్రీనివాసరావుతో కలిసి జిల్లాస్థాయిలో శాఖల 100 రోజులు, వార్షిక కార్యాచరణ ప్రణాళికలపై సమావేశం నిర్వహించారు. ఇప్పటికే రూపొందించిన ముసాయిదా ప్రణాళికలపై శాఖల వారీగా చర్చించి.. చేర్చాల్సిన అంశాలపై మార్గనిర్దేశనం చేశారు. 100 రోజుల్లో పూర్తిచేసే అంశాలపై ప్రత్యేకంగా దృష్టిసారించడంతో పాటు ఏడాదిలో చేపట్టే పనులకు సంబంధించి ప్రతిపాదనలు, లక్ష్యాలను అత్యంత కచ్చితత్వంతో డాక్యుమెంట్‌లో నమోదు చేయాలని స్పష్టం చేశారు. లక్ష్యం ఎంత స్పష్టంగా ఉంటే దాన్ని సాధించేందుకు అంతే కచ్చితత్వంతో కార్యాచరణ రూపకల్పనకు వీలవుతుందన్నారు. ప్రణాళికల రూపకల్పనలో బలాలు, బలహీనతలు, అవకాశాలు, ముప్పులు (స్వాట్) విశ్లేషణ కూడా ముఖ్యమన్నారు. వనరులను సమర్థవంతంగా ఉపయోగించుకుంటూ నిర్దేశించుకున్న లక్ష్యాలను ప్రణాళికాయుతంగా సాధించేందుకు కృషిచేయాలన్నారు.సమావేశంలో పౌర సరఫరాల డీఎం జి.వెంకటేశ్వర్లు, సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ జి. మహేశ్వరరావు, కేఆర్ ఆర్సీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఇ.కిరణ్మయి, డ్వామా పీడీ జె.సునీత, ఐసీడీఎస్ పీడీ జి.ఉమాదేవి, డీఈవో యు.వి.సుబ్బారావు, డీపీవో ఎన్వీ శివ ప్రసాద్ యాదవ్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా లైసెన్స్ కలిగి ఉండాలి.

## హెల్మెట్ ధరించాలి : సీఐ వైవీ ఎల్ నాయుడు



ఎన్టీఆర్ జిల్లా, నందిగామ, **ఆగస్టు 27 జనం రిపోర్టర్ :** నందిగామ గాంధీ సెంటర్లో వాహనాలు తనిఖీ చేసిన సీఐ వైవీ ఎల్ నాయుడు. లైసెన్స్, హెల్మెట్ లేని ద్విచక్ర వాహనదారులకు జరిమానా విధించారు.ద్విచక్ర వాహనాలు నడుపుతున్న మైనర్లకు కౌన్సిలింగ్ ఇచ్చిన సీఐ. తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని మైనార్లకు వాహనాలు ఇస్తే ప్రమాదమని సిఐ అన్నారు.పట్టణంలో ట్రాఫిక్ సమస్యలు లేకుండా ట్రాఫిక్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలని ట్రాఫిక్ ఎస్ఐ నరేష్ కు ఆదేశాలు జారీ చేశారు.

# గురుకుల విద్యార్థులకు తీవ్ర అస్వస్థత

## పరామర్శించిన స్థానిక ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా



ఏలేశ్వరం, **ఆగస్టు 27 జనం రిపోర్టర్ :** ఏలేశ్వరం, స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజన్ కారణంగా 73 మంది విద్యార్థులకు తీవ్ర అస్వస్థతకు గురైన సంఘటన చోటుచేసుకుంది. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. సోమవారం రాత్రి విద్యార్థులకు శనగపప్పు క్యాబేజీ కూర పెట్టినట్లు ప్రిన్సిపాల్ కే చంద్ర శారద తెలిపారు. మంగళవారం తెల్లవారుజామున 4 గంటలకు నలుగురు విద్యార్థులకు అస్వస్థతకు గురయ్యారు. దీంతో స్థానిక ఏఎన్ఎంకు విషయం తెలపగా ఉదయం 9 గంటలకు మరొక 20 మంది విద్యార్థులు గురయ్యారు. 11 గంటలకు మరో 20 మంది విద్యార్థులు అస్వస్థకు గురయ్యారు. 12 గంటలకు మరో 16 మంది విద్యార్థులు నిరసించడంతో మీరందరిని అంబులెన్స్ లో ఆరోగ్య శాఖ సిబ్బంది ఏలేశ్వరం ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. సాయంత్రానికి 73 మందికి చేరుకుంది. విషయం తెలుసుకున్న ప్రత్తిపాడు నియోజకవర్గం శాసనసభ్యురాలు వరుపుల సత్య ప్రభ హటావోటిన ఆసుపత్రికి చేరుకుని విద్యార్థులకు ధైర్యం చెప్పి వైద్యులకు మరిగైన వైద్య అందించాలని ఆదేశాలు జారీ చేశారు. ఇదే గురుకుల పాఠశాలలో గత 15 రోజుల క్రితం మీడియా ప్రతినిధులు సందర్శించి అక్కడి పరిసరాలు పరిశుభ్రంగా లేని కారణంగా ఇన్చార్జి ప్రిన్సిపాల్ కు విషయం తెలిపారు. కానీ వారు దానిని తేలిగ్గా తీసుకున్నారు. ఇలాంటి సంఘటనలు జరుగుతాయని ముందుగానే ఊహించి మీడియా ప్రతినిధులు ఆరోజు పాఠశాల యాజమాన్యాన్ని హెచ్చరించారు. కానీ తర్వాత రోజు ఒక యూట్యూబ్ ఛానల్ ద్వారా పాఠశాలలో వాతావరణము అంతా పరిశుభ్రంగా ఉందని పౌష్టికాహారం విద్యార్థులు అందిస్తున్నామని మీడియా ప్రతినిధులు చేసిన ఆరోపణలు అవాస్తవాన్ని వీడియో ద్వారా తెలియజేశారు. నిజానికి వారు చెప్పింది జరిగి ఉంటే ఈరోజు 60 మంది విద్యార్థులకు ఫుడ్ పాయినింగ్ అయ్యేది కాదు కదా???. పాఠశాల ప్రిన్సిపాల్ కు ఉపాధ్యాయులకు ప్రభుత్వం నుంచి జీతాలు రావాలి తప్ప విద్యార్థుల ఆరోగ్యం పట్ల ఎటువంటి శ్రద్ధ లేదని తల్లిదండ్రుల ఆరోపిస్తున్నారు. ఈ సంఘటనకు బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలని విద్యార్థి తల్లిదండ్రులు కన్నీటి పర్వంతో వేడుకుంటున్నారు. శాసనసభ్యులు వెంటా ప్రత్తిపాడు నియోజకవర్గం జనసేన ఇన్చార్జ్ వరుపుల తమ్మయ్య బాబు, ఎంపీపీ గొల్లపల్లి నరసింహామూర్తి (బుజ్జి) తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు మూది నారాయణస్వామి, తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు, కౌన్సిలర్ బొదిరెడ్డి గోపాలకృష్ణ (గోపి), తదితరులున్నారు. ఆసుపత్రి ప్రధాన వైద్యురాలు జి శైలజ ఆధ్వర్యంలో వైద్య బృందం విద్యార్థులకు వైద్యసేవలందిస్తున్నారు. విద్యార్థుల ఆరోగ్య నిలకడగా ఉన్నట్లు ఆమె తెలిపారు.



# లక్ష్మీనరసింహస్వామి ఆలయ నిర్మాణానికి ఆర్థిక సాయం

నార్పల **ఆగస్టు 27 జనం రిపోర్టర్ :** మండల కేంద్రంలోని అయ్యప్ప స్వామి ఆలయ ప్రాంగణంలో నూతనంగా నిర్మిస్తున్న లక్ష్మీనరసింహ స్వామి ఆలయ నిర్మాణానికి అనంతపురం పట్టణానికి చెందిన రుషింగులు ఆయన భార్య లక్ష్మీదేవి ఆర్థిక సాయం అందించి వారి ధాతృత్వాన్ని, లక్ష్మీ నరసింహ స్వామి పట్ల వారికున్న భక్తి ప్రవృత్తులను చాటుకున్నారు. ఆలయ అర్చకులు బ్రహ్మేంద్ర స్వామికి 80 వేల రూపాయలను అందించారు. మండల కేంద్రంలో లక్ష్మీనరసింహుని ఆలయాన్ని నిర్మించడం హర్షదాయకమని దాతలు రుషింగులు, ఆయన భార్య లక్ష్మీదేవి తెలిపారు.



# ఆరుగురు పేకాటరాయుళ్ల అరెస్టు

రేపల్లె **ఆగస్టు 27 జనం రిపోర్టర్ :** రాబడిన సమాచారం మేరకు పేకాట స్థావరాలపై దాడి చేయడం జరిగిందని సీఐ మల్లికార్జున రావు తెలియజేశారు మంగళవారం స్థానిక ఉప్పుడి రోడ్లు ఓ గృహంలో పేకాట ఆడుతున్న స్థావరంపై తన సిబ్బందితో దాడి చేయగా ఆరుగురు వ్యక్తులు పేకాట ఆడుతున్నట్లు గుర్తించి వారిని అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు వారి వద్ద నుండి 10,740 రూపాయలు స్వాధీనం చేసుకున్న అన్నారు పేకాట రాయలను అరెస్టు చేయడం జరిగిందని వీరిని కోర్టుకు హాజరు పరుస్తామన్నారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# మూడవ రోజు కొనసాగిస్తున్న ఆమరణ నిరాహార దీక్ష

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని




కుత్బుల్లాపూర్ **ఆగస్టు 27 జనం రిపోర్టర్ :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ దుండిగల్ మున్సిపల్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష మంగళవారం నాడు మూడో రోజు దుండిగల్ గండి మైసమ్మ మండల పరిధిలోని చర్చిగాగిల్లాపూర్ ప్రాంతంలో ప్రొఫెసర్ జయశంకర్ ప్రాంగణంలో మూడోరోజు ఆమరణ నిరాహారదీక్ష కొనసాగిన హిందూ బీసీ మహాసభ అధ్యక్షులు బత్తుల సిద్దేశ్వర పటేల్, బిసి ఆజాద్ యూత్ ఫెడరేషన్ అధ్యక్షులు జక్కని సంజయ్ నేత ఈ ఆమరణ దీక్షను చేస్తున్నారు. మంగళవారం నాడు ఈ దీక్ష శిబిరాన్ని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య సందర్శించి సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తక్షణమే ప్రభుత్వం కుల గణన చేపట్టాలని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణ బీసీ సమాజం మీరు చేస్తున్న దీక్షకు మద్దతుగా ముందుకు వచ్చి నిరసనలు తెలియజేస్తున్నారని ఆయన ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రతి కుల సంఘం, ప్రతి బీసీ సంఘం, ప్రతి బీసీ నాయకుడు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నరని ఈ సందర్భంగా ఆయన చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ డిమాండ్ నెరవేర్చని పక్షంలో రాష్ట్ర మొత్తం భగ్గుమంటుందని బిసి విద్యార్థులు బీసీలకు మేధావులు బిసి ప్రజాస్వామ్యవాదులు అందరు నిరసనలకు చేస్తారని ఆయన పిలుపునిచ్చారు. బీసీ జన సభ అధ్యక్షులు రాజారాం యాదవ్ మాట్లాడుతూ తెలంగాణలో బీసీ పోరాట యోధులు ఉన్నారని నేడు తెలంగాణ అమరవీరుల వారసత్వాన్ని పునికిపించుకొని బీసీ రిజర్వేషన్ల కోసం పోరాటం ఉధృతం చేస్తారని తెలిపారు. తాత్సారం చేస్తే తగు బుద్ధి చెప్తామని ఆయన హెచ్చరించారు. సోషల్ జస్టిస్ పార్టీ అధ్యక్షులు చామకూర రాజు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ద్వంద వైఖరి విడనాడాలని చెప్పారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ప్రక్రియను చేపట్టాలని హెచ్చరించారు లేని పక్షంలో కాంగ్రెస్ పార్టీకి బీసీలు తగిన గుణపాఠం చెప్తారని అన్నారు. ఈ దీక్షకు సంఘీభావం తెలిపిన వారిలో సోషల్ జస్టిస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ కె వి గౌడ్, బ్లూ ఇండియా పార్టీ అధ్యక్షుడు బొంగు ప్రసాద్ గౌడ్, వర్కర్స్ పార్టీ అధ్యక్షులు రాయబండి పాండురంగా చారి, బీసీ రిజర్వేషన్ పోరాట సమితి అధ్యక్షులు కోట్ల వాసుదేవ్ పటేల్, హిందూ బిసి ఆజాది సంగ్ అధ్యక్షులు దేశం మహేష్ గౌడ్, హిందూ బిసి మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు దుబ్బకోటి ఆంజనేయులు ముదిరాజ్, జనరల్ సెక్రెటరీ చింతలగారి వెంకటస్వామి పటేల్, హిందూ బిసి మహాసభ నాయకులు కుంటి విజయకుమార్ మాదిగ, కులగనన సాధన సమితి అధ్యక్షులు డాక్టర్ అవ్వరు వేణు కుమార్ నేత, జీడి వెంకటేష్, మేకల కృష్ణ తదితరులు పాల్గొన్నారు

# కరాటే లో ప్రతిభ కనబరిచిన అక్షర హై స్కూల్ విద్యార్థులు



రామడుగు,**ఆగస్టు 27 జనం రిపోర్టర్ :** కరీంనగర్ లోని రెవిన్యూ గార్డెన్ లో ఆదివారం రోజున "ఇంటర్నేషనల్ షావోలిన్ కుంగ్ ఫూ" వారు 2 వ రాష్ట్ర స్థాయి ఓపెన్ కుంగ్ ఫూం కరాటే చాంపియన్ షిప్ నిర్వహించారు.ఈ పోటీలలో అక్షర హై స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.ఈ పోటీలలో కటా విభాగములో "గోల్డ్ మెడల్"-9 మంది విద్యార్థులు,సిల్వర్ మెడల్ లు - 3 ముగ్గురు విద్యార్థులు, బ్రాంజ్ మెడల్ లు-6 గురు విద్యార్థులు సాధించారు,అత్యధిక మెడల్స్ తో "ఓవరాల్ చాంపియన్ షిప్" కూడా సాధించారు. వీరి ప్రతిభను మెచ్చుకొని రామడుగు ఎస్ ఐ సురేందర్ సర్ విద్యార్థులను పథకాలతో,సర్టిఫికేట్ లతో, షీల్డ్ తో అభినందించారు.ఈ సందర్భంగా రామడుగు ఎస్ ఐ సురేందర్ మాట్లాడుతూ....విద్యార్థులు కరాటే నేర్చుకోవడం వళ్ల ఆత్మవిశ్వాసం పెంపొందుతుందని,మనోధైర్యం పెరుగుతుందని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.ఈ కార్యక్రమములో విద్యార్థులు కరాటే మాస్టార్ రాజు, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ సభ్యత్వం నమోదు కార్యక్రమం

## ఉమ్మిడి వెంకట్రావు ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు అవగాహన సదస్సు



ఏలేశ్వరం, **ఆగస్టు 27 జనం రిపోర్టర్ :** భారతీయ జనతా పార్టీ సభ్యత్వం నమోదు కార్యక్రమం పై అవగాహన సదస్సును భారతీయ జనతా పార్టీ నాయకులు పైల సుభాష్ చంద్రబోస్ స్వగృహంలో ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఉమ్మిడి వెంకటరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సదస్కు భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు చిలుకూరి రామ్ కుమార్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా రామ్ కుమార్ మాట్లాడుతూ పట్టణంలోని 20 వార్డుల్లో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఉపాధ్యక్షుడు ఉమ్మిడి వెంకట్రావు మాట్లాడుతూ మండలంలోని పార్టీ బలోపేతానికి కార్యకర్తలందరూ పెద్ద ఎత్తున సభ్యత్వ నమోదు కార్యక్రమాల్ని చేపట్టాలన్నారు. పైల సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ పార్టీ ప్రతి కార్యకర్తలు గుర్తించుకుంటుందన్నారు. ఈ సదస్సులో కర్రోతు రాము, పైల అయ్యప్ప , కూరాకులరాజా ,కొల్లేపర సురేంద్ర ,సొల్లేటి నరసింహ,చింతల పాండవులు,చందక శ్రీను , పొన్నాడ సతిబాబు, సిరిపురపు సతిబాబు, రౌతు శ్రీను,కర్రోతు గణేష్ , భజంతుల మణి, మరియు పట్టణ మరియు మండల భారతీయ జనతా పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు



# ఆర్య వైశ్య విద్యార్థికి ఆర్థిక చేయుత..



కరీంనగర్,**ఆగస్టు 27 జనం రిపోర్టర్ :** కరీంనగర్ పట్టణం లోని కిసాన్ నగర్ ప్రాంతానికి చెందిన నార్ల అరుణ్ కుమార్ ఇంజనీరింగ్ విద్యార్థికి పట్టణ ఆర్యవైశ్య సంఘం నేతలు ఆర్థిక చేయూత అందించారు.అరుణ్ కుమార్ తండ్రి ఆటో నడుపుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు . ప్రస్తుతం కొండగట్టు లోని జె ఎన్ టి యు లో ఇంజనీరింగ్ మూడవ సంవత్సరం చదువుతున్న అరుణ్ కుమార్ హాస్టల్ ఫీ ,కాలేజీ ఫీ కట్టలేని పరిస్థితి తలెత్తడంతో తల్లితండ్రులు కరీంనగర్ పట్టణ అర్య వైశ్య సంఘం అధ్యక్షులు నగునూరి రాజేందర్ ని కలిసి అబ్బాయి చదువుకి సహాయం చేయాలని కోరారు. దీనికి సానుకూలంగా స్పందించిన పట్టణ అర్య వైశ్య సంఘం నేతలు మంగళవారం కరీంనగర్ లోని కార్యాలయములో అరుణ్ కుమార్ కు 6500/- రూపాయలతో పాటు బ్యాగ్ నోట్ బుక్స్ అందజేశారు. అలాగే.. పట్టణ అర్య వైశ్య సంఘం అధ్యక్షులు నగునూరి రాజేందర్ రూ .5000/-,పడమటింటి సంతోష్ కుమార్ రూ.1000/-,కోశాధికారి సూద్దాల వెంకటేష్ రూ.500/-, వాణిజ్య విభాగం ఛైర్మెన్ తోడుపునూరి హరి ప్రసాద్ బ్యాగ్ నోట్ బుక్స్ లను అందించారు.ఈ కార్యక్రమం లో పట్టణ యువజన సంఘం అధ్యక్షులు తణుకు సాయికృష్ణ, పట్టణ సంఘం అదనపు ప్రధాన కార్యదర్శి కొంజర్ల శ్రీకాంత్, కార్యదర్శి ఏలిమేళ్ల సతీష్ పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు పరిష్కారించడమే ధ్యేయం : మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అర్ధ. సుధాకర్ రెడ్డి



వికారాబాద్ జిల్లా **ఆగస్టు 27 జనం రిపోర్టర్ :** వికారాబాద్ మున్సిపల్ లోని వార్డు నెంబర్ 33 అమ్రాధి కాలనీలో విద్యుత్ లైన్లకు సంబంధించిన మరియు విధిదీపాలకు సంబందించిన సమస్యలను వార్డు ప్రజలు సుధాకర్ రెడ్డి దృష్టికి తీస్కొని రావడం జరిగింది వెంటనే స్పందించి మున్సిపల్ సిబ్బందికి సమాచారం అందించి వారి సహకారంతో సమస్యలు పరిష్కారం చేసిన 33 వ వార్డు బి టి ఎస్ కౌన్సిలర్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు అర్ధ. సుధాకర్ రెడ్డి ఈ సందర్భంగా కాలనీ పెద్దలు, నాయకులు పాల్గొన్నారు.

# సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

## బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ



రామడుగు,**ఆగస్టు 27 జనం రిపోర్టర్ :** భారతీయ జనతా పార్టీ రామడుగు మండల శాఖ అధ్యక్షులు ఒంటెల కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం రోజున సభ్యత్వ నమోదు మండల కార్యశాల - 2024 కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి బూత్ లో రెండు వందలకు పైగా సభ్యత్వాలు చేపించాలని వారు కోరారు.బీజేపీ సభ్యులుగా చేరడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని,కాబట్టి ప్రతి కార్యకర్త గడప గడప కి వెళ్లి సభ్యత్వాలు నమోదు చేయాలని అన్నారు.రాబోయే స్థానిక ఎన్నికల్లో,వచ్చే సాధారణ ఎన్నికల్లో బీజేపీ అధిక మెజార్టీ స్థానాలు గెలువబోతుందని వారు తెలిపారు. ఈ నెల 31 వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా అన్ని బూత్ కమిటీలు సమావేశాలు ఏర్పాటు చేయాలని రాష్ట్ర పార్టీ కోరిందని, మండలం లో అన్ని బూత్ లు సమావేశాలు ఏర్పాటు చేసుకొని అధిక సబ్యత్వ నమోదు లు చేసి జిల్లా లో మొదటి స్థానంలో నిలవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి ఉప్పు రాంకిషన్,జిల్లా కార్యవర్గ సభ్యులు పొన్నం శ్రీనివాస్ గౌడ్,ఉప్పు శ్రీనివాస్ పటేల్,బండ తిరుపతి రెడ్డి,తిరుమలపూర్ మాజీ ఎంపీటీసీ సభ్యులు మోడీ రవీందర్, మండల ప్రధాన కార్యదర్శి పోచంపెల్లి నరేష్,మండల ఉపాధ్యక్షులు వేముండ్ల కుమార్,జాతరగొండ ఐలయ్య,మండల కార్యదర్శి గుంట అశోక్,కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు సింగసాని మల్లేశం,ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు బొమ్మకంటి భాస్కర్,యువ మోర్చా మండల ప్రధాన కార్యదర్శులు ఎడవెల్లి లక్ష్మణ్,దయ్యాల రాజు,శక్తి కేంద్రం ఇంచార్జి లు జిట్టవేని అంజిబాబు, రాళ్లబండి సత్యనారాయణ రెడ్డి,సీనియర్ నాయకులు,బూత్ కమిటీ అధ్యక్షులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# యర్రవరం గ్రామంలో సీజనల్ వ్యాధులపై అవగాహన

## డెంగ్యూ,మలేరియా,తదితర సీజనల్ వ్యాధులు ఎలా వ్యాప్తి చెందుతాయో వివరించారు



ఏలేశ్వరం, **ఆగస్టు 27 జనం రిపోర్టర్ :** కాకినాడ జిల్లా ఏలేశ్వరం మండలం యర్రవరం గ్రామంలో సచివాలయం 1 నందు పంచాయతీ కార్యదర్శి రామరాజు వర్మ ,సబ్ యూనిట్ ఆఫీసర్ ఆనంద్ ఆధ్వర్యంలోగ్రామస్తులకు అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ప్రస్తుత వర్షాకాల సీజన్ కారణంగా డెంగ్యూ,మలేరియా,తదితర సీజనల్ వ్యాధులు ఎలా వ్యాప్తి చెందుతాయో వివరించారు. దోమల లార్వా ఎలా వృద్ధి చెందుతుందో దానిని ఏలా నివారించాలో ప్రజలకు వివరించారు. దోమల మందు ఎబిట్ ను గ్రామంలో పిచికారి చేపట్టాలని ఆదేశించారు. ప్రతి ఒక్కరు తమ పరిసరాలును పరిశుభ్రంగా ఉంచుకుంటూ మురుగు నీటి నిల్వ ప్రదేశాలను అరికట్టాలని సూచించారు. ఎవరికి అనారోగ్య సమస్యలు తలెత్తిన వెంటనే వైద్యులను సంప్రదించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పి, సౌజన్య, ఏ ఎన్ ఎం, ప్రశాంతదీప్తి, ఆశ వర్కర్లు సుమలత, కుమారి, భవాని, తదితరులు పాల్గొన్నారు



# జిల్లాలోని ప్రైవేట్ స్కూల్స్ ,హాస్పిటల్ లో నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న తీరుపై, పలు ప్రభుత్వ హాస్టల్స్ రౌండ్ టేబుల్ సమావేశం....

## -నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ జస్టిన్ మూమెంట్ జిల్లా కమిటీ.....



రామగుండం **ఆగస్టు 27 జనం రిపోర్టర్ :** పెద్దపల్లి జిల్లాలో ప్రైవేటు స్కూల్స్ ఫీజులు అడ్డగోలు వసూలు చేస్తున్న పట్టించుకోని విద్యాధికారులు, సంబంధిత అధికారులు హాస్టల్స్ ఎన్ని మార్లు కంప్లైంట్ చేసిన విద్యార్థులపై నిర్లక్ష్యం వ్యవహరిస్తున్న తీరుపై ఖండిస్తున్న నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ జస్టిన్ మూమెంట్ జిల్లా కమిటీ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ జిల్లా అధ్యక్షులు వడ్లకొండ మహేందర్ మాట్లాడుతూ. జిల్లా కమిటీ సభ్యులు త్వరలోనే మీ సమస్యలపై రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకపోవాలని మంగళవారం ఈ సమావేశంలో చర్చించుకోవడం జరిగింది. ప్రజల రోగాలను అలుసుగా తీసుకొని, ఒకే నిబంధన లేకుండా ప్రవేట్ హాస్పటల్లో రోగులపై అధిక చార్జీలు వసూలు చేయడం వలన భారం పడుతుందనీ మాట్లాడం జరిగింది.ఇప్పుడున్న వర్షాకాలం వాతావరణ కాలుష్యము నివారణ సరిగ్గా లేవు మున్సిపల్ పరిధిలో శుభ్రత లేక ప్రజలు రోగాల బారిన పడుతున్నారు.దోమలు, ఈగలు వ్యర్థ పదార్థాల వల్ల ప్రజలకు ఎన్నో ఇబ్బందులు రోగాల బారిన పడుతుంటే ,పెద్దపెల్లి జిల్లా లోని ప్రైవేటు డాక్టర్లు దాన్ని అనువుగా చూసుకొని రోగుల దగ్గర బెడ్ చార్జీలు ఫీజులు అధిక మొత్తం డబ్బులు దండుకుంటున్నారు.ప్రజలు తీవ్ర అనారోగ్యాలకు ఇబ్బంది గురి అవుతుంటే ఆరోగ్యరీత్యా హాస్పిటల్ లకు వెళ్తుంటే వారి రోగాలకు ఒకటి రెండు రోజులు బెడ్ చార్జీలు అతిగా డబ్బులు వసూలు చేస్తూ, ప్రైవేట్ ఆస్పత్రి డాక్టర్స్ రోగులపై అధిక భారం వేస్తూ, జనాలను పీడించుకో తింటున్న ప్రైవేట్ డాక్టర్స్ ప్రతి హాస్పిటల్ ఒకే నిబంధన లేక బెడ్‌లి చార్జీలు ఫీజులు ఇష్టారాజంగా తీసుకుంటూనా. ప్రవేట్ ఆసుపత్రి డాక్టర్లు.వీరిపై ఎలా అయినా ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యలను పరిష్కరిస్తామని పెద్దపెల్లి జిల్లా నేషనల్ హ్యూమన్ రైట్స్ జస్టిస్ మూమెంట్ జిల్లా సభ్యులు మాట్లాడడం జరిగింది.. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగుల కనకయ్య, జిల్లా కన్వీనర్ కడమండ శ్రీహరి, వర్కింగ్ ప్రెసిడెంట్ దుర్గాప్రసాద్ ,అను రాజ్ ,సాయి రోహిత్ ,మహిళా విభాగ అధ్యక్షురాలు రమ్య యాదవ్, మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి శిరీష ,మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ సమ్మెట సప్న, వైస్ ప్రెసిడెంట్ స్వరూప, మాధవిలు పాల్గొన్నారు.

# మంత్రిత్వ శాఖలలో డైరెక్ట్ ఆఫీసర్ అయ్యే అవకాశం.. షరతులు వర్తిస్తాయి..



ఢిల్లీ : యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ అధికారి స్థాయి ఉద్యోగాల కోసం డైరెక్ట్ రిక్రూట్‌మెంట్‌ను జారీ చేసింది. ఇందులో సెక్రటరీ, డిప్యూటీ సెక్రటరీ, డైరెక్టర్ పోస్టులు ఉన్నాయి. ఈ రిక్రూట్‌మెంట్‌లు 24 కేంద్ర మంత్రిత్వ శాఖలలో జరుగనున్నాయి. దీని కోసం ప్రైవేట్ రంగ ఉద్యోగులతో సహా ఇతర వ్యక్తులందరి నుంచి దరఖాస్తులను సేకరించనున్నారు. %ఖూాజ% విడుదల చేసిన ఈ పోస్టులలో 10 జాయింట్ సెక్రటరీ పోస్టులు, 35 డైరెక్టర్/డిప్యూటీ సెక్రటరీ పోస్టులు ఉన్నాయి. జాయింట్ సెక్రటరీ పోస్టుల కోసం ఆహ్వానించిన దరఖాస్తుల్లో ఆర్థిక మంత్రిత్వ శాఖలో రెండు పోస్టులు, హెూం మంత్రిత్వ శాఖ, ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖలో ఒక్కొక్కటి ఉన్నాయి. అలాగే డైరెక్టర్/డిప్యూటీ సెక్రటరీ పోస్టుల కోసం కోరిన దరఖాస్తుల్లో వ్యవసాయ మంత్రిత్వ శాఖలో 8 పోస్టులు, విద్యా మంత్రిత్వ శాఖలో 2 పోస్టులు, విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, పౌర విమానయాన మంత్రిత్వ శాఖలో ఒక్కో పోస్ట్ ఉన్నాయి. యుపీఎస్‌సీ విడుదల చేసిన నోటిఫికేషన్‌లో ఈ నియామకాలు కాంట్రాక్ట్ ప్రాతిపదికన జరుగుతాయని, దీని వ్యవధి మూడేళ్లుగా ఉంటుందని పేర్కొంది. అయితే పనితీరు, అవసరాన్ని బట్టి, ఒప్పందాన్ని 5 సంవత్సరాల వరకు పొడిగించవచ్చు.

అనుభవం, వయోపరిమితి ఎంత ?

యూపీఎస్సీ ప్రకారం జాయింట్ సెక్రటరీ స్థాయి పోస్టులకు కనీస అనుభవం 15 ఏళ్లు కాగా, డైరెక్టర్ స్థాయి పోస్టులకు కనీస అనుభవం 10 ఏళ్లు, డిప్యూటీ సెక్రటరీ స్థాయి పోస్టులకు 7 ఏళ్ల అనుభవం ఉండాలి. ఇక వయోపరిమితి విషయానికి వస్తే జాయింట్ సెక్రటరీ స్థాయి పోస్టులకు వయోపరిమితి 40 నుంచి 55 సంవత్సరాల మధ్య ఉండాలి. డైరెక్టర్ స్థాయి పోస్టులకు వయోపరిమితి 35 నుంచి 45 సంవత్సరాలు, డిప్యూటీ సెక్రటరీ స్థాయి పోస్టులకు 32 సంవత్సరాల నుంచి 40 సంవత్సరాల వరకు ఉండాలి.

ఎవరు దరఖాస్తు చేసుకోవచ్చు ?

ప్రస్తుతం ఏదైనా రాష్ట్ర ప్రభుత్వం, ప్రభుత్వ రంగ సంస్థలు (పీఎస్‌యులు), స్వయంప్రతిపత్తి సంస్థలు, చట్టబద్ధమైన సంస్థలు, విశ్వవిద్యాలయాలు, పరిశోధనా సంస్థలు, ప్రైవేట్ రంగ సంస్థలు, కన్సల్టెన్సీ సంస్థలు, అంతర్జాతీయ సంస్థల్లో పనిచేస్తున్న సమానమైన అధికారులు, తత్సమాన స్థానాల్లో పనిచేస్తున్న అధికారులు మాత్రమేనని యుపియస్‌సి పేర్కొంది. బహుళజాతి సంస్థలు ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు కాదు. ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలనుకునే అభ్యర్థులెవరైనా యుపియస్‌సి అధికారిక వెబ్‌సైట్ www.upsconline.nic.in ని సందర్శించి సెప్టెంబర్ 17 వరకు దరఖాస్తు చేసుకోవచ్చు.

## ఎస్సీ ఎస్టీయాక్ట్ మరియు హత్యయత్నం నేరం లో నిందితునికి జీవిత ఖైదు మరియు 1000 రూపాయల జరిమానా.

### జిల్లా ఎస్పీ కే. నారాయణ రెడ్డి, ఐపీఎస్..!!



వికారాబాద్ జిల్లా ఆగస్టు 27 జనం రిపోర్టర్ : యాలాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో హత్యయత్నం మరియు ఎస్సీ ఎస్టీ యాక్ట్ 2015 కేసులోని నేరస్థునికి స్పెషల్ సెషన్స్ జడ్జ్ శ్రీమతి భవాని , ఎల్బీ నగర్ కోర్ట్, రంగారెడ్డి జీవిత ఖైదు మరియు 1000 రూపాయల జరిమానా విధించడం జరిగింది అని జిల్లా ఎస్పీ కే. నారాయణ రెడ్డి, ఐపీఎస్ తెలియజేయడం జరిగింది. అట్టి కేసు వివరాలు క్రింది విధంగా ఉన్నాయి. పిర్యాదుదారుడు నింగగాళ్ళ అంబరప్ప తండ్రి సాయప్ప, వృత్తి కూలి పని, కులం : ఎస్సీ మాదిగ నివాసం : విశ్వనాధ్ పూర్ గ్రామం మరియు అదే గ్రామనికి చెందిన షేక్ మహబూబ్ తండ్రి బాబామియా ఇద్దరు కలసి మెలసి ఉంటూ కూలీపని మరియు డ్రైవింగ్ చేసుకుంటూ ఉండేవారని, అయితే షేక్ మహబూబ్ భార్యకి మరియు పిర్యాదుదారుకుని అక్రమ సంబంధం ఉంది అని అనుమానం పెంచుకొని షేక్ మహబూబ్ మరియు వారి కుటుంబ సభ్యులు కక్ష పెంచుకోవడం జరిగింది. తేది 15.06.2020 రోజున పిర్యాదుదారుని కోడలు వెంకటమ్మ మరియు పిర్యాదుదారుని కొడుకు నవీన్(7 సం "రాలు ) లు కల్లు తీసుకోని రావడానికి వెళుతుండగా మార్గమధ్యలో షేక్ మహబూబ్ తమ్ముడు షేక్ హైమద్ పిర్యాది కొడాలి దగ్గర నుండి పిర్యాది కొడుకును గుంజుకొని కులం పేరుతో తిట్టుకుంటూ, తన వెంట తెచ్చుకున్న కత్తితో (నవీన్ )బాలుని శరీరం పైన పొడుస్తూ గాయాలు చేస్తుండగా పిర్యాదు దారుని కోడలు అల్లరి చేయగా చుట్టూ ప్రక్కల వారు వచ్చి కాపాడినారు అనే పిర్యాదుమేరకు యాలాల పోలీస్ స్టేషన్ నందు ఎస్సీ ఎస్టీ యాక్ట్ మరియు హత్యయత్నం నేరం లో కేసు నమోదు చేయడం జరిగింది. ఇట్టి కేసు ను అప్పటి తాండూర్ సబ్ డివిజన్ డి.ఎస్.పి (ప్రస్తుత అదనపు డీసీపీ, కరీంనగర్ కమీషనరేట్ ) ఏ.లక్ష్మి నారాయణ ఐఓ గా ఉండి కేసును దర్యాప్తు చేసి కోర్ట్ ముందు కేసు వివరాలు ఉంచగా,ప్రస్తుత డి.ఎస్.పి బాలకృష్ణ రెడ్డి ఇట్టి కేసుకు సంబంధించిన ట్రయల్స్ లలో ఎక్కడ కూడా జాప్యం కాకుండా చూడటం జరిగింది. అనంతరం వాదోపవాదనలు విన్న తర్వాత స్పెషల్ సెషన్స్ జడ్జ్ శ్రీమతి భవాని ఈ రోజు నిందితుడు షేక్ హైమద్ కి జీవిత ఖైదు మరియు 1000 రూపాయల జరిమానా విధించడం జరిగింది. ఇట్టి కేసులో నిందితునికి శిక్ష పడేవిధంగా ఐఓ (అదనపు డీసీపీ )ఏ. లక్ష్మి నారాయణ, ప్రస్తుత డి ఎస్ పి బాలకృష్ణ రెడ్డి, ఏపీపీ ప్రతాప్ రెడ్డి, సి డి ఓ శ్రీశైలం, బ్రీఫింగ్ లైయసన్ అధికారి ఏ. శ్రీనివాస్ గౌడ్ పని చేయడం జరిగింది. ఇట్టి వారిని జిల్లా ఎస్పీ అభినందనాలు తెలియజేయడం జరిగింది.

## హెల్మెట్ ధరించండి ప్రాణాలు కాపాడుకోండి :-డియస్పి



కనిగిరి ఆగస్టు 27 జనం రిపోర్టర్ : వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి దాని ద్వార ప్రాణాలను కాపాడుకోవాలని కనిగిరి డిఎస్పి రత్నాకర్ రామరాజు అన్నారు.హైకోర్టు మరియు ప్రకాశం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కనిగిరి డివిజన్ కేంద్రమైన కనిగిరి పట్టణంలో మంగళవారం కనిగిరి సి ఐ షేక్ ఖాజావలి ఆధ్వర్యంలో వాహనదారులకు హెల్మెట్ వాడటం వలన కలిగే ప్రయోజనాల గురించి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా హెల్మెట్ పై అవగాహన కొరకు పోలీస్ లు, యువత బైకు ర్యాలీ నిర్వహించారు. పామూరు బస్టాండ్ నుంచి కనిగిరి పట్టణం లోని ప్రధాన కూడళ్లలో బైక్ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ రైడర్లు మాత్రమే కాకుండా పిలియన్ రైడర్లు కూడా హెల్మెట్ ధరించేలా అవగాహన కల్పించడమే ఈ ర్యాలీ యొక్క ప్రధాన లక్ష్యమని తెలిపారు. వాహనదారులు హెల్మెట్ ధరించుకొని తమ ప్రాణాలు కాపాడుకోవాలన్నారు.కనిగిరి సిఐ షేక్ ఖాజావలి మాట్లాడుతూ హెల్మెట్ భారం కాదని అది మన బాధ్యత అని తెలిపారు.మోటారు వాహనాల చట్టం పై అవగాహన కలిగించారు.కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ రోడ్డు భద్రతా నిబంధనలను పాటించనివారికి 1000 రూపాయలు జరిమానా విధించడంతోపాటు నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేసి లైసెన్స్ రద్దు చేస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో హనుమంతునిపాడు ఎస్ ఐ శివనాగరాజు,పోలీస్ సిబ్బంది,పారా లీగల్ వాలంటీర్లు గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ మంద్రు రమేష్ బాబు, జి ఎస్ అండ్ జి డి కె ఫౌండేషన్ కోఆర్డినేటర్ నవ కుమార్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వాంకిడి ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ వెంకటేష్ దౌత్రే...



వాంకిడి ఆగస్టు 27 జనం రిపోర్టర్ : వాంకిడి మండల కేంద్రంలోని జి ఏ హెచ్ ఎస్ జి పాఠశాలను కొముురం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ దౌ త్రే మంగళవారం రోజు ఆకస్మిక తనిఖీ చేశారు, 9 10 తరగతి విద్యార్థులతో మాట్లాడి పాఠశాలలోని సమస్యలు అడిగి తెలుసుకున్నారు, పాఠశాల వంటగదిని, తరగతి గదులను సందర్శించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను, వేడితో కూడిన భోజనాన్ని అందించాలని ఆయన సూచించారు, ఆయన వెంట టి డబ్ల్యు డి ఓ రమాదేవి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



## లైన్ మెన్ శంకర్ పై శాఖ పరమైన చర్యలు...!!

### చెట్ల నడిపిన చోటే ఆయనతోనే రిపైర్మెంట్ చేయించే యోచనలో అధికారులు....!!



వికారాబాద్ జిల్లా ఆగస్టు 27 జనం రిపోర్టర్ : నవాబుపేట మండల పరిధిలోని మై తాప్కాన్ గూడ వైర్ల కింద చెట్లను నరికిన విషయం తెలుసుకొని మైతాభ్ ఖాన్ గూడ గ్రామాన్ని పరిశీలించిన ఎంపీడీఓ అనురాధ,ఏఈ ప్రమోద్,లైన్ ఇన్స్ స్పెక్టర్ యాదగిరి,పంచాయతీ కార్యదర్శి నితిన్...!!

## ఆకట్టుకున్న చిన్నారుల వేషధారణ..

వాంకిడి, ఆసిఫాబాద్,ఆగస్టు 27 జనం రిపోర్టర్ :జిల్లా కేంద్రంలోని వివిధ పాఠశాలలో శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా కృష్ణ, రాధ, గోపికల వేషధారణలో విద్యార్థినిలు ఆకట్టుకున్నారు, ఆసిఫాబాద్ మండలంలోని జ్యోతిబాపూలే బాలికల పాఠశాలలో శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి, స్టార్ రాధా గోపికల వేషధారణలో ఆకట్టుకున్నారు,



## విజయవాడ - హైదరాబాద్ మధ్యలో భారీ ఫిల్మ్ స్టూడియోస్ కి శ్రీకారం చుట్టిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్!

అమరావతి : ఆంధ్ర ప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం ఏర్పడిన రెండు నెలల వ్యవధిలోనే ఎన్ని మార్పులు చూసామో ఎన్ని అభివృద్ధి కార్యక్రమాలకు పునాది పడిందో మనమంతా చూస్తూనే ఉన్నాం. కష్టాల్లో ఉన్న ఆంధ్ర ప్రదేశ్ కి కేంద్ర ప్రభుత్వం కూడా అండగా నిల్చింది. రాజధాని నిర్మాణానికి బడ్జెట్ లో 50 వేల కోట్ల రూపాయలకు పైగానే కేటాయించింది కేంద్ర ప్రభుత్వం. రాష్ట్రానికి ఇంత మంచి రోజులు రావడానికి కారణం నిస్సందేహంగా పవన్ కళ్యాణ్ మాత్రమే. ఆయన ఈ కూటమి కట్టకపోయ్యుంటే నేడు ఇలాంటి పనులు జరిగేవి కావు. ఉపముఖ్యమంత్రి స్థానం లో ఆయన తెలుగు సినిమా ఇండస్ట్రీ బాగోగులు కోసం త్వరలోనే ఒక సంచలన నిర్ణయం తీసుకోబోతున్నాడు. పూర్తి వివరాల్లోకి వెళ్తే తెలుగు సినిమా ఇండస్ట్రీ మొత్తం హైదరాబాద్ లోనే ఉన్న సంగతి అందరికీ తెలిసిందే. దశాబ్దాల తరబడి హైదరాబాద్ లో ఉంటున్న వారు, అన్నీ వదులుకొని ఒకేసారి ఆంధ్ర ప్రదేశ్ షిఫ్ట్ అవ్వడం అంత తేలికైన విషయం కాదు. ఇండస్ట్రీ ని ఇక్కడికి వెంటనే తీసుకొని రాలేకపోయినా, కనీసం ఫిలిం స్టూడియో ఉండాలి అనేది పవన్ కళ్యాణ్ అభిలాష. రీసెంట్ గానే సినీ నిర్మాతలందరూ పవన్ కళ్యాణ్ ని విజయవాడలోని తన క్యాంప్ ఆఫీస్ లో కలిసి ప్రత్యేకంగా భేటీ అయిన సంగతి అందరికీ తెలిసిందే. ఈ భేటీలో ఇండస్ట్రీ కి సంబంధించి ఎన్నో విషయాలను చర్చించారు. టికెట్ రేట్స్ మీద శాశ్వత పరిష్కారం తో పాటుగా, సినీ స్టూడియో గురించి కూడా చర్చలు నడిచాయి. ఇందులో భాగంగా పవన్ కళ్యాణ్ విజయవాడ, హైదరాబాద్ కి మధ్యలో భారీ ఎత్తున ఫిలిం స్టూడియోస్ కోసం ఉప ముఖ్యమంత్రి హెూదాలో భూ సమీకరణ చేస్తున్నాడట. అందుకు సంబంధించిన కార్యక్రమాలు కూడా మొదలుపెట్టినట్టు తెలుస్తుంది. ఈ ఏడాదిలోనే ఈ ఫిలిం స్టూడియో కి శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించాలనే ప్లాన్ లో ఉన్నాడట పవన్ కళ్యాణ్. గతం లో మాజీ సీఎం జగన్ ప్రముఖ నిర్మాత సురేష్ బాబు భూములను తీసుకొని ఫిలిం స్టూడియో కట్టించాలని చూసాడు. కానీ ఈ ఫిలిం స్టూడియో కి సంబంధించిన లాభాలు మొత్తం ప్రభుత్వానికే ఇవ్వాలట, సురేష్ బాబు కి కేవలం నెల అద్దె మాత్రమే ఇస్తామని చెప్పారట. అందుకు సురేష్ బాబు ఒప్పుకోలేదు, దీంతో పగబట్టిన మాజీ సీఎం, సినీ ఇండస్ట్రీ మొత్తం తన కాళ్ళ దగ్గర ఉండాలనే ఉద్దేశ్యంతో అప్పటి వరకు ఉన్న టికెట్ రేట్స్ ని భారీగా తగ్గించి ఇండస్ట్రీ ని ముప్పు తిప్పలు పెట్టాడు. ఆ సమయంలో చిరంజీవి పెద్ద మనసు చేసుకొని మాజీ సీఎం జగన్ ని కలిసి ఈ సమస్య కు ఒక తాత్కాలిక పరిష్కారం తెచ్చాడు. ఈ భేటీ లో చిరంజీవితో పాటు రాజమౌళి, మహేష్ బాబు, ప్రభాస్ వంటి వారు కూడా పాల్గొన్న సంగతి అందరికీ తెలిసిందే. ఇప్పుడు అలా సినీ హీరోలు టికెట్ రేట్స్ కోసం ప్రభుత్వం చుట్టూ తిరగకుండా, స్వతంత్రులు అయ్యేందుకు ఉపముఖ్యమంత్రి హెూదాలో పవన్ కళ్యాణ్ కొన్ని మార్పులు చేర్పులు చెయ్యబోతున్నాడు.

## ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు ప్రజలను కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్న రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ సతీమణి మనాలి ఠాకూర్....

### -గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసింది....

### -ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ గారి సతిమని మనాలి ఠాగూర్ ....



రామగుండం ఆగస్టు 27 జనం రిపోర్టర్ : పాలకుర్తి మండలం లో నెలకొన్న ప్రజల సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించి అనేక సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తారు అని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ సతీమణి మానాలి ఠాకూర్ అన్నారు. మంగళవారం పాలకుర్తి మండలం లో పరిధిలో పాలకుర్తి మండలం లో పలు గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యామని ఎటువంటి అవినీతి లేకుండా పేదలందరికీ సంక్షేమ ఫలాలు అందించడమే ఈ ప్రభుత్వం నిర్ణయమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అమలు చేసిన రైతు రుణమాఫీ పథకం, రైతులకు రుణమాఫీ ఇచ్చిన మాట ప్రకారం చేసిందన్నారు. ప్రజలకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలు వివరించారు. రాష్ట్ర ప్రజల సంక్షేమ అభ్యున్నతే రాష్ట్ర ప్రభుత్వం దేయంగా ముఖ్యమంత్రి పనిచేస్తుందన్నారు. రానున్న రోజుల్లో రామగుండం నియోజకవర్గం ప్రజలకు ఎటువంటి ఇబ్బందులూ లేకుండ చుడడమే ఎమ్మెల్యే సతీమణి మానాలి ఠాకూర్ హామీ ఇచ్చారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను ప్రజలు ఎమ్మెల్యే సతీమణి దృష్టికి తీసుకురాగా సంబంధిత అధికారులతో ఎమ్మెల్యే తొ మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, గ్రామ నాయకులు, వివిధ విభాగాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## తదుపరి చర్యలు మున్సిపల్ అధికారులే

### జిల్లా అధికార యంత్రాంగం సమాచారం...



ఆమదాలవలస ఆగస్టు 27 జనం రిపోర్టర్ : మున్సిపాలిటీ చింతాడ రెవిన్యూ పరిధి శ్రీకాకుళం రూరల్ మండలం సప్త పురాలు కె.మన్నయ్య పేట గ్రామంలో 290సర్వే నెంబర్ గల ప్రభుత్వం స్థలం ఐదు ఎకరాల అరవై సెంట్లు కబ్జా కోరల్లో చిక్కి శూల్యం మైంది. జిల్లా సంభందిత శాఖ అధికారులు ఆదేశాలు మేరకు రెవిన్యూ అధికారులు సర్వేర్లు విఆర్ఓ సిబ్బంది హద్దులు నిర్ణయించారు. అందులో భాగంగా మున్సిపల్ అధికారులే తదుపరి చర్యలు చేపట్టాలని జిల్లా అధికార యంత్రాంగం రైతులకు తెలియజేశారట. కాబట్టిఈ రోజు రైతులందరూ చౌక్కా కుల బంధ త్వరగా తొలగించి వ్యవసాయానికి సకాలంలో సాగు నీరు అందేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ రైతులందరూ సంతకాలతో మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇంచార్జ్ పాతిన రమణ రావు ఎక్స్ సర్పంచ్ కూన సుందర్ రావు అన్నె పు కృష్ణకాంత్ గురుగుపల్లి రాజశేఖర్ రావు పైడి మోహన్ రావు కూన రాజు పాల్గొన్నారు

## మధు కాలనీలో గంటల తరబడి కరెంటు లేదు..!!

### -కరెంటు కోసం గంటల తరబడి వేచి చూస్తున్న కాలనీవాసులు..!!

### -విద్యుత్ అధికారులు వెంటనే స్పందించి కరెంటును ఇవ్వాలంటున్న కాలనీవాసులు..!!

వికారాబాద్ జిల్లా ఆగస్టు 27 జనం రిపోర్టర్ : వికారాబాద్ జిల్లా కేంద్రంలోని మధు కాలనీలో సాయంత్రం 6 గంటల నుండి ఇప్పటివరకు కరెంటు లేదని కాలనీవాసులు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. చిన్న చినుకు పడితే కరెంటు పోయే పరిస్థితి ఏంటని ప్రజలు అంటున్నారు. విద్యుత్ అధికారులు వెంటనే స్పందించి కరెంటు వచ్చే విధంగా చూడాలి.

## రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ గారి ఆదేశాలమేరకు, స్కూల్ లోని పిల్లలని కలిసి వారి చదువులపై అరతీసిన మానాలి ఠాకూర్...



రామగుండం ఆగస్టు 27 జనం రిపోర్టర్ : రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఆదేశాలమేరకు మానాలి ఠాకూర్ స్థానిక గోదావరిఖని సప్తగిరి కాలనీ లోని మైనారిటీ రెసిడెంషియల్ స్కూల్ లోని పిల్లలని కలిసి, వారి చదువులపై అరతీశారు, వారి స్కూల్ లోని వసతులపై, మధ్యాన్న భోజనం పై అర తీశారు. అనంతరం పిల్లల తో కలిసి భోజనం చేసి వారితో మాట్లాడటటం జరిగింది. అనంతరం ప్రిన్సిపాల్ తో మాట్లాడుతూ పిల్లల భవిష్యత్తు బాగుండాలి అంటే వారికి మంచి విద్యను అందించాలి, వారిని అన్ని రంగాల్లో ఉన్నత స్థాయి కి తీసుకెళ్లాల్లన్నదే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ధ్యేయం అని అన్నారు. అలాగే పిల్లలకి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవలనని కోరడం జరిగింది.ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ దృష్టికి తీసుకు వస్తే వెంటనే పరిష్కారం దృశ్య ముందుకు వెళ్తారని హామీ ఇవ్వడం జరిగింది.



## ఎన్టీపీసీ, ఆర్ ఎఫ్ సి ఎల్ సంస్థల తో మాట్లాడి నగరంలో అవసరమైన చోట్ల వీధి దీపాలు ఏర్పాటు చేయడానికి విద్యుత్ దీపాలను ఇప్పించిన రామగుండం శాసన సభ్యులు ఎం ఎస్ రాజ్ ఠాకూర్...



రామగుండం ఆగస్టు 27 జనం రిపోర్టర్ : నగరంలో అవసరమైన చోట్ల వీధి దీపాలు ఏర్పాటు చేయడానికి వీలుగా ఆర్ ఎఫ్ సి ఎల్ సంస్థ ద్వారా 90 వాట్ల సామర్థ్యం కలిగిన 150 విద్యుత్ దీపాలను ఇప్పించిన రామగుండం శాసన సభ్యులు ఎం ఎస్ రాజ్ ఠాకూర్ కు నగర మేయర్ బంగి అనిల్ కుమార్ తో పాటు పలువురు కార్పొరేటర్లు కృతజ్ఞతలు తెలిపారు. రూ . 5 లక్షల వ్యయంతో కొనుగోలు చేసిన వీధి దీపాల మెటీరియల్ ను మంగళ వారం మేయర్ , కార్పొరేటర్లు మహంకాళి స్వామి , బొంతల రాజేష్ , ముస్తాఫా , బాల రాజ్ కుమార్ సమక్షంలో నగర పాలక సంస్థ కార్యాలయంలోని ఇంజనీరింగ్ ఎలెక్ట్రికల్ అధికారులకు ఆర్ ఎఫ్ సి ఎల్ అధికారులు అందజేశారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ. నగరంలో వీధి దీపాల నిర్వహణ భాద్యతలు చూస్తున్న ఇ ఇ ఎస్ ఎల్ సంస్థ కొత్త వీధి దీపాలను సరఫరా చేసే విషయంలో తాత్సారం చేస్తుండడంతో ఎమ్మెల్యే చొరవ తీసుకొని ప్రజల ఇబ్బంది తీర్చడానికి వీధి దీపాలు ఏర్పాటు చేయడానికై ఆర్ ఎఫ్ సి ఎల్ , ఎన్ టి పి సి సంస్థల ద్వారా మెటీరియల్ ఇప్పించడం హర్షణీయమని అన్నారు. ఎమ్మెల్యే కోరిన వెంటనే స్పందించి, వీధి దీపాలను అందించిన ఆర్ ఎఫ్ సి ఎల్ , ఎన్ టి పి సి సంస్థల అధికారులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. కొత్త వీధి దీపాలు కొనుగోలు చేయడానికి నగర పాలక సంస్థ వద్ద అవసరమైన ఆదాయ వనరులు లేనందున మరిన్ని వీధి దీపాలను అందించి సహకరించాలని వారు కోరారు. ఈ సంధర్భంగా నాయకులు పాతపెల్లి ఎల్లయ్య , పెద్దెల్లి ప్రకాష్ , ఆర్ ఎఫ్ సి ఎల్ సీనియర్ మేనేజర్ ( ఎలెక్ట్రికల్ ) అమోల్ సోనోరె , అసిస్టెంట్ మేనేజర్ ( హెచ్ ఆర్ ) అజయ్ , నగర పాలక సంస్థ అధికారులు మునీ%శీ%దర్ , రాంజీ తదితరులు పాల్గొన్నారు.

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, # /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15,NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.).
Cell:9398156948,REG.RNI:APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com